


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త




epaper.vaartha.com WWW.VAARTHA.COM విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-3-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 47, పేజీలు : 12 వెల : 8.00


# జగనన్న విద్యా దీవెన

## పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్..

**క్రమం తప్పకుండా ఏ త్రైమాసికం ఫీజు ఆ త్రైమాసికం అయిన వెంటనే చెల్లిస్తూ...**

అక్టోబర్-డిసెంబర్ 2022 త్రైమాసికానికి 9.86 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ రూ. 698.68 కోట్లను నేడే యన్.టి.ఆర్ జిల్లా, తిరువూరు లో బటన్ నొక్కి నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి



### 'జగనన్న విద్యా దీవెన'

పేద విద్యార్థులు కూడా పెద్ద చదువులు చదవాలన్న సమున్నత లక్ష్యంతో.. ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే పేద విద్యార్థులు కాలేజీలకు చెల్లించాల్సిన పూర్తి ఫీజుల మొత్తాన్ని క్రమం తప్పకుండా ఏ త్రైమాసికానికి ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే కుటుంబంలో ఎంత మంది పిల్లలుంటే అంత మంది పిల్లలకు ఇచ్చేలా, వారి తల్లుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్న జగనన్న ప్రభుత్వం..

గత ప్రభుత్వం అరకొరగా ఇచ్చే ఫీజుల్లో సైతం బకాయిలు పెడుతూ 2017 సం॥ నుండి పెట్టిన బకాయిలు రూ.1,778 కోట్లతో కలిపి జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన క్రింద ఇప్పటి వరకు మన జగనన్న ప్రభుత్వం అందించిన మొత్తం సాయం రూ.13,311 కోట్లు..



### 'జగనన్న వసతి దీవెన'

ఉన్నత చదువులు చదివే పేద విద్యార్థులు భోజన, వసతి ఖర్చుల కోసం ఇబ్బంది పడకుండా ఏటా రెండు వాయిదాలలో ఐటీఐ విద్యార్థులకు రూ. 10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15 వేలు, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు అభ్యసించే వారికి రూ. 20 వేల చొప్పున ఆర్థిక సాయం.. కుటుంబంలో ఎంత మంది చదువుతుంటే అంత మందికీ.. వారి తల్లుల ఖాతాల్లో సంవత్సరానికి రెండు దఫాల్లో నేరుగా జమ చేస్తున్న జగనన్న ప్రభుత్వం..

**ఈ ఏడాదికి రెండవ దఫా "వసతి దీవెన" ఏప్రిల్ 11వ తారీఖున ఇవ్వనున్న జగనన్న ప్రభుత్వం..**

## తేడా గమనించండి !!

| ఇది కేవలం విద్యా రంగంలో సంస్కరణలపై మాత్రమే జగనన్న ప్రభుత్వం గత 45 నెలల్లో చేసిన వ్యయం... | | | ఇదీ గత ప్రభుత్వ 5 ఏళ్ళలో విద్యా రంగ దుస్థితి.. |
|---|---|---|---|
| పథకం పేరు | లబ్ధిదారుల సంఖ్య | అందించిన మొత్తం రూ. కోట్లలో | పథకం వివరాలు |
| జగనన్న అమ్మ ఒడి పిల్లలను బడికి పంపే ప్రతి పేద తల్లికి ఏటా రూ. 15,000 | 44,48,865 | 19,674.34 | లేదు |
| జగనన్న విద్యా దీవెన పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ | 26,98,728 | 9,947.84 | ఇచ్చినవే అరకొర ఫీజులు - అవీ ఏళ్ళ తరబడి పెండింగులు.. గత ప్రభుత్వం పెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ.1,778 కోట్లు కూడా జగనన్న ప్రభుత్వమే చెల్లించింది.. |
| జగనన్న వసతి దీవెన వసతి, భోజన ఖర్చుల కోసం.. | 18,77,863 | 3,363.05 | |
| జగనన్న విద్యా కానుక యూనిఫామ్స్, బైలింగువల్ టెక్ట్స్ బుక్స్, ఆక్స్ ఫర్డ్ డిక్షనరీ, బూట్లు, సాక్సులు, బెల్ట్ వంటి వస్తువులతో కూడిన జగనన్న కిట్, స్కూళ్లు తెరిచిన తొలి రోజు నుండే.. | 47,40,421 | 2,368.33 | స్కూల్స్ తెరిచి 6-7 నెలలైనా యూనిఫాం సంగతి దేవుడెరుగు కనీసం టెక్ట్స్ బుక్స్ కూడా అందించలేని దుస్థితి.. అందించినవి కూడా అరకొరగా కొద్ది మందికే.. ఇతర వస్తువుల ఊసే లేదు.. |
| జగనన్న గోరు ముద్ద (ప్రతి రోజూ మెనూ మార్చి మెరుగైన, నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్న భోజనం..) | 43,26,782 | 3,590.00 | నాసిరకం ఆహారం, అరకొర కేటాయింపులు, ఆయాల జీతాలు సైతం 8-9 నెలల పెండింగ్‌లోనే.. |
| పాఠశాలల్లో "నాడు-నేడు" మొదటి దశ రెండో దశ మూడు దశల్లో రూ.17,805 కోట్ల వ్యయంతో మొత్తం 45,975 స్కూల్స్‌లో అభివృద్ధి పనులు.. | 15,715 (స్కూల్స్) 22,344 (స్కూల్స్) | 3,669.00 8,000.00 | శిథిలావస్థలో బడులు.. సౌకర్యాల లేమి.. |
| వైఎస్సార్ సంపూర్ణ పోషణ గర్భిణులు, బాలింతలు, 6 నెలల నుండి 6 ఏళ్ల వయస్సు పిల్లలకు సంపూర్ణ పౌష్టికాహారం.. | 35,70,675 | 6,141.34 | నామమాత్రంగా పౌష్టికాహారం.. అదీ కొందరికే పరిమితం |
| స్వేచ్ఛ (శానిటరీ నాప్‌కిన్స్) కట్టుబాట్ల నుండి స్వేచ్ఛలోకి.. | 10,01,860 | 32.00 | లేదు |
| 8వ తరగతి విద్యార్థులు, టీచర్లకు ట్యాబ్‌లు డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తూ... | 5,18,740 | 685.87 | లేదు |
| జగనన్న విదేశీ విద్యా దీవెన QS మరియు TIMES ర్యాంకుల ప్రకారం వరల్డ్ టాప్ 50 కాలేజీల్లో 21 ఫ్యాకల్టీలలో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు గరిష్ఠంగా రూ.1.25 కోట్ల వరకు ఫీజు రీయింబర్స్ మెంట్.. | 1,858 | 132.41 | ఇచ్చింది అరకొర.. అదీ తమవారికే..! కాలేజీల ఎంపికలో కొరవడిన ప్రమాణాలు.. ఫీజుల చెల్లింపులో పెద్ద ఎత్తున బకాయిలు.. 2016-17 నుండి రూ. 318 కోట్ల ఫీజులకు ఎగనామం.. స్కీం మూసివేత.. |
| వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా చదువును ప్రోత్సహించేలా వధూవరులిద్దరికీ 10వ తరగతి ఉత్తీర్ణత తప్పనిసరి | 4,536 | 38.18 | 2018 అక్టోబర్ నుండి ఈ పథకాన్ని పూర్తిగా ఎత్తివేసిన దుస్థితి..రూ.68.68 కోట్ల వివాహ ప్రోత్సాహకాలను చెల్లించకుండా ఎగ్గొట్టిన పరిస్థితి.. |
| మొత్తం | | రూ. 57,642.36 కోట్లు | |

### ఉన్నత విద్యకు ప్రోత్సాహం..

- పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేలా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు భోజన, వసతి సౌకర్యాలకు కూడా ఆర్థిక సాయం అందిస్తూ జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన.
- జాబ్ ఓరియెంటెడ్ కరిక్యులమ్ తో ప్రస్తుత అవసరాలకు తగ్గట్లు కరిక్యులమ్ లో మార్పులు చేసి నాలుగేళ్ల ఆనర్స్ కోర్సులు.. విద్యార్థులలో నైపుణ్యాలను పెంచి వారు వెంటనే ఉపాధి పొందేలా 30 శాతం నైపుణ్యాభివృద్ధి కోర్సులు..
- కరిక్యులమ్ లో భాగంగా ఆన్ లైన్ వర్టికల్స్.. దీనివల్ల విద్యార్థులు తాము చదువుతున్న కోర్సులతో పాటు తమకు ఇష్టమైన ఇతర నైపుణ్యాలు ఆన్ లైన్ లో నేర్చుకునే వెసులుబాటు..
- కరిక్యులమ్ లో 10 నెలల కంపల్సరీ ఇంటర్న్ షిప్ పెట్టడం ద్వారా విద్యార్థులను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్న జగనన్న ప్రభుత్వం..
- 40 నైపుణ్యాలలో 1.62 లక్షల మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు మైక్రోసాఫ్ట్‌తో ఒప్పందం.. ఇప్పటికే 1.07 లక్షల మందికి మైక్రోసాఫ్ట్ టెక్నాలజీలో, 73 వేల మందికి ఇతర అత్యాధునిక సాంకేతిక అంశాల్లో శిక్షణ పూర్తి, సర్టిఫికెట్స్ పంపిణీ.. దేశంలో ఒకే క్యాలెండర్ ఇయర్‌లో 1.75 లక్షల కంటే ఎక్కువ సర్టిఫికేషన్స్ సాధించిన ఏకైక రాష్ట్రం మనదే..

### సత్ఫలితాలిస్తున్న జగనన్న ప్రభుత్వ సంస్కరణలు

- ఇంటర్ పాసై పై చదువులకు దూరమైన విద్యార్థుల సంఖ్య 2018-19లో 81,813 కాగా జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యా దీవెన, వసతి దీవెన కారణంగా ఈ సంఖ్య గణనీయంగా తగ్గి 2022-23 నాటికి కేవలం 22,387కి చేరింది. 2022-23 నాటికి ఇంటర్ పాసై పై చదువులకు పోలేని విద్యార్థుల జాతీయ సగటు 27% కాగా, మన రాష్ట్రంలో ఇది కేవలం 6.62% మాత్రమే..
- 2018-19 సంవత్సరంలో 32.4 గా ఉన్న స్థూల నమోదు నిష్పత్తి (GER) 2020-21 సంవత్సరానికి 37.2 కి పెరిగింది... రాబోయే రోజుల్లో GER శాతం 70కి తీసుకు వెళ్ళేలా చర్యలు.. 2018-19 లో సగటున ప్రతి 100 మంది బాలురకు 81 మంది బాలికలు కళాశాలల్లో చేరితే 2020-21 నాటికి ఈ సగటు 94కు పెరిగింది..
- 2018-19లో 37,000 గా ఉన్న క్యాంపస్ ప్లేస్ మెంట్స్ కూడా గణనీయంగా పెరిగి 2021-22 నాటికి 85,000 కు చేరడం విశేషం..

### డిజిటల్ విద్య దిశగా అడుగులు..

8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ఉచిత ట్యాబ్‌లు.. నాడు-నేడు ద్వారా ఇప్పటికే అభివృద్ధి చేసిన పాఠశాలల్లో 6వ తరగతి పైన ప్రతి క్లాస్ రూమ్ లో ఉండేలా 30,213 ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్,10,038 ఫౌండేషన్, ఫౌండేషన్ ప్లస్ స్కూళ్లలో స్మార్ట్ టీవీలు..
ప్రభుత్వ బడులు కార్పొరేట్ బడులతో పోటీపడటం కాదు, కార్పొరేట్ బడులే ప్రభుత్వ బడులతో పోటీపడాలి అన్న లక్ష్యంతో విద్యావ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టిన జగనన్న ప్రభుత్వం..

ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో ఏ రకమైన ఇబ్బందులున్నా టోల్ ఫ్రీ నెం **1902**ను సంప్రదించగలరు

### తల్లులకు మనవి..

మీ ఖాతాల్లో జమ అయిన ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్మును వారం, పది రోజుల్లో కళాశాలలకు చెల్లించాలని విజ్ఞప్తి.. ప్రభుత్వం విడుదల చేసిన ఫీజు మీకు అందిన తర్వాత కూడా మీరు కళాశాలకు చెల్లించకపోతే, తదుపరి విడత నేరుగా కాలేజీలకే జమ చేయవలసి వస్తుంది..

శ్రీ. మేరుగు నాగార్జున, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు

శ్రీ. బొత్స సత్యనారాయణ, విద్యా శాఖా మాత్యులు

గమనిక: "జగనన్న విద్యా దీవెన" కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు 19 మార్చి, 2023 నాడు ఉదయం 11 గంటలకు యన్.టి.ఆర్ జిల్లా తిరువూరులో బటన్ నొక్కి ఫీజు రీయింబర్స్‌మెంట్ ను విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్ లో వీక్షించవచ్చు..

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌరసంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



శనివారం న్యూఢిల్లీలో జరిగిన సదస్సు వద్ద చిరుధాన్యాలను పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

## సిక్కు వేర్పాటువాద నేత

# అమృత్‌పాల్‌సింగ్ అరెస్టు

**చండీఘర్, మార్చి 18:** పంజాబ్‌లో ఇటీవలికాలంలో విచ్ఛిన్నవాదాల ప్రభోదకుడిగా చెలామణీ అవుతున్న అమృతపాల్‌సింగ్‌ను పంజాబ్‌పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిస్ పంజాబ్‌దే చీఫ్ వ్యవహరిస్తున్న అమృతపాల్‌ను అదుపులోనికి తీసుకున్నట్లు మద్దతుదారులు పేర్కొంటున్నారు. జలంధర్‌జిల్లాలోని మెహతాపూర్‌గ్రామంలో అమృతపాల్ కాన్వాయ్‌ను పోలీసులు అడ్డుకున్నారు. అంతకుముందే ఆయన మద్దతుదారులు ఆరుగురిని పోలీసులు అరెస్టుచేసారు. ఆదివారం మధ్యాహ్నం వరకూ ఈప్రాంతంలో ఇంటర్నెట్‌సేవలను నిలిపివేసారు. మొబైల్‌తోపాటు అన్నిరకాల నెట్‌సర్వీసులను కూడా బంద్‌చేసారు. పంజాబ్‌మొత్తంపరిధిలో ఈ ఆంక్షలు అమలువుతాయని హోంశాఖ సీనియర్ అధికారి ఒకరు ప్రకటించారు. పోలీసులు తమను వెంటాడుతున్నట్లుగా వారిస్‌దే పంజాబ్‌చీఫ్ మద్దతుదారులు కొందరు సోషల్‌మీడియాలో వీడియోలను షేర్‌చేసారు. ఒక వాహనంలో అమృత్‌పాల్ కూర్చుని ఉండగా పోలీసులు వెంటాడుతున్నట్లు ఆయన మద్దతుదారులు నినాదాలిస్తున్నట్లు వీడియోలు సోషల్‌మీడియాలో షేర్‌చేసారు. భారీ ఎత్తున పోలీసులను మోహరించి ఆయన్ను అదుపులోకి తీసుకున్నట్లు మద్దతుదారులు ఆరోపిస్తున్నారు. పంజాబ్‌లో శాంతిభద్రతలు పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని పోలీస్‌శాఖ విజ్ఞప్తిచేసింది. బోగస్ వార్తలు, విద్వేషపూరితంగాల మాయలో పడవద్దని ట్వీట్‌చేసింది. గతనెలలో అమృత్‌పాల్ ఆయన మద్దతుదారులు కత్తులు, తుపాకులు ధరించి అజ్నాల పోలీస్‌స్టేషన్‌లోకి చొరబడ్డారు. స్టేషన్‌ముందు ఏర్పాటుచేసిన బారికేడ్లను దాటుకుని చొచ్చుకురావడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అయ్యాయి. అమృత్‌పాల్ అనుచరుడిని పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో ఆతడిని విడిపించేందుకు అమృత్‌పాల్ మద్దతుదారులందరూ కత్తులు, తుపాకులతో పోలీస్‌స్టేషన్‌లోకి చొరబడ్డారు. ఈసంఘటనలో ఎస్‌పిస్థాయి పోలీస్ అధికారితోపాటు మరో ఆరుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. కాగా ఖలిస్తాన్ సానుభూతిపరుడుగా చెప్పుకున్న అమృత్‌పాల్‌ను రాష్ట్రపోలీసులు వంద కార్లలో వెంటాడి మరీ అదుపులోకి తీసుకున్నారు. అమృత్‌పాల్‌కు అత్యంత సన్నిహితుడైన లవ్‌ప్రీత్‌సింగ్ అలియాస్ తూఫాన్‌సింగ్‌ను ఇటీవల పంజాబ్‌పోలీసులు ఓ కిడ్నాప్‌కేసులో అరెస్టు చేసారు. దీనిపై అజ్నారా పోలీస్‌స్టేషన్‌పై కత్తులు కటార్లతో దాడికిదిగిన అమృత్‌పాల్ సన్నిహితులను పోలీసులు కట్టడిచేసారు. అల్లర్లుజరిగేలా యువతనురెచగొట్టాడన్న ఆరోపణలపై అమృత్‌పాల్‌పై కేసునమోదు చేసింది. జి20 సదస్సు ముగిసిన మరుసటిరోజే అమృత్‌పాల్ అరెస్టుకు పోలీసులు వ్యూహం అమలుచేసారు. జలంధర్‌లోని షాకోట్‌కు వస్తున్నట్లు సమాచారం రావడంతో పక్కాప్రనాళికప్రకారం అమృత్‌పాల్ ఆతడి అనుచరులను చుట్టుముట్టారు. పారిపోయేందుకుప్రయత్నించినా వందకార్లలో వెంటాడి అదుపులోకి తీసుకున్నారు.

# మెరుగైన బాటలో నడవండి

≫ లేకుండా వారు ప్రవర్తిస్తున్నారన్నారు.గత ప్రభుత్వం వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు.రైతుల సున్నావడ్డీల చెల్లింపు,రుణాల మాఫీ మొత్తంచెల్లింపు విషయంలో బాధ్యతా రహితంగా వ్యవహరించిందన్నారు.గత ప్రభుత్వం మహిళలు, రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు.వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో రైతుల సంక్షేమం కోసం చాలా సంక్షేమ పథకాలు తీసుకొచ్చామన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చుతున్నామన్నారు. రాష్ట్ర ఆర్థికవ్యవస్థకు ప్రధాన ఆదాయ వనరుగా వున్న వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మకంగా సంస్కరణలను తీసుకుని వచ్చిందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఏ ఒక్క రైతు వ్యవసాయంపై పెట్టుబడి నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ దిశలో రైతు భరోసా కేంద్రాలద్వారా పూర్తి స్థాయిలో అండగా నిలుస్తోందన్నారు. వ్యవసాయరంగంలో ఆర్బీకెలు కీలకంగా వున్నాయన్నారు.ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోయిన రైతాంగానికి అదే వ్యవసాయ తరుణంలో నష్ట పరిహారాన్ని చెల్లిస్తున్నామన్నారు.రైతులు ఇబ్బంది పడితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుంటుపడుతుందన్నారు. రాష్ట్రంలో 62శాతం జనాభా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారన్నారు.అటువంటి రైతు ఇబ్బంది పడితే మొత్తం గ్రామీణ ఆర్థిక వ్యవస్థ రోడ్డున పడుతుందన్నారు. ఇది తెలిసి కూడా గతంలో రైతు సంక్షేమానికి ప్రయత్నించలేదన్నారు.తమ ప్రభుత్వం రైతుల కోసం ఆలోచించినట్లుగా ఏ ప్రభుత్వం ఆలోచించలేదన్నారు. . ఈ -క్రాప్‌ద్వారా పారదర్శకంగా సచివాలయాల్లో జాబితాను ప్రదర్శించి మరీ నమోదైన వాస్తవంగా బాధితులైన వారికి పంట నష్ట పరిహారం అందిస్తున్నామన్నారు. వైద్యరంగంలో మనం తీసుకుంటున్న విప్లవాత్మక మార్పులపైన విస్తృత ప్రచారం జరగాలన్నారు.వైఎస్సార్ ఆరోగ్యశ్రీపథకంలో అనేక మార్పులు చేసామన్నారు.ఈ పథకం పరిధిలో ఆదాయ పరిమితిని రూ.5లక్షలకు పెంచామన్నారు. రాష్ట్రంలో 95శాతం మందికి ఆరోగ్యశ్రీ వైద్యసేవలు అందిచామన్నారు.పొరుగు రాష్ట్రాల్లో కూడా ఆరోగ్యశ్రీ సేవలను అందిస్తున్నట్లు తెలిపారు.ఇతర రాష్ట్రాల్లో 130 సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ వర్తింపచేస్తున్నామన్నారు.గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీపై ఎన్నో మెలికలు పెట్టిందన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో రూ.10లక్షల వ్యయం అయ్యే బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్‌ఆపరేషన్‌ను కూడా తీసుకొచ్చామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిధిలో రూ.6.3లక్షలు అయ్యే గుండె మార్పిడి,రూ.12లక్షలు అయ్యే బైలేక్టియర్, రూ.9లక్షలున్నా ఖర్చు అయ్యే స్టెమ్‌సెల్స్ చికిత్సలు అందిస్తున్నా మన్నారు. ఆరోగ్యశ్రీపై రూ.నాలుగువేల కోట్లు ఖర్చు చేసామన్నారు.డెంగీ,మలేరియా,బ్లాక్ ఫంగస్,బోన్‌మ్యారోతో సహా అనేక చికిత్సలు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.క్యాన్సర్‌కు పూర్తి స్థాయిలో పరిమితం లేకుండా వైద్యచికిత్సలు అందిస్తున్నామన్నారు.గతంలో పోలిస్తే చికిత్సల రెట్టింపు చేసామని వివరించారు.అవసరమైన బెడ్డి మరిన్ని చికిత్సలు ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకుని వస్తామన్నారు.ప్రతి పార్లమెంట్ పరిధిలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసి,సూపర్ స్పెషాలిటీ సేవలు అందించనున్నామన్నారు.గిరిజన ప్రాంతంలో కొత్తగా టీచింగ్ ఆస్పత్రి నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు.ఐటీడీఏ ప్రాంతాల్లో మల్టీస్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మిస్తా మన్నారు. గ్రామ స్థాయి నుంచి వైద్యరంగంలో సమూలమార్పులు తీసుకుని వస్తున్నామని తెలిపారు. నాడు,నేడు ద్వారా ఆస్పత్రుల రూపు రేఖలు మారుస్తున్నామన్నారు.పార్లమెంటు నియోజకవర్గానికి ఒక్కటి ఉండే విధంగా మరో 16 టీచింగ్ ఆస్పత్రులను తీసుకుని వస్తున్నామన్నారు. త్వరలో శ్రీకాకుళం జిల్లా పలాసలోను,2023నాటికి కడప సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు పూర్తి చేస్తామన్నారు. ఐటీడీఏల పరిధిలోని ఐదు స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణానికి సత్వర చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పాడేరు,పిడుగురాళ్ల, పులివెందులలో మెడికల్ కాలేజీల నిర్మాణ పనులు వేగవంతమన్నారు. మచిలీపట్టణం మెడికల్ కాలేజీ నిర్మాణం పనులు అందుబాటులోకి రానున్నాయన్నారు..మిగిలిన 12 మెడికల్ కాలేజీల ఏర్పాటుపై సత్వరమే చర్యలు తీసుకొం టున్నామన్నారు, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు వైద్యసేవలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విస్తరించింది.ఈ పథకం పరిధిలో వైద్యసేవలను అపరిమితం చేసిందన్నారు.ఆరోగ్యశ్రీ పరిధిలోకి క్యాన్సర్ వ్యాధి గ్రస్తులను తీసుకుని వచ్చి,వారికి కిమో సైకిల్స్ ,ఇతర చికిత్స విధానాల్లో ఎంత ఖర్చయిన భరిస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రకటించారు. ఈ వ్యాధిగ్రస్తులకు రాష్ట్రంలోని,పొరుగు రాష్ట్రాల వైద్యశాలల్లో సేవలు వర్తింప చేస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా వీరికి చికిత్స అనంతర విశ్రాంతి సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేసారు. మెడికల్ అంకాలజీ (క్యాన్సర్‌కు మందులవాడకం ద్వారా చికిత్స) అందించే విభాగంలో 26 వైద్యసేవలను అదనంగా అందుబాటులోకి తీసుకుని వచ్చారు.రేడియేషన్ విభాగంలో అదనంగా రెండు సేవలను,సర్జికల్ అంకాలాజీ(శస్త్రచికిత్స పరంగా క్యాన్సర్ నివారణకు సేవలు అందించే విభాగం)లో 16 సేవలను విస్తరించారు.అంతేకాకుండా సర్జికల్ అంకాలాజీ ద్వారా చికిత్స అందించడానికి అయ్యే వ్యయాన్ని 5శాతం పెంచామన్నారు..మెడికల్ అంకాలాజీలో కిమోథెరపీలో రివాజు ప్రోటోకాల్ డ్రగ్స్ ఇచ్చే విధానానికి ప్రభుత్వం స్వస్తి చెప్పాలని ఆదేశించింది.ఫలనా లక్షణాలు ఫలానా క్యాన్సర్‌లో కన్పడితే సంబంధిత చికిత్సను అందించే అంకాలజిస్టులు ఆ వ్యాధి చికిత్స విషయంలో పరిశోధన, కారక అన్వేషణ లేకుండా రోటీన్ కిమోలు ఇస్తుంటారు.




శనివారం గుజరాత్‌లోని గాంధీనగర్‌లో డెయిరీ ఇండస్ట్రీ సదస్సుకు హాజరైన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చిన ఘనత సిఎందే

## శాసనసభలో జిఐసిపై చర్చలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభలో శనివారం గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు(జీఐఎస్)పై చర్చ రసవత్తరంగా జరిగింది. ఈ సందర్భంగా మంత్రులు,శాసనసభ్యులు మాట్లాడుతూ కీలకవ్యాఖ్యలు చేసారు.యువతకు ఉపాధి కల్పించే అంశంలో పాటు రాష్ట్ర పారిశ్రామికరణ కావాలని సీఎం జగన్ ప్రయత్నిస్తున్నారన్నారు. అందులో భాగంగానే సీఎం జగన్ ఈ సదస్సును పెట్టారన్నారు. దేశంలోను,ఇతర దేశాల్లోను ప్రముఖ పారిశ్రామిక వేత్తలంతా జీఐఎస్ సమ్మిట్‌కు వచ్చినట్లు స్పష్టం చేసారు.అనేకరంగాల్లో ఎంఓయులు కుదుర్చుకున్నారన్నారు.ఐటీ,పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ ..విశాఖ పట్టణం నగరాన్ని రాష్ట్ర పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటించారు.విశాఖ కేంద్రంగా జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు(జీఐఎస్)లో మొత్తంగా రూ.13.42లక్షల కోట్ల పెట్టుబడులకు 378 ఎంవోయులు కుదుర్చుకున్నట్లు తెలిపారు.16 కీలక రంగాల్లో 6లక్షల ఉద్యోగాలు సృష్టించబడతాయనే నమ్మకాన్ని వ్యక్తం చేసారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అదానీ, అంబానీ, విదేశీ కంపెనీలు పోయాయని టిడిపి విష ప్రచారం చేసిందన్నారు. అంబానీ లాంటి వారు జీఐసీ సందర్భంగా సిఎం జగన్‌తో రెండుగంటలకుపైగా మాట్లాడారన్నారు. గ్రీన్‌ఎనర్జీలో రాష్ట్రానికి విశేషంగా పెట్టుబడులు వస్తున్నాయన్నారు.ఒక రోజున కచ్చితంగా మన రాష్ట్ర గ్రీన్‌ఎనర్జీ రాజధానిగా దేశంలో నిలుస్తుం దన్నారు.రాష్ట్రానికి అగ్ర కంపెనీలు వస్తే ప్రతిపక్షం ఓర్వలేక పోతుందన్నారు.పాతిక దేశాల ప్రతినిధులు జీఐఎస్ సదస్సుకు వచ్చినట్లు చెప్పారు.రికార్డుస్థాయిలో పరిశ్రమలకు అనుమతుల లభిస్తున్నా యన్నారు. రాష్ట్రంనుంచి ఆదిదాస్ బ్రాండ్ ఉత్పత్తులు, బ్రాండ్ వాకెట్లు,ఇతర పారిశ్రామిక ఉత్పత్తులు ఎగుమతులవుతున్నాయన్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన ఎంపీ తన కంపెనీ మరో రాష్ట్రానికి లాభాల వరంగా విస్తరించుకుంటే మొత్తం పరిశ్రమలుపోయినట్లేనా! అని ప్రశ్నించారు. ఇంధన శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తున్నారన్నారు. ఇంధన రంగంలో భారీగా పెట్టుబడులు వచ్చాయన్నారు. పరిశ్రమల ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి దొరుకుతుం దన్నారు.మంత్రి ఆర్కే రోజా మాట్లాడుతూ జీవీఎల్ రాష్ట్రాభివృద్ధిపై వ్యంగ్యంగా మాట్లాడిన పవన్ కల్యాణ్‌ను దుయ్యబట్టారు. సీఎం జగన్ యూత్ ఐకాన్ అన్నారు.జీఐఎస్‌తో సిఎం జగన్ ఖ్యాతి విశ్వవ్యాప్తం అయిందన్నారు. పరిశ్రమల ద్వారా ఆరు లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయన్నారు.

# కలిగిస్తున్న టిడిపి

≫ సభ్యులున్నారు. వారు సైతం సంస్కారం మరచి ప్రవర్తిస్తున్నారన్నారు.పలు అంశాలపై ప్రశ్నలు అడుగుతారు,వాటికి బదులిస్తుంటే,వాటిని పక్కనపెట్టి మరో విధంగా ప్రవర్తిస్తారన్నారు. సిఎం ఢిల్లీ పర్యటన బహిరంగం, ప్రధాని, హోంమంత్రిని కలిసారు.వారితో ఏం మాట్లాడారో సమాచారం బయటకు వెల్లడయిన సందర్భంలో ఇంకా ఏమీ మాట్లాడాలో చెప్పమంటే అది రాద్ధాంత కోసం చేసే ప్రయత్నం అన్నారు.సందర్భంలేకుండా వారు వ్యవహరిస్తున్న తీరు,సభకు మేము సస్పెండ్ కావడానికి వస్తున్నామన్నట్లుగా వారి ప్రవర్తన ఉందన్నారు. ఒక విధంగా స్పీకరు సహనవంతులని, చాలా సమన్వయంతో టిడిపి సభ్యుల ప్రవర్తనను భరిస్తున్నారన్నారు.ఈ విషయంలో టిడిపి వింత ప్రవర్తనను జనం గమనిస్తున్నారన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:18/03/23

DAY - SINGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 259687
2nd Prize Rs.7000/- 18314
3rd Prize Rs.3500/-
00215 00275 00364 04096 10722
37799 37832 43164 66529 92463
4th Prize Rs.200/-
0024 0463 4771 4783 6952 7162 9095
9502 9580 9795
5th Prize Rs.100/-
0203 1561 2426 2818 3133 3246 4557
5597 7702 9047
6th Prize Rs.50/-
0080 1855 3493 5121 6277 7562 9162
0284 2316 3612 5126 6430 7579 9198
0297 2443 3745 5128 6434 7601 9388
0401 2540 3776 5141 6448 7637 9496
0569 2591 3798 5224 6569 7678 9598
0655 2685 4104 5330 6752 7796 9698
0838 2854 4142 5405 6787 7810 9791
0972 2950 4321 5428 6878 8103 9840
1020 3006 4323 5616 6946 8356 9907
1210 3017 4331 5692 7082 8485 9941
1308 3101 4448 5721 7099 8745
1368 3118 4645 5983 7322 8915
1649 3207 4698 6081 7323 8995
1657 3268 4719 6227 7339 9045
1694 3316 4921 6266 7526 9069

DAY - KUIL SERIES Dr No:178
1st Prize Rs.100000/- 672948
2nd Prize Rs.7000/- 85775
3rd Prize Rs.3500/-
01959 04560 06025 08452 25248
57576 83843 85716 95105 97289
4th Prize Rs.200/-
1301 2138 2466 2925 4095 6028 7955
8469 9576 9594
5th Prize Rs.100/-
0559 0580 1928 3497 3637 5198 5479
6403 7886 8332
6th Prize Rs.50/-
0028 1832 3116 4477 5831 7811 8820
0123 1887 3136 4619 5937 7821 8871
0155 1902 3158 4681 6291 7892 8928
0263 1953 3175 4756 6591 8070 8971
0279 2121 3194 4766 6621 8119 9046
0350 2205 3197 4788 6650 8183 9229
0829 2236 3607 4866 6866 8204 9283
0952 2515 3714 4940 6924 8211 9293
0977 2549 3857 5004 7057 8257 9657
1008 2603 3889 5305 7143 8274 9921
1220 2691 4130 5471 7187 8477
1299 2692 4167 5484 7315 8482
1337 2753 4300 5541 7561 8490
1440 2895 4419 5564 7584 8779
1655 3040 4440 5779 7669 8807

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:18/03/23

DAY - ROSA SERIES Dr No:178
1st Prize Rs.100000/- 778826
2nd Prize Rs.7000/- 57704
3rd Prize Rs.3500/-
29318 50515 53330 53792 57754
66090 66308 71629 91210 98751
4th Prize Rs.200/-
0454 2417 4315 4334 6200 6537 6690
7469 8882 9789
5th Prize Rs.100/-
0725 0841 1192 1361 2127 3662 5234
7115 7501 9425
6th Prize Rs.50/-
0161 1528 2864 4614 6373 7491 8938
0224 1555 2909 4615 6381 7505 9050
0267 1588 2964 4928 6484 7513 9286
0450 1826 3193 4954 6570 7584 9364
0569 1957 3429 5166 6591 7712 9536
0630 1971 3576 5269 6618 7804 9565
0776 2051 3799 5306 6663 7884 9650
0797 2097 3838 5450 6734 7920 9663
0854 2241 3949 5453 6938 8014 9888
0969 2281 4053 5758 6960 8042 9924
1030 2297 4249 6007 7055 8085
1041 2364 4371 6093 7071 8433
1224 2578 4398 6098 7136 8443
1455 2757 4581 6249 7137 8830
1523 2821 4585 6361 7341 8834

DAY - DEAR SERIES Dr No:178
1st Prize Rs.100000/- 783894
2nd Prize Rs.7000/- 18037
3rd Prize Rs.3500/-
01049 01561 11521 13428 14805
21461 30700 58538 72406 93581
4th Prize Rs.200/-
0994 1234 2052 2141 3735 5076 5278
5802 7116 7359
5th Prize Rs.100/-
0019 0812 1959 4547 5251 6127 6921
7486 8837 9588
6th Prize Rs.50/-
0038 1437 2940 4345 5445 7636 8801
0052 1685 3158 4425 5592 7661 8856
0174 1779 3212 4445 5625 7912 9166
0372 1804 3328 4564 5647 7926 9262
0377 1848 3337 4632 6077 8063 9267
0492 1899 3388 4657 6100 8084 9494
0656 2276 3431 4717 6269 8111 9502
0764 2491 3492 4875 6428 8127 9628
0945 2508 3809 4905 6460 8248 9944
1003 2513 3850 4906 6499 8409 9996
1013 2655 3972 4969 6808 8496
1161 2727 4120 5101 6813 8524
1215 2772 4127 5228 6866 8612
1298 2852 4140 5276 7234 8694
1395 2924 4253 5304 7271 8754

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:18/03/23

DAY - THANGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 342435
2nd Prize Rs.7000/- 84213
3rd Prize Rs.3500/-
12626 18872 29393 32273 48834
58532 63365 68380 72036 86814
4th Prize Rs.200/-
0058 0646 2385 2968 3992 4975 6322
7259 7888 8398
5th Prize Rs.100/-
0030 2702 3127 4396 5790 6731 6956
7711 8128 8395
6th Prize Rs.50/-
0110 1435 2409 4732 6841 8048 9208
0124 1514 2415 4832 6889 8207 9270
0301 1599 2660 4900 7018 8232 9301
0317 1610 2976 5068 7062 8435 9439
0331 1627 3125 5115 7081 8442 9528
0420 1647 3421 5158 7111 8468 9553
0440 1700 3720 5272 7244 8572 9593
0565 1809 3809 5545 7350 8635 9673
0582 1906 3815 5606 7444 8648 9715
0909 2000 3857 5861 7494 8775 9836
1065 2014 3952 6013 7660 8854
1108 2111 4151 6266 7787 8858
1204 2118 4190 6420 7792 8893
1232 2284 4568 6756 7891 9049
1431 2401 4693 6783 8046 9148

DAY - VAIRAM SERIES Dr No:37
1st Prize Rs.50000/- 867631
2nd Prize Rs.7000/- 95529
3rd Prize Rs.3500/-
01610 09840 17036 17969 33948
35823 41445 43276 83653 98802
4th Prize Rs.200/-
0214 3473 7832 8162 8423 8431 8502
9060 9088 9914
5th Prize Rs.100/-
0423 1518 1834 2640 3771 3789 4285
5465 6785 7162
6th Prize Rs.50/-
0130 1951 3666 4769 6307 8118 9180
0137 2112 3730 4837 6324 8134 9289
0206 2177 3903 4857 6350 8179 9393
0238 2215 3992 4860 6490 8307 9441
0269 2354 3994 4887 6763 8335 9457
0420 2488 3997 5095 6868 8336 9479
0465 2495 4065 5176 6887 8341 9560
0468 2641 4092 5517 7072 8382 9763
0859 2874 4125 5621 7239 8413 9947
0931 3044 4217 5751 7248 8555 9984
0947 3185 4237 5954 7322 8617
1060 3197 4284 6009 7529 8622
1357 3279 4322 6170 7657 8692
1358 3401 4518 6186 7670 9024
1416 3611 4690 6223 8055 9101

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:18/03/23

DAY - NALLANERAM SERIES Dr No:178
1st Prize Rs.50000/- 522292
2nd Prize Rs.7000/- 41878
3rd Prize Rs.3500/-
09987 24509 39296 45310 47775
61627 62507 68125 74930 91474
4th Prize Rs.200/-
0810 2198 4242 4584 5520 6347 6600
6610 8477 8767
5th Prize Rs.100/-
0022 0907 1386 1760 1848 3502 4164
4669 7177 8057
6th Prize Rs.50/-
0121 2024 3344 4615 6167 7697 8888
0286 2038 3597 4833 6222 7742 8908
0328 2158 3640 4866 6248 7805 8920
0534 2213 3843 4875 6267 7882 9025
0653 2248 3853 5106 6413 8025 9155
0816 2289 3871 5279 6433 8107 9294
0892 2361 3928 5416 6575 8117 9312
0952 2410 3976 5524 6865 8135 9374
1272 2443 3996 5551 6953 8138 9600
1363 2601 4169 5658 7048 8202 9814
1401 2817 4191 5790 7128 8230
1511 2974 4194 5797 7349 8261
1690 3034 4288 5923 7410 8331
1775 3108 4575 5949 7527 8546
1955 3251 4576 5970 7637 8879

DAY - MANI SERIES Dr No:37
1st Prize Rs.50000/- 378465
2nd Prize Rs.7000/- 17499
3rd Prize Rs.3500/-
39263 47153 50820 57631 58635
63004 68618 76161 83091 97296
4th Prize Rs.200/-
0625 1037 2423 2539 3200 4349 5409
5758 7523 8633
5th Prize Rs.100/-
0304 2411 4004 4050 4834 5653 6213
7482 7812 8366
6th Prize Rs.50/-
0354 2371 4043 4840 5604 7176 8799
0375 2466 4098 5047 5741 7417 9071
0458 2614 4162 5076 5759 7477 9329
0616 2635 4168 5122 5918 7726 9413
0892 2734 4197 5131 5959 7733 9415
0907 2751 4383 5152 5990 7734 9497
1236 2975 4451 5295 6236 7862 9726
1337 3044 4475 5352 6282 7925 9783
1361 3067 4487 5359 6285 8164 9815
1649 3169 4503 5388 6299 8467 9889
1825 3373 4550 5404 6368 8499
1983 3457 4567 5460 6883 8540
2322 3664 4568 5504 6984 8678
2348 3776 4645 5530 7085 8762
2359 3986 4710 5560 7088 8767

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:18/03/23

DAY - KUMARAN SERIES Dr No:178
1st Prize Rs.50000/- 732718
2nd Prize Rs.7000/- 55328
3rd Prize Rs.3500/-
02780 03114 51546 54503 58333
72248 85502 94600 95061 99344
4th Prize Rs.200/-
1930 2944 3933 3985 4954 6445 8257
8271 8313 9443
5th Prize Rs.100/-
0345 1876 3811 4951 5183 6202 6788
7455 8750 8987
6th Prize Rs.50/-
0213 1772 2602 4304 5375 7410 9168
0442 1873 2687 4378 5621 7440 9381
0472 1903 2711 4436 5771 7642 9570
0721 1949 3014 4589 5812 7998 9594
1031 1960 3018 4654 6164 8020 9733
1168 1962 3041 4700 6197 8074 9864
1245 1972 3082 4729 6255 8077 9867
1283 2111 3171 4861 6502 8125 9889
1404 2145 3259 4919 6551 8383 9946
1416 2154 3524 4988 6572 8567 9987
1489 2318 3551 5029 6815 8577
1596 2458 3595 5030 6831 8594
1601 2487 3696 5078 7021 8878
1615 2565 3757 5166 7211 8920
1711 2587 4303 5252 7240 8946

DAY - VISHNU SERIES Dr No:178
1st Prize Rs.50000/- 243684
2nd Prize Rs.7000/- 73571
3rd Prize Rs.3500/-
11835 18525 19233 39670 41266
58891 61040 62387 68397 83958
4th Prize Rs.200/-
1578 2104 2356 4136 6093 6436 9041
9143 9182 9354
5th Prize Rs.100/-
2771 3286 4007 4205 5048 6376 6484
6806 8057 8986
6th Prize Rs.50/-
0002 1129 3026 4056 5754 6963 8832
0167 1332 3071 4104 5870 7045 8900
0215 1383 3076 4109 5900 7207 9105
0253 1620 3104 4360 5997 7224 9160
0256 1665 3182 4512 6021 7278 9195
0296 2078 3325 4551 6183 7365 9301
0533 2096 3489 4615 6263 7508 9466
0554 2130 3495 4771 6297 7914 9510
0650 2556 3536 4798 6340 8054 9627
0717 2625 3692 4949 6480 8211 9864
0725 2689 3722 5017 6617 8497
0739 2718 3812 5157 6823 8741
0918 2802 3882 5192 6883 8757
0958 2828 3908 5202 6893 8763
0976 2830 4016 5702 6894 8791

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:18/03/23

SWARNALAXMI SERIES Dr No:178
1st Prize Rs.50000/- 169237
2nd Prize Rs.7000/- 26489
3rd Prize Rs.3500/-
15659 19563 29576 39452 46721
54839 57963 77456 84034 94636
4th Prize Rs.200/-
0914 1286 1425 3056 4593 4665 5723
6753 7174 7713
5th Prize Rs.100/-
1434 2664 4080 5031 6562 7610 7818
7912 9197 9631
6th Prize Rs.50/-
0140 1870 3068 5080 6387 7962 9049
0191 1894 3286 5084 6550 7975 9075
0248 1927 3518 5189 6767 8119 9308
0266 1970 3635 5270 6941 8259 9348
0296 2127 3711 5729 6952 8342 9383
0817 2160 3837 5758 7110 8458 9606
0849 2405 4118 5878 7253 8465 9794
1031 2442 4169 5885 7320 8659 9803
1115 2644 4385 5897 7409 8695 9822
1177 2736 4517 6004 7535 8740 9945
1322 2749 4617 6038 7554 8768
1351 2794 4662 6066 7677 8843
1364 2893 4663 6091 7691 8849
1447 2949 4955 6159 7807 8863
1561 3015 4980 6197 7808 9017

DAY - LION SERIES Dr No:37
1st Prize Rs.50000/- 479379
2nd Prize Rs.7000/- 49675
3rd Prize Rs.3500/-
18306 25769 35781 38560 52849
60932 73534 86986 92342 94635
4th Prize Rs.200/-
1549 3980 5010 5547 5860 7433 7849
7858 7877 8901
5th Prize Rs.100/-
0705 1484 1689 1808 3542 3625 4030
4168 4317 9770
6th Prize Rs.50/-
0012 1118 2457 3554 5356 7211 8412
0015 1334 2461 3690 5411 7410 8489
0293 1368 2669 3779 5476 7476 8662
0312 1436 2740 3798 5605 7518 8735
0355 1529 2754 3804 5811 7540 8749
0491 1597 2968 3933 5898 7550 8846
0511 1729 2987 4035 6109 7609 8875
0556 1804 3033 4054 6311 7693 9155
0629 1845 3115 4093 6363 7747 9644
0680 1894 3199 4134 6430 7762 9802
0748 2150 3224 4522 6499 8121
0830 2210 3313 4567 6671 8142
0838 2227 3346 4705 6763 8169
0977 2323 3366 4758 6877 8218
1041 2432 3435 5248 7108 8385

# పోరాటం ఆగదు

≫గులకు హామీ ఇచ్చి అమలు పరచని హామీలు ప్రధానంగా సిపియస్ రద్దు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెంపుదల, ఎంప్లాయిస్ హెల్త్ కార్డులు పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావడం, చనిపోయిన ఉద్యోగుల కుటుంబాల్లో అర్హత కలిగిన వారికి కారుణ్య నియామకాలు చేపట్టడం తదితర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 27వ తేదిన కారుణ్య నియామకాలు పొందని కుటుంబాల ఇండ్ల సందర్శన తదితర ఆందోళన కార్యక్రమాల వివరాలను ఉద్యోగులకు వివరించటంతో పాటు ఉద్యోగులందరు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నాలని ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మరియు దామోదరరావు ఉద్యోగులను కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు దొప ల్లపూడి ఈశ్వర్, కె.ఆల్‌ఫ్రెడ్, ఎస్.మల్లేశ్వరరావు, ఏ.సాంబశివరావు, డి.శ్రీనివాసరావు, బతి_న రామకృష్ణతో పాటు తదితరలు నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# చంద్రబాబు లేఖపై స్పందించిన ఇసి

≫ కలపై ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తూ వచ్చినా..అధికారులు మాత్రం తమకు పట్టనట్లుగా వ్యవహరించిన తీరుతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోలింగ్‌రోజు విశాఖలో స్థానికేతరుడైన వైవి సుబ్బారెడ్డి బూత్‌ల వద్ద పర్యటనపై ఎన్నికల ప్రధాన అధికారికి మూడు రోజుల క్రితం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఫిర్యాదు చేశారు.ఈ నేపథ్యంలో స్పందించిన ఎన్నికల అధికారుల చర్యలకు ఉపక్రమించారు.నాడు విధుల్లో ఉన్న ఫ్లైయింగ్ స్క్వాడ్,తహసీల్దార్,స్టేషన్‌హౌస్ ఆఫీసర్‌లకు షోకాజ్ నోటిసులు ఇచ్చినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి రిప్లైలేఖలో తెలిపారు.అధికారులకు నోటీసులు ఇస్తే సరిపోదని, సుబ్బారెడ్డిపైన చర్యలు తీసుకోవాలని సిఇఒ లేఖకు చంద్రబాబు బదులిస్తూ మరో లేఖ రాశారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో మోడల్‌కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంఘించిన వైఎస్సార్సీ నేత వైవి సుబ్బారెడ్డిపై చర్యలు తీసుకోవాల్సిందేనని చంద్రబాబు లేఖలో డిమాండ్ చేశారు.పోలింగ్‌రోజు అక్కయ్యపాలెం ఎన్జీఓస్‌కాలనీ,జివిఎంసీ హైస్కూల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను ప్రభావితం చేసేలా సుబ్బారెడ్డి ప్రయత్నించారని లేఖలో పేర్కొన్నారు. స్థానికేతరుడు అయిన సుబ్బారెడ్డి పోలింగ్ సరళిని పర్యవేక్షిస్తూ పోలింగ్ బూత్ వద్ద నిబంధనలకు విరుద్ధంగా తిరిగినా అధికారులు చర్యలు తీసుకోలేదని లేఖలో ఆరోపించారు. ఘటనపై తాము ఫిర్యాదు చేసేవరకు అధికారులు దీనిపై స్పందించలేదని చంద్రబాబు ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు.ఎసిసి అమలు చేయాల్సిన రిటర్నింగ్ అధికారి,సిటి పోలీస్ కమీషనర్ తమ విధులను నిర్వర్తించకుండా అధికార పార్టీకి మొగ్గు చూపారని మండిపడ్డారు.

# వర్షాలకు ముందే టిటిడి ‘అలర్ట్’!

≫చిన్న బండరాళ్లు జారినా వెంటనే తొలగించి,వాహనాల రవాణాకు ఇబ్బందిలేకుండా చూశారు. అయితే శాశ్వత విధానంలో రెండోఘాట్‌లో బండరాళ్లు విరిగిపడకుండా చూడాలని, ఇందుకు రక్షణగోడలు నిర్మించాలని గత ఏడాది ఐఐటి,జెఎన్‌టియు నిపుణులు సూచించారు. వారి సూచనలతో రెండోఘాట్‌లో భక్తుల ప్రయాణానికి వీలుగా వాహనాల భద్రతకు చర్యలు చేపట్టేందుకు టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి ప్రణాళికలు రూపొందించారు. ఆ దిశగా అడుగులు వేసేందుకు నిర్ణయించారు.

**వర్షాలకు ముందే టిటిడి ‘అలెర్ట్’!**

కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశవిదేశాల విచ్చేస్తున్న లక్షలాదిమంది భక్తుల భద్రతకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికప్రాధాన్యతనిస్తోంది. ఇందులో భాగంగా ఘాట్‌రోడ్లపై ప్రయాణానికి అడ్డంకులు కలగకుండా చూసేందుకు ఉపక్రమించింది. వర్షాలకు గతంలో చోటుచేసుకున్న పరిణామాలు, ఘాట్‌లో కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉన్న చోట్ల అనుసరించాల్సిన జాగ్రత్తలపై టిటిడి అధికారులు ముందుచూపుతోనే జాగ్రత్తపడుతున్నారు. ఇప్పటికే రెండోఘాట్‌లో సుమారు 10కోట్ల రూపాయల వ్యయంతో ఆర్‌సిసి క్రాష్‌బారియర్స్,సిసికెడ్స్‌వాల్స్ పటిష్టంగా నిర్మించారు. అయితే వరుసగా రెండుమూడు రోజులు బలమైన వర్షాలు వస్తే పరిస్థితిని అంచనా వేయలేకపోతుండటంతో రానున్న రోజుల్లో చిన్నపాటి ఆటంకం కలగకుండా ఐఐటి నిపుణుల హెచ్చరికలు అమలుచేసేందుకు ఉపక్రమించారు. తుఫాన్‌ల కారణంగా, రుతుపవనాలు ప్రభావంతో రానున్న మేనెల, జూన్-జులై మాసాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంటుందనే అంచనాతో ముందుగానే ఘాట్‌లో రక్షణ చర్యలకు సిద్ధమయ్యారు. రెండోఘాట్‌లో అలిపిరి వినాయకస్వామి గుడి దాటిన తరువాత లింకురోడ్డు మధ్య వరకు కొండచరియలు విరిగి పడే ప్రాంతాలను సూచాయప్రాయంగా గుర్తించిన ఇంజనీరింగ్ అధికారులు అందుకు తగ్గట్లు కొండల్లోంచి బండరాళ్లు జారిపడకుండా పటిష్టరక్షణ గోడలు నిర్మించేందుకు సర్వే చేపట్టారు. ఈ సర్వేలో కొండచరియలు జారిపడే అవకాశం ఉన్న చోట్ల వాహనదారులను హెచ్చరిస్తూ, గోడలు నిర్మించే విషయంగా ఎరుపురంగు జెండాలు నాటారు. ఇలా దాదాపు 15కిపైగా అటవీప్రాంతంలో ఈ ఎరుపు జెండాలు ఏర్పాటుచేసి గోడలు నిర్మించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం వేసవికాలం కావడంతో వర్షాల ప్రభావం పెద్దగా ఉండదనే అభిప్రాయంతో టిటిడి అందుకు తగ్గట్లు నిర్మాణాలకు ఉపక్రమించింది. ఈ ఎరుపురంగు జెండాలు ఉన్నచోట్ల ఏ మేరకు రక్షణగోడలు నిర్మించాలనే కోణంలో పరిశీలిస్తున్నట్లు టిటిడి ఇంజనీరింగ్ వర్గాలు వెల్లడించాయి. అవసరమైన మేరకు పటిష్టంగా రక్షణగోడలు నిర్మితమైతే భవిష్యత్తులో తుఫాన్‌లు, వరదలు వచ్చినా ఘాట్‌రోడ్డుపై ప్రయాణాలు సురక్షితమనే విశ్వాసం కలుగుతుంది.

## వారం - వర్జ్యం

19-3-2023 ఆదివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర
త్రయోదశి తె.03-39; ధనిష్ఠ రా.08-45
వర్జ్యం తె.03-29 ల 04-58
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** స్త్రీల వల్ల సమస్యలు వచ్చే ఆస్కారం. ఆచి తూచి వ్యవహరించండి.

**వృషభం:** వాహన యోగం. కుటుంబ సభ్యుల మధ్య ఐకమత్యం ఏర్పడుతుంది.

**మిథునం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**కర్కాటకం:** అనుకోని సంఘటనలు జరిగే సూచనలున్నాయి.

**సింహం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**కన్య:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**తుల:** ముఖ్యమైన పనుల్లో ఆటంకాలుంటాయి. ఓర్పుతో వ్యవహరించండి.

**వృశ్చికం:** సామాన్య ధన లాభం. మనోధైర్యంతో ముఖ్యమైన నిర్ణయం అమలు.

**ధనుస్సు:** సకాలంలో పనులు పూర్తి చేస్తారు. స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి.

**మకరం:** శుభ కార్యాలకు హాజరవుతారు. వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.

**కుంభం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**మీనం:** వృత్తి వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది. సకాలంలో పనులు పూర్తి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ఆదివారం
గత వారాన్ని కాలమ్స్ వెనక్కి
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
అమరావతి fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
19-3-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 47, పేజీలు : 12 వెల : 8.00

సిక్కు వేర్పాటువాద నేత అమృత్‌పాల్‌సింగ్ అరెస్టు 2లో
చిరుధాన్యాలతోనే ఆహార సమస్యలకు పరిష్కారం: పిఎం 9లో

నేటి సంచికతో పంచాంగం అందుకోండి
తేది: 19-03-2023 వార్త ఆదివారం అనుబంధానికి బదులుగా
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం పంచాంగం - 2023-2024
రూపంలో వార్త దినపత్రికతో పాటు అందుకోండి
తెలుగు జాతీయ దినపత్రిక వార్త



## అకాల వర్షాలు, పెనుగాలులు

### పంటచేలకు భారీ నష్టం, పిడుగుపాటుకు ఒకరి మృతి

**విజయవాడ, మార్చి18, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని అకాల వర్షాలు వెన్నంటుతున్నాయి. శనివారం రాష్ట్రంలో పలు జిల్లాల్లో మంగువాతావరణం ఏర్పడింది.పలు జిల్లాల్లో సన్నటి జల్లుతో వానలు కురిసాయి. అయితే మెట్ట ప్రాంతాల్లో ఆకస్మికంగా ఆకాశం మేఘావృతమై రైతులు తెరుకునే లోపలే కల్లాల్లో మిర్చి తడిసింది.ఈ నేపథ్యంలో ఈ వానలు ఆది, సోమవారాల్లో భారీ వర్షాలుగా మారే అవకాశంతో పాటుగా, పలుచోట్ల పిడుగులతో కూడిన వానలు పడతాయని వాతావరణ శాఖ ఆదేశాలను అనుసరించి ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్ని జిల్లా కలెక్టర్లు ఆదేశించారు. ఉత్తర తమిళనాడు నుంచి కర్ణాటక మీదుగా కొంకన్ తీరం వరకు సముద్రమట్టానికి 0.9 కిలో మీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని వాతావరణ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది.

దీంతో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, అల్లూరి, మన్యం, అనాకపల్లి, కాకినాడ,తూర్పు,పశ్చిమ గోదవరి, ఏలూరు. కృష్ణా, ఎన్టీఆర్.ప్రకాశం, గుంటూరు. పల్నాడు,బాపట్ల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది.అకాల వానలకు మొక్కజొన్న పైరు,అరటి తోటలు,మిరప తోటలకు నష్టం వాటిల్లినట్లు రైతులు తెలుపుతున్నారు. మామిడి తోటల్లో పూతపైన వాన ప్రభావం ఉంటుందన్నారు. నేడు కురిసిన వానలకు ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల్లో కల్లాల్లో మిర్చి తడిసింది.దీని వలన అపారనష్టం వాటిల్లిందని రైతులు చెబుతున్నారు.నంద్యాల జిల్లాలో పిడుగుపడి రాచకుంట్ల ఆంజనేయులు(45) అనే గొర్రెల కాపరి మృతి చెందాడు.

# మెరుగైన బాటలో నడవండి

దృష్టి సరిగా పెట్టనందునే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీట్లు చేజార్చుకున్నాం

మంత్రులు, ఇన్‌ఛార్జిలు పునఃపరిశీలన జరపాలి

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం జరగాలి: సిఎం జగన్



సిఎం జగన్‌కు ధన్యవాదాలు తెలుపుతున్న నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలు

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలకు అనుగుణంగా ప్రభుత్వ పనితీరును మరింతగా మెరుగుపర్చుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఇందుకు అనుగుణంగానే ప్రభుత్వం మార్పులు చోటు చేసుకుంటాయని సిఎం జగన్మోహనరెడ్డి కీలక వ్యాఖ్యలు చేసారు.మంత్రులు,ఎంఎల్ఎలు బాధ్యతగా వ్యవహరించాలని వ్యాఖ్యానించారు. ఎపి శాసనమండలికి స్దానిక సంస్దలు,ఉపాధ్యాయ ఎంఎల్‌సీ స్దానాలనుంచి గెలిచిన అభ్యర్దులు సిఎం జగన్‌ను ఆయన చాంబర్‌లో లాంఛనంగా కలుసుకుని కృతజ్ఞతలు తెలిపారు. సిఎం జగన్ గెలిచిన అభ్యర్దులను అభినందించారు.నర్తు రామారావు,పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి, కవురు శ్రీనివాస్, వంకా రవీంద్రనాథ్ తదితరులు సిఎంను కలిసిన వారిలో ఉన్నారు.ఉపాధ్యాయ ఎంఎల్‌సీ స్థానాల్లో పార్టీ బలపర్చిన అభ్యర్దులు గెలవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేసారు.గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సీల ఫలితాలపై వాఖ్యానిస్తూ ఆయన కీలక వ్యాఖ్యలు చేసినట్లు చెబుతున్నారు.

ఈ నేపథ్యంలోనే సిఎం జగన్ అసెంబ్లీ ప్రవేశపెట్టిన బడ్జెట్,జిఐఎస్ సదస్సులకు సంబంధించి సిఎం జగన్ మంత్రులు, ఎంఎల్ఎలతో పలు వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. జీఐసీ సదస్సు విజయవంతంలో ఆయన మన ప్రభుత్వం పనితీరుకు నిబద్దతకు నిదర్శనమన్నారు. అభివృద్ధి సంక్షేమం అంటే అక్కసుతో ప్రతిపక్షం వ్యహరిస్తోందన్నారు, విపక్షం అనే పదానికి అర్థం ≫2



## చంద్రబాబు లేఖపై స్పందించిన ఇసి

### అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలకు సిద్ధం

**మంగళగిరి, మార్చి 18, ప్రభాతవార్త :** వైఎస్సార్సీ అధికార దుర్వినియోగం చేస్తుందని ఆరోపిస్తూ టిడిపి,సిపిఐ,బిజేపి నేతలు బహిరంగానే ఆరోపించారు. కానీ, అధికారులు స్పందించిన తీరులో ఎలాంటి మార్పురాలేదు. ఇదే అంశంపై టిడిపి అధినేత చంద్రబాబు రాష్ట్ర ఎన్నికల సంఘంతో పాటుగా,కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు.ఎన్నికల్లో అక్రమ ఓట్లు,అధికార దుర్వినియోగంపై చంద్రబాబు లేఖరాయగా,రాష్ట్ర ఎన్నికల సంఘం,ఆయా అధికారులపై చర్యలకు ఉపక్రమించింది. పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకతవ ≫2

# వైఎస్సార్సీకి షాకిచ్చిన ఎమ్మెల్సీ ఫలితాలు

## పట్టభద్రుల సీట్లలో టిడిపి గెలుపు

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీకి ఈ నెల 13న జరిగిన శాసనమండలి ఎన్నికల్లో మేజార్టీ స్దానాలు దక్కాయి.అయితే ఆ పార్టీ బలీయంగా ఉందని అభిప్రాయపడిన పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గాల్లో మొత్తం మూడు సీట్లును ప్రత్యర్థి పార్టీ టిడిపి,ఆ పార్టీ మిత్ర పక్షాలు చివరి క్షణంలో బలపర్చిన అభ్యర్దులు విజయకేతనం ఏగుర వేసారు.నిజానికి అధికారికంగా పట్టభద్రుల నియోజకవర్గంలో పార్టీ పరమైన మద్దుతుతో అభ్యర్దులను తొలిసారిగా వైకాంగ్రెస్ నిలబెట్టి భంగ పడింది.నిజానికి శాసనసభ ఎన్నికల్లో వైఎస్సార్సీ సత్తా చూపిందనే చెప్పాలి. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి అయిదు స్థానాలను ఏక గ్రీవంగా గెలుచుకుంది. అయితే నాలుగు స్థానాల్లో పోటీకి తలపడి గెలిచింది. ఉపాధ్యాయ ఎంఎల్‌సీ స్థానాలకు ఈ పర్యాయమే అధికారంగా అభ్యర్థులకు వైకాంగ్రెస్ మద్దతును ఇచ్చింది. ఉత్తరాంధ్ర, తూర్పు రాయలసీమ, పశ్చిమ రాయలసీమ నియోజక వర్గంలో అధికారికంగా అభ్యర్థులకు మద్దతును ఇస్తూ పోటీకి నిలబెట్టింది.

నిజానికి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజక వర్గాలకు సంబంధించి వైఎస్సార్సీ తగిన దృష్టి గతంలో లేదు. తమ అభ్యర్దులను పోటీకి నిలిపిన తరువాత ఓటర్ల చేర్పుపై దృష్టి పెట్టి విమర్శలు ఎదుర్కొంది.ఈ ఎన్నికలల్లో గెలుపుకు సంబంధించి ముఖ్యంగా ఎలక్షనీరింగ్ మేకానిజంలో తప్పటడుగులు వేసింది.

అధికార పార్టీ తప్పిదాలను గమనించి విపక్షాలు ఒక్కటిగా వ్యవహరించడంతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు.సాధారణంగా పట్టభద్రుల నియోజకవర్గాల్లో ప్రభావాన్ని చూపించే వామపక్ష మద్దతున్న పీడీఎఫ్ అభ్యర్థుల ఓటమి అందుకు నిదర్శనం!



# కొనసాగిన సస్పెన్షన్లు

## మళ్లీ 11మంది టిడిపి సభ్యులు బయటకు..

### సభలో గందరగోళంపై ఆగ్రహించిన స్పీకర్ తమ్మినేని

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభలో శనివారం టిడిపి సభ్యులు వరుసగా 11 మంది సస్పెన్షన్‌కు గురయ్యారు.నేటి ఉదయం సభ మొదలైన వెంటనే స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటన వివరాలు వెల్లడించాలంటూ టిడిపి సభ్యులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన దిగారు .దీంతో సభలో గందరగోళం నెలకుంది.ఈ పరిస్థితుల నడమే మంత్రులు ప్రశ్నోత్తరాలను సమయంలో తాము ఆయా ప్రశ్నలకు బదులు చెప్పాల్సింది చేప్పేశారు. ఒక దశలో టిడిపి సభ్యులు ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనపై సమాచాంం వెల్లడి చేయాలంటూ వాయిదా తీర్మానాన్ని ప్రతిపాధించారు.

వాయిదా తీర్మానం ఇవ్వడం సభా సంప్రదాయాలకు విరుద్ధమని శాసనసభా వ్యవహారాల మంత్రిబుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి వ్యాఖ్యానించారు.వాయిదా తీర్మానం ఇస్తారా? అస్సలు వాయిదా తీర్మానం అంటే ఎంటో తెలుసా అని మండిపడ్డారు.స్పీకరు ఓపికకు సహనానికి తన ధన్యవాదాలు తెలిపారు.ఇది కేవలం సభా సమయాన్ని వృధా చేయడం కోసమే అన్నారు. గతంలో చంద్రబాబు 35సార్లు ఢిల్లీ వెళ్లారన్నారు. ఆ 35 సార్లు చర్చించి,తరువాత ప్రస్తుతం సీఎం ఢిల్లీ పర్యటనపై చర్చిద్దామా అంటూ సవాల్ విసిరారు. దానికి తాము సిద్ధమేనంటూ టిడిపి సభ్యులు ప్రతి సవాల్ చేసారు.దీంతో సభలో పరిస్దితులు తీవ్ర ఉద్రిక్తత స్దాయికి చేరుకున్నాయి. స్పీకరు ఈ తీర్మానాన్ని తిరస్కరించడంతో టిడిపి సభ్యులు సీఎం పర్యటన వివరాలు అడుగుతూ టిడిపి సభ్యులు బిగ్గరగా కేకలు వేస్తూ ఆందోళనకు తీవ్రతరం చేసారు.స్పీకరు పోడియం వద్ద గలాట సృష్టించారు.ఢిల్లీ వెళ్లి ఏమి సాధించుకుని వచ్చారు.

పోలవరానికి ఏమీ నిధులు తెచ్చారా, ప్రత్యేక హోదా తెచ్చారా అంటూ ఎద్దేవా చేస్తూ మాట్లాడారు.స్పీకరు చెయిర్ వద్దకే వెళ్లి నినాదాలు చేసారు.తమ వద్ద ఉన్న అజెండా కాపిలను చించి స్పీకరుపై విసిరారు.ఈ అంశానికి సంబంధించి ఒక నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేసారు.ఈ దశలో మంత్రి బుగ్గన కలుగ చేసుకుంటే కేమారాలో పడాలనే తాపత్రాయంతో టిడిపి సభ్యులు స్పీకరు పక్కన నిలుచుకుని ఆందోళన దిగుతున్నారని వ్యాఖ్యానించారు.వారిని సస్పెండ్ చేయాలంటూ బుగ్గన ప్రతిపాధన చేసారు.దాంతో స్పీకరు టిడిపి సభ్యులను సభనుంచి సస్పెండ్ చేసారు.వారి ప్రవర్తనను మంత్రి దాడిశెట్టి రాజా తీవ్రంగా ఆక్షేపించారు.బెండాళం అశోక్ అచ్చన్నాయుడు, ఆదిరెడ్డి భవానీ, నిమ్మకాయల చినరాజప్ప, గణబాబు,వెలగపూడి రామకృష్ణబాబు, మంతెన రామరాజు, గొట్టిపాటి రవికుమార్,ఏలూరు సాంబశివరావు,డోలా బాలవీరాంజనేయస్వామి, గద్దె రామ్మోహన్‌లను ఒక రోజు పాటు సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రకటించారు.అంతకు మందు సీఎం జగన్ డిల్లి పర్యటన వివరాలు తెలపాలంటూ తెలుగుదేశం ఎంఎల ఏలు,ఎంఎల్‌సీలు అసెంబ్లీకి ప్లకార్డులు ప్రదర్శిస్తూ వచ్చారు.

## హౌస్‌రూల్స్‌కు భంగం కలిగిస్తున్న టిడిపి

### -మంత్రి బుగ్గన

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభలో తెలుగుదేశం పార్టీ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని ఎపి ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఆరోపించారు. శాసనసభలో బడ్జెట్‌పై ప్రసంగం, చర్చ, ప్రశ్నోత్తరాల సందర్భంలో టిడిపి సభ్యుల వైఖరి బాగోలేదన్నారు.సభలో టిడిపి సభ్యుల ప్రవర్తనపై బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ శాసన సభలో రాజ్యాంగ విరుద్ధంగా. అవగాహనా రాహిత్యంతో ప్రవర్తిస్తోందన్నారు. ఒక విధంగా రభస సృష్టించడానికే అన్నట్లుగా సభకు వస్తుందన్నారు. ప్రజాస్వామ్యమన్న, రాజ్యాంగమన్నా ఎంత మాత్రం గౌరవం లేదన్నారు.స్పీకరుపై కాగితాలు చించి విసరడం,పోడియం దగ్గర అల్లరి చేయడం ఇవన్ని హౌస్ రూల్స్‌కు భంగం కలిగిస్తున్నాయన్నారు. సీనియర్ శాసన ≫2

# వర్షాలకు ముందే టిటిడి 'అలర్ట్'!

## రెండోఘాట్‌లో రక్షణ గోడల నిర్మాణాలకు సర్వే

### కొండచరియలు విరిగిపడే ప్రాంతాల్లో ఎరుపుజెండాలు

**పద్మనాభమ్ / తిరుమల**

శేషాచలంకొండల్లో లోయలతో ముడిపడిన దట్టమైన అటవీప్రాంతాన్ని విడదీసి రోడ్డుమార్గం నిర్మించిన తిరుమల తిరుపతి దేవస్థానం, ప్రస్తుత పరిస్థితుల్లో ఘాట్‌లో భక్తుల భద్రతపై మరింత దృష్టి సారించింది. తిరుమలకు మొదటి, రెండవ ఘాట్‌రోడ్లు పూర్తిగా 18 కిలోమీటర్లు అటవీప్రాంతంలోనే నిర్మించారు. ఇందులో తిరుపతి నుంచి తిరుమలకు చేరుకునే రెండోఘాట్‌లో చాలావరకు ప్రమాదకర మలుపులు, పూర్తిగా కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉన్న ప్రాంతాలు ఉన్నాయి. వరుసగా రెండు,మూడురోజులు జోరు వర్షాలు కురిస్తే ఘాట్‌లో ఎప్పుడు,ఎక్కడ ఎలా కొండచరియలు విరిగిపడతాయో ఊహించలేని పరిస్థితి నెలకొంది. 2014వ సంవత్సరంలో, ఆ తరువాత 2021 నవంబర్-డిసెంబర్‌నెలల్లో భారీ వరదలు రావడంతో వరదనీటి ఉధృతికి తిరుమల కొండలపై నుంచి వరదనీరు ప్రవాహానికి మట్టికొట్టుకువచ్చి రెండోఘాట్ పూర్తిగా దెబ్బతింది. అంతేగాక పెద్దపెద్ద కొండచరియలు విరిగిపడి రక్షణగోడలు ధ్వంసమయ్యాయి. వారంరోజులు పాటు ఏకంగా రెండోఘాట్‌ను మూసివేసి, మొదటి ఘాట్‌లోనే వాహనాల రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకున్నారు.



దీంతో అప్పట్లోనే ఘాట్‌లో ప్రయాణం ప్రమాదకరమని చెన్నై ఐఐటి నిపుణులతో బాటు జెఎన్‌టియు, కేరళ ఇంజనీరింగ్ బృందం పలు దఫాలుగా ఘాట్‌రోడ్లను పరిశీలించింది. వర్షాలకు కొండల్లోంచి బండరాళ్లు జారిపడే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించారు. ఈ ప్రాంతాల్లో పూర్తిగా చెట్లు, బండరాళ్లను తోలగించి ధృడమైన రాతికట్టడం నిర్మించాలని సూచనలతో కూడిన ప్రతిపాదనలు ఇచ్చారు. ఈ ప్రతిపాదనలతో 2022 జనవరి,ఫిబ్రవరి నెలల్లోనే రెండోఘాట్‌లో చాలావరకు మరమ్మతులు చేసి, రాతికట్టడాలతో గోడలను నిర్మించారు. వాటికి అడ్డుగా బలమైన ఇనుపకంచెలను ఏర్పాటుచేశారు. ఆ ఏడాది పెద్దగా వర్షాలులేకపోవడంతో అడపాదడపా కురిసిన వర్షంతో ఘాట్‌లో చిన్న ≫2

## సమస్యలు పరిష్కారమయ్యేదాకా

# పోరాటం ఆగదు

### అమరావతి జెఎసి చైర్మన్ బొప్పరాజు

**సచివాలయం. మార్చి 18. ప్రభాతవార్త:** ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలు పరిష్కారించేంత వరకు పోరాటం కొనసాగిస్తామని ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. కార్యాలయాల సందర్శనలతో పాటు ప్రతి ఉద్యోగిని కలిసి చేయి చేయి కలుపుదాం కార్యక్రమంలో భాగంగా బొప్పరాజు మాట్లాడుతూ సియస్‌కి ఇచ్చిన 50 పేజీల మెమోరాండంలో ఉన్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్య, కార్మిక, రిటైర్డ్, కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించిన న్యాయమైన ఆర్థిక, ఆర్థికేతర సమస్యలు పరిష్కారంపై ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ వచ్చేంత వరకు ఈ ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు నిచ్చిన ఆందోళన కార్యక్రమాలలో భాగంగా ఈ నెల 21 నుండి చేపట్టబోయే వర్క్ టూ రూల్ అనగా ఉదయం 10.30 గం. నుండి సాయంత్రం 5.00 వరకు ప్రభుత్వ పనిగంటలలో మాత్రమే ఉద్యోగులు పని చేయాలని రాష్ట్రంలోని ఉద్యోగులందరికీ బొప్పరాజు పిలుపునిచ్చారు.

ప్రభుత్వం నుండి ఉద్యోగులకు చట్టబద్ధంగా, న్యాయపరంగా రావాల్సిన పాత పెండింగ్ బకాయిలు, డిఏ ఆరియర్స్, పిఆర్సి ఆరియర్స్ తదితర ఇతర అనేక ఆర్థిక, ఆర్థికేతర సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం నుండి వ్రాత పూర్వకమైన హామీ వచ్చేంత వరకు ఉద్యోగులందరం ఐక్యంగా పోరాటం చేద్దామన్నారు. ఉద్యో ≫2

# ప్రశ్నపత్రాల లీకేజీతో నిరుద్యోగుల ఆందోళన..

**నాగమణీంద్ర పల్లాపు**

తెలంగాణ రాష్ట్రంలో పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలు లీక్ అయ్యాయి. పోటీ పరీక్షలను నిర్వహించే తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే పరీక్షా ప్రశ్నాపత్రాలే లీక్ కావడంతో లక్షలాది మంది నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారు. కట్టుదిట్టమైన భద్రత, రక్షణ మధ్య ఉండాల్సిన టీఎస్‌పీఎస్‌సీ కార్యాలయం.. అందులో నుంచే ప్రశ్నాపత్రాలు లీక్ కావడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాన్ఫిడిన్షియల్‌గా ఉండాల్సిన ప్రశ్నపత్రాలు లీక్‌కావడంతో కమిషన్ ఛైర్మన్‌పై అందరి దృష్టి ఉంది. ప్రశ్నాపత్రాలు లీకయ్యాయి అంటే ఛైర్మన్‌కు తెలియకుండా జరగదనే అభిప్రాయం సర్వత్ర వ్యక్తం అవుతుంది. ప్రశ్నపత్రాలను ఫైనల్ చేసేది.. ప్రింటింగ్‌కు ఇచ్చే అధికారం కేవలం కమిషన్ ఛైర్మన్‌కు మాత్రమే ఉంటుంది. ఈ నేపథ్యంలో ఛైర్మన్‌కు తెలియకుండా జరిగే అవకాశం ఉండదని రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు, నిరుద్యోగులు చెబుతున్నారు. ఇంత జరిగినా కమిషన్ ఛైర్మన్ తన పదవి రాజీనామా చేయక పోవడంపై రాజకీయ పార్టీల నాయకులు అనుమానాలు వ్యక్తం చేస్తూ.. వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పేపర్ లీకేజ్‌తో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న సుమారు 30 నుంచి 40లక్షల మంది నిరుద్యోగులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. కష్టపడి చదివిన వారు పేపర్ లీకేజ్‌పై మరింత మండిపడుతున్నారు. ఎవరో చేసిన తప్పుకు తాము ఎందుకు బాధ్యులం కావాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రస్థాయిలో అత్యున్నత పరీక్ష గ్రూప్-1. గ్రూప్-1 ద్వారా ఆర్‌డీవో, డీఎస్‌సీ వంటి ఉన్నత ఉద్యోగాల భర్తీ ప్రక్రియ జరుగుతుంది. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడానికి తెలంగాణ స్టేటన పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఏర్పాటు చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం జూన్ 2, 2014లో ఏర్పాటు కాగా.. అనంతరం ఆగస్టు 8, 2014లో టీఎస్‌పీఎస్‌సీని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నంబర్ 43ను జారీ చేశారు. అనంతరం టీఎస్‌పీఎస్‌సీకి ఛైర్మన్‌తో పాటు 10 మంది సభ్యులు ఉంటారని అందుకు సంబంధించిన నియమ నిబంధనలను రూపొందించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్‌సీ)గా ఉండేది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత టీఎస్‌పీఎస్‌సీని ఏర్పాటు చేశారు. టీఎస్‌పీఎస్‌సీ ఏర్పాటు అనంతరం రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లోని ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను చేపడుతోంది. ప్రధానంగా గ్రూప్స్ ఉద్యోగాలను కేవలం టీఎస్‌పీఎస్‌సీ ద్వారా నిర్వహించను




న్నారు. అందులో భాగంగా మొదటి టీఎస్‌పీఎస్‌సీ కమిటీ గ్రూప్-2 పరీక్షతోపాటు ఇతర ఉద్యోగాల భర్తీని చేపట్టింది. తరువాత టీఎస్‌పీఎస్‌సీ ఛైర్మన్‌గా ఐఏఎస్ అధికారి డాక్టర్ బి జనార్ధన్‌రెడ్డి ఛైర్మన్‌గా ఎన్నిక అయిన తరువాత గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేశారు. గ్రూప్-1తోపాటు.. గ్రూప్-2, 3, 4 నోటిఫికేషన్లను కూడా జారీ చేశారు. గత ఏడాదిలో రాష్ట్రంలో సుమారు 80,039 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. అనంతరం ఆయా ఉద్యోగాల అనుమతికి రాష్ట్ర ఆర్థికశాఖ ఇప్పటి వరకు సుమారు 60వేలకుపైగా ఉద్యోగాల భర్తీకి అనుమతి ఇచ్చింది. అందులో భాగంగానే టీఎస్‌పీఎస్‌సీ గ్రూప్-1, 2, 3, 4 నోటఫికేషన్లను జారీ చేసింది. వాటితోపాటు వివిధ ప్రభుత్వ శాఖల్లోని ఖాళీ పోస్టుల భర్తీకి కూడా పలు నోటిఫికేషన్లను జారీ చేసింది. గత ఏడాది 26 నోటిఫికేషన్లను జారీ చేసినట్టు కమిషన్ ఛైర్మన్ డాక్టర్ బి జనార్ధన్‌రెడ్డి ప్రకటించారు. వాటిలో ఇప్పటికే 7 నోటిఫికేషన్లకు సంబంధించిన పరీక్షలను నిర్వహించారు. వాటిలో గ్రూప్-1, ఫుడ్‌సేఫ్టీ ఆఫీసర్, సీడీపీఓ, సూపర్‌వైజర్ గ్రేడ్-2, ఏఈఈ, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్, ఏఈ మొత్తం 7 పరీక్షలు పూర్తయ్యాయి. అయితే టౌన్‌ప్లానింగ్ పరీక్ష నిర్వ హణకు రెండు రోజుల ముందు ఆ ప్రశ్నాపత్రం లీకైనట్టు టీఎస్‌పీఎస్‌సీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో ప్రాథమికంగా దర్యాప్తు ప్రారం భించిన పోలీసులు కమిషన్ కార్యాలయంలో పనిచేసే ఇద్దరు ఉద్యో గులు ప్రశ్నాపత్రాల లీకేజీలో భాగస్వాములు అయినట్టు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. కమిషన్ కార్యదర్శి దగ్గర పనిచేసే అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్‌తోపాటు టెక్నికల్ ఎక్స్‌ఫర్ట్‌గా పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్‌రెడ్డి ఇద్దరు ప్రశ్నాపత్రాల లీకేజ్‌లో భాగస్వామ్యం అయినట్టు తేలింది. దీంతో పర్మినెంట్ ఉద్యోగి అయిన ప్రవీణ్‌ను టీఎస్‌పీఎస్‌సీ సస్పెండ్ చేయగా.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అయిన రాజశేఖర్‌రెడ్డిని ఉద్యోగంలో నుంచి టెర్మినేట్ చేస్తున్నట్టు ప్రకటించింది. ఆ తరువాత పోలీసులు విచారణను కొనసాగించారు. ప్రవీణ్, రాజశేఖర్‌ల విచారణ క్రమంలో వారు కేవలం టౌన్‌ప్లానింగ్ పరీక్షకు సం బంధించిన ప్రశ్నపత్రాలనే కాకుండా ఇంకా మరికొన్ని పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలను కూడా టీఎస్‌పీఎస్‌సీ కాన్ఫిడెన్షియల్ సిస్టమ్‌లోనుంచి దొంగిలించినట్టు తెలిసింది. దీంతో లీకేజీపై స్పందించిన ప్రభుత్వం మొత్తం వ్యవహారంపై సమగ్రంగా విచారణ జరిపించడం కోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్)ను ఏర్పాటు చేసింది. దీంతో సిట్ అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. సిట్ అధికారుల విచారనలో దిమ్మతిరిగే విషయాలను నిందితుల నుంచి రాబట్టారు. సిట్ అధికారుల విచారణలో ప్రవీణ్ వ్యవహారం మొత్తం బయటపడింది. తన స్నేహితురాలు రేణుక అభ్యర్థన మేరకు మిత్రుడు రాజశేఖర్‌తో కలసి ఏఈ ప్రశ్నాపత్రం తస్కరించి ఇచ్చానని పోలీసులకు చెప్పాడు. కమిషన్ కార్యాలయంలోని ఒక ఉద్యోగి యూజర్ ఐడి, పాస్‌వర్డ్ దొంగిలించి దాని ద్వారా ఫిబ్రవరిలో ప్రశ్నపత్రాలకు సంబంధించిన పోల్డర్‌ను 4 పెన్‌డ్రైవ్‌లలో కాఫీ చేసినట్టు పోలీసులకు చెప్పాడు. కానీ అక్టోబరులోనే మొత్తం ప్రశ్నపత్రాలను తస్కరించినట్టు సిట్ అధికారుల దర్యాప్తులో వెల్లడయింది. అక్టోబర్ 16న గ్రూప్-1 పరీక్ష జరిగింది. ఈ పరీక్షను నిందితుడు ప్రవీణ్ కూడా రాయడం.. అతనికి103 మార్కులు రావడంతో అనుమానాలు బలపడ్డాయి. ఈ అనుమానంతో సిట్ ఇంకా లోతుగా విచారణ చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ప్రవీణ్, రాజశేఖర్‌లు అక్టోబర్ నుంచే కమిషన్‌కు చెందిన కాన్ఫిడెన్షియల్ సిస్టమ్‌ను తమ అధీనంలోకి తెచ్చుకున్నట్టు తేలింది. పోలీసుల దర్యా ప్తును తప్పుదారి పట్టించడానికి పెన్‌డ్రైవ్ నాటకం ఆడినట్టు తేలింది. ఈ నేపథ్యంలో అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు జరిగిన 7 పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలను నిందితులు బయటకు తెచ్చి ఉంటారని సిట్ అధికారులు అనుమానిస్తున్నారు. అయితే ఇలా బయటికి తీసుకొచ్చిన ప్రశ్నాపత్రాల్లో ఏ ప్రశ్నపత్రాలను ఇతరులకు ఇచ్చారనేది లోతుగా దర్యాప్తు చేపట్టాల్సి ఉంటుంది. అందులో భాగంగా గ్రూప్-1కి సంబంధించి 100 కంటే ఎక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థులను సిట్ అధికారులు పిలిచి విచారించాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. ●

గ్రూప్-1 పరీక్ష కాకుండా మిగిలిన 6 పరీక్షలు రాసి ఎక్కువ మార్కులు వచ్చిన వారిలో ఎవరితోనైనా ప్రవీణ్ గానీ, రాజశేఖర్‌గానీ మాట్లాడారా? అనే కోణంలోనూ సిట్ అధికా రులు దర్యాప్తు జరుపుతున్నారు. ఎక్కువ మార్కులు వచ్చి.. ప్రవీణ్ నుంచి లేదా రాజశేఖర్ నుంచి ఫోన్లు వెళ్లిన వారిని సిట్ అధికారులు పిలిచి విచారణ జరిపించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ప్రవీణ్, రాజశేఖర్‌లకు సంబంధించిన ఫోన్ డాటాను గత అక్టోబర్ నుంచి వారి ఫోన్లకు సంబంధించిన ఇన్‌కమింగ్.. ఔట్‌గోయింగ్ కాల్స్‌పై ప్రధానంగా దృష్టి సారించి సిట్ అధికారులు విచారణను జరపనున్నారు. ఇప్పటికే ప్రాథమిక విచారణ అనంతరం టీఎస్‌పీఎస్‌సీ ఏఈ పరీక్షల కోసం జారీ చేసిన నోటిఫికేషన్ నంబర్ 16-2022 పరీక్షను రద్దు చేస్తున్నట్టు ఈ నెల 15న ప్రకటించింది. సిట్ ప్రాథమిక నివేదిక అనంతరం టీఎస్‌పీఎస్‌సీ నిర్వహించిన పరీక్షల్లో భాగంగా గతేడాది అక్టోబర్ 16న నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేసింది. దాంతోపాటు ఈ ఏడాది జనవరి 22న నిర్వహించిన ఏఈఈ పోస్టుల కోసం జారీ చేసిన నోటిపికేషన్ నంబర్ 12-2022ను అలాగే అకౌంట్స్ ఆఫీసర్ల నియామకం కోసం ఈ ఏడాది ఫిబ్రవరి 26న నిర్వహించిన నోటిఫికేషన్ నంబర్ 8-2022 ను రద్దు చేస్తున్నట్టు ప్రకటిం చింది. మొత్తంగా టీఎస్‌పీఎస్‌సీ నిర్వహించిన 7 పరీక్షల్లో 4 పరీక్షలను రద్దు చేసింది. అంటే ఈ 4 పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకైనట్టు కమిషన్ అంగీకరించినట్టుగా భావించాల్సి ఉంటుంది. ఇవి కాకుండా ఫుడ్‌సేఫ్టీ ఆఫీసర్, సీడీపీవో, సూపర్‌వైజర్ గ్రేడ్-2 పరీక్షలకు సంబంధించి ఇప్పటి వరకు టీఎస్‌పీఎస్‌సీ ఎటువంటి నిర్ణయం ప్రకటించలేదు. సిట్ అధికారుల పూర్తి స్థాయి దర్యాప్తు అనంతరం వీటిపై కమిషన్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# 'సంక్షేమ' రగడ

**ఎ.వి.వి ప్రసాద్**

కర్ణాటక

కర్ణాటక, మహారాష్ట్ర మధ్య సరిహద్దు తగాదాలు శ్రుతిమించి సాగుతున్నట్లు కనిపిస్తోంది. తమకు న్యాయం జరగడం లేదంటూ కర్ణాటకలో కలుస్తామని మహారాష్ట్రలోని కొన్ని జిల్లాల వారు అంటుండగా అదేమాట కర్ణాటకలోని కొన్ని జిల్లాల వారు కూడా అంటూ మహారాష్ట్రలో కలుస్తామని డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కర్ణాటకకు ఇది పెద్ద తలనొప్పిగా తయారవుతున్నదనే చెప్పాలి. మహారాష్ట్ర సరిహద్దు జిల్లాలైన షోలాపూర్, సంగ్లిలోని పలు తాలూకా పంచాయతులు, గ్రామ పంచాయతులలోని ప్రజలు తాము కర్ణాటకలో కలవాలని కోరుకుంటున్నారనీ, అందుకు తీర్మానాలు కూడా చేస్తున్నారనీ, తమకు మహారాష్ట్రలో తగిన న్యాయం జరగడం లేదనేది వారి ప్రధాన ఆరోపణ అనీకర్ణాటక ముఖ్యమంత్రి బొమ్మయ్ తాజాగా చేసిన ఓ ప్రకటన రెండు రాష్ట్రాల మధ్య మళ్లీ చిచ్చును రగిలిస్తోంది. దానికి ముందు, వెనుక కొన్ని కారణాలున్నాయి. బొమ్మయ్ ఈ ప్రకటన చేయడానికి రెండు వారాల ముందు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కూడా ఇటువంటిదే మరో ప్రకటన చేశారు. దక్షిణ కర్ణాటకలో ఉన్న 865 మరాఠీ మాట్లాడే గ్రామాల వారు తమను మహారాష్ట్రలో విలీనం చేయవలసిందిగా కోరుతున్నారనీ, పలువురు నేతల నుంచి కూడా తనకు విజ్ఞప్తులు అందాయనీ షిండే అనడం పెద్ద చర్చకే దారితీసింది. వారిద్దరు సరిహద్దుల గురించి ప్రస్తావించడం ఇదే మొదటిసారికాదు. రెండు రాష్ట్రాల మధ్య కొన్ని దశాబ్దాలుగా నలుగుతున్న ఈ సమస్యపై గతంలో ఎన్నోఘర్షణలు కూడా జరిగాయి. గతంలోని ముఖ్యమంత్రులు కూడా సందర్భం వచ్చినప్పుడల్లా ఇదే సమస్యను ప్రస్తావించేవారు. అయినా దానికి ఎలాంటి పరిష్కారం లభించకపోవడంతో అది రావణ కాష్ఠంలా రగులుతూనే ఉంటోంది. సరిహద్దు గ్రామాల ప్రజల మధ్య నీటి తగాదాలు చాలా కాలం నుంచే ఉన్నాయి. వాటికి తోడు సంక్షేమ పథకాలు కూడా ఇప్పుడు కొత్త సమస్యలు తెచ్చిపెడుతున్నట్లు కనిపిస్తోంది. మహారాష్ట్రను ఆనుకొని ఉన్న కర్ణాటకలోని గ్రామాలలో కూడా తమ కొత్త ఆరోగ్య బీమా పథకం అమలు చేయాలని షిండేప్రభుత్వం ఇటీవల తీసుకొన్న నిర్ణయం కూడా పొగలు, సెగలు రగిలిస్తోంది. సరిహద్దులలోని 865గ్రామాలప్రజల కోసం, 'మహాత్మాజ్యోతిబా పూలే జన ఆరోగ్య యోజన' పథకానికి మరో54కోట్లు కేటాయిస్తున్నట్లు షిండే ఆప్రకటనలో తెలిపారు. అంటే అదనంగా కేటాయించే ఈ 54కోట్లు ఆ 865గ్రామాల ప్రజల బీమా సౌకర్యానికి వినియోగిస్తారన్నమాట. ఒక రాష్ట్రం సరిహద్దు గ్రామాల ప్రజల కోసం, తన భూభాగంలోకి రాని ప్రజల కోసం అంత పెద్దమొత్తం కేటాయించడం కూడా ఆలోచించవలసిన విషయమే. 'మా ప్రాంతంలోని ప్రజలకు ఇన్సూరెన్స్ పథకాలు అమలు చేయ డానికి వారెవరు? అమిత్ షా సమక్షంలో గతంలో కుదిరిన ఒప్పందానికి విరుద్ధంగా షిండే వ్యవహరిస్తున్నారు. ఈ తగాదానుఅమిత్ షాకే నివేదిస్తా'నంటూ బొమ్మయ్ సవాల్ విసరడంతో ఇప్పుడు ఉభయ రాష్ట్రాల మధ్య ఇది కూడా చర్చనీయాంశంగా మారింది. 'ఆప్రాంతంలోని పలుతాలూకా, గ్రామపంచాయతులు చేసిన తీర్మానాలు ఉన్నాయి. తమను కర్ణాటకలో కలపలసిందిగా వారు ఆ తీర్మానాల్లో డిమాండ్ చేస్తున్నారు. ఈపరిస్థితిలో మహారాష్ట్ర ప్రభుత్వం కర్ణాటకలో వారి పథకాలు అమలు చేయడమేమిటి?అని బొమ్మయ్ ప్రశ్నిస్తున్నారు. ఈతగవు ఇలా ముదిరితే ఎన్నికలపై కూడా ప్రభావం చూపుతుంది. గత డిసెంబర్‌లో ఇద్దరు ముఖ్యమంత్రులతో సమావేశం ఏర్పాటుచేసి, వారిమధ్య రాజీకుదర్చడానికి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పెద్దప్రయత్నమేచేశారు. ఆ సమావేశంలో బొమ్మయ్, షిండే స్థూలంగా ఒక ఒప్పందానికి కూడా వచ్చారు. సరిహద్దు వివాదం ప్రస్తుతం సుప్రీంకోర్టు విచారణలో ఉన్నందున, ఆ న్యాయస్థానం తీర్పు వెలువరించేదాకా ఇద్దరు సిఎంలు రెచ్చగొట్టే ప్రకటనలేవీ చేసుకోరాదని అమిత్‌షా ఒప్పందం కుదిర్చారు. కానీ మహారాష్ట్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ పథకాన్ని కర్ణాటకలో కూడా అమలు చేయడానికి ప్రయత్నించడంతో రెండువైపుల నుంచి మళ్లీ సూటిపోటి ప్రకటనలు మొదలై వివాదాన్ని మరింతజటిలం చేస్తున్నాయి. కర్ణాటకలో బిజెపిప్రభుత్వం ఉండగా, మహారాష్ట్రలో బిజెపి మద్దతు ఇస్తున్న శివసేన చీలిక వర్గం ప్రభుత్వం అధికారంలో ఉంది. అంటే రెండు రాష్ట్రాలలోను ఉన్నది బిజెపి ప్రభుత్వమే. ఒకేపార్టీ ప్రభుత్వం రెండు రాష్ట్రాలలోఉన్నా ఇటువంటి జటిలసమస్యలకు పరిష్కారం లభించకపోవడమేఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. రెండు రాష్ట్రాలమధ్య సరిహద్దు వివాదం 1957నుంచి కొనసాగుతోంది. భాషాప్రయుక్త రాష్ట్రాల విభజన సందర్భంగా అనేక ఇతర రాష్ట్రాలమధ్య సరిహద్దు సమస్యలు తలెత్తినట్లే కర్ణాటక-మహారాష్ట్ర మధ్యకూడా మొదలయ్యాయి. అయితే రెండు రాష్ట్రాల మధ్య ఒకేపార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు సమస్య సద్దు మణిగినా, రెండు వేర్వేరు ప్రభుత్వాలు ఏర్పడినప్పుడు మళ్లీ తెరపైకి వస్తోంది. కానీ ప్రస్తుతం రెండు రాష్ట్రాల్లోను బిజెపి ప్రభుత్వమే ఉన్నా వివాదాలు ముదురుపాకానపడడం అందరికి ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. 1967నాటిమహాజన్ కమిషన్ నివేదిక ప్రకారం సరిహద్దు పంపకాలు జరిగినా, రెండురాష్ట్రాలు కూడా కొన్నిప్రాంతాల విషయంలో ఇంకా తగవులాడుకొంటూనే ఉన్నాయి. మిగిలిన అంశలు ఎలాఉన్నా, డిసెంబర్‌లో కుదిరిన ఒప్పందం ప్రకారం ఇద్దరు సిఎంలు నిగ్రహం పాటించి రెచ్చగొట్టే ప్రకటనలు చేయకుండా ఉండాలి. అలాగే మహారాష్ట్ర పథకం కర్ణాటకలో అమలు చేయడం కూడా సముచితం కాదనేచెప్పాలి. ఎన్నికలు వస్తున్న వేళ, బొమ్మయ్ కూడా ఇచ్చిపుచ్చుకొనే ధోరణితో మెలగడమేమంచిదనిపిస్తుంది. షిండేలో కొంచెం ఆవేశం పాలుఎక్కువ. అయినా ఆయన కూడా వాస్తవ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని వ్యవహరించాలి. ●



బొమ్మయ్

# బ్యాంకింగ్ సంక్షోభాన్ని గుర్తుచేసిన 'ఎస్వీబి'!

**గన్ని మోహన్**

అమెరికా

పెట్టుబడులు, నిధుల పంపిణీ, రుణదాతలుగా అమెరికాలోని అంతర్జాతీయ బ్యాంకులు ముందంజలో ఉంటాయన్న సంగతి తెలిసిందే. రానురాను ఈవారంలో ప్రముఖ బ్యాంకులుమూతపడటం ఆదేశంలోని బ్యాంకింగ్ రంగ సంక్షోభాన్ని గుర్తుచేస్తున్నాయి. అమెరికాలోని అతిపెద్ద బ్యాంకుల్లో ఒకటయిన సిలికాన్ వ్యాలీబ్యాంక్ ఈవారంలోనే మూతపడింది. మరో పెద్దబ్యాంకు సిగ్నేచర్‌బ్యాంకు కూడా ఆకస్మికంగా మూతపడింది. బ్యాంకింగ్ నియంత్రణసంస్థ రంగంలోకి దిగి బ్యాంకు కార్యకలాపాలను నిలిపివేయాలన్న ఆదేశాలతో ఇపుడు ఇన్వెస్టర్లు, బ్యాంకులో ఉన్న ఖాతాదారులు ఆందోళనకు లోనయ్యారు. వెంటవెంటనే తమతమ ఖాతాలనుంచి విత్‌డ్రాలు చేసుకునేందుకు తంటాలు పడ్డారు. ఇపుడు అదే కోవలోకి స్విట్జర్లాండ్ కేంద్రంగా అత్యంత పురాతనమైన ఇన్వెస్టర్‌బ్యాంకు కూడా మూతపడుతున్నట్లు ఆందోళన వెల్లువెత్తుతోంది. 50దేశాలకుపైగా ఈ బ్యాంకులు తమతమ సేవలను అందిస్తున్నాయి. జ్యూరిచ్ కేంద్రంగా ఉన్న క్రెడిట్‌స్యూసీ కూడా అదే దారిలోకి వస్తోందని బ్యాంకింగ్ రంగ నిపుణులు సందేహాలు వ్యక్తంచేస్తున్నారు. జ్యూరిచ్‌బ్యాంకు సంగతి పక్కనపెడితే అమెరికాలోని రెండు అతిపెద్ద బ్యాంకులు మూతపడటం చూస్తే బ్యాంకింగ్‌రంగం దివాలా అంచున కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. సిలికాన్‌వ్యాలీ బ్యాంకు అయితే శాంటాక్లారాలో సుమారు 40 ఏళ్ల క్రితం ప్రారంభమైంది. ఇపుడున్న లెక్కలప్రకారంచూస్తే ఈ బ్యాంకుకు 17లక్షలకోట్లమేర సంపద ఉన్నట్లు కూడా చెపుతున్నారు. అయినా కూడా తగినంత ఆదాయవనరులు లేకపోవడంతో రుణభారం పెరిగింది. అందువల్లనే ఎస్వీబి బ్యాంకును బ్యాంకింగ్ నియంత్రణ సంస్థ తన పరిధిలోకి తీసుకుంది. ఎక్కువగా టెక్నాలజీ, స్టార్టప్‌లకు రుణాలిచ్చింది. రికవరీలుకష్టం కావడంతో బ్యాంకు నష్టాలుపెరిగాయి. భవిష్యత్తులో మరింతగా కొనసాగవచ్చన్న బ్యాంకు ప్రకటనతోనే బ్యాంకుషేర్లు 60శాతానికిపైగా పడిపోవడంతో ఇన్వెస్టర్లు, ఖాతాదారులను కలవరపరిచింది. 16వ అతిపెద్ద బ్యాంకుగా నిలిచిన ఎస్వీబికి 2.25 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లింది. అమెరికా బాండ్స్ విక్రయం వల్ల వచ్చిననష్టాలను పూడ్చడానికి షేర్లను విక్రయిస్తామని చెప్పినా కస్టమర్లల్లో భయాలు తగ్గలేదు. ఎనిమిదివేల మందికిపైగా ఉద్యోగులున్న ఈ బ్యాంకు దశాబ్దకాలంలోనే భారీగా వృద్ధిచెందింది. అదేస్థాయిలో ఇపుడు పతనమైంది. స్టార్టప్‌లకు ఎక్కువ రుణపరపతిని అందచేసిన ఎస్వీబి తిరిగి రాబట్టుకోవడంలో విఫలమైంది. వడ్డీరేట్లు కూడా వేగంగాపెరుగుతుండటంతో బాండ్ మార్కెట్లపై ప్రతికూల ప్రభావాలుపడుతున్నాయి. అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు ద్రవ్యోల్బణం కట్టడి కోసం వడ్డీరేట్లనుపెంచాయి. రేట్లు పెరిగినవెంటనే బాండ్ల పోర్టుఫోలియో విలువలు తగ్గిపోయాయి. అందువల్లనే ఇపుడు ఎస్వీబి కూడా తన షేర్లను తనఖాపెట్టడం లేదా విక్రయించి అయినా సరే ఖాతాదారులకు సర్దుబాటు చేస్తామని ప్రకటించింది. బ్యాంకుకు వచ్చిన డిపాజిట్లతో పెట్టుబడులు పెట్టడం, తిరిగి ఆపెట్టుబడులు నష్టాలను తీసుకురావడంవల్లనే బ్యాంకు దివాలా తీసిందన్నది నిర్వివాదాంశం. వాస్తవానికి అమెరికాలో లేమాన్‌బ్రదర్స్ సంక్షోభం తర్వాత బ్యాంకింగ్‌రంగపరంగా అతిపెద్ద సంక్షోభం అనే చెప్పాలి. 2008 ఆర్థికసంక్షోభంతర్వాత అమెరికాలో దివాలాతీసిన అతిపెద్ద బ్యాంకు ఎస్వీబి అనిచెప్పాలి. వెంచర్‌క్యాపిటల్ సంస్థలకు బ్యాంకింగ్ సేవలు విస్తృతంగా అందించింది. 1550 మందికంటే ఎక్కువమంది ముఖ్య ఖాతాదారులున్నారు. నష్టాలకు మూలకారణంగా ఎస్వీబీ ఇతర బ్యాంకుల తరహాలోనే అమెరికా ట్రెజరీ బాండ్లలోపెట్టుబడులు పెట్టింది. వడ్డీరేట్లు తక్కువగా ఉన్నంతకాలం లాభాలే వచ్చాయి. ద్రవ్యోల్బణం మాటున వడ్డీరేట్లుపెరగడంతో బ్యాంకు ఇపుడు కష్టాల్లోపడింది. బాండ్ల విక్రయం వల్ల వచ్చిన నష్టాలను పూడ్చేందుకు బ్యాంకు షేర్లను విక్రయించాలని నిర్ణయించింది. దీనితో కస్టమర్లు, ఇన్వెస్టర్లు భయాందోళనలకు గురయ్యారు. వడ్డీరేట్లు పెరగడంతో స్టార్టప్‌లకు ప్రైవేటురంగం రుణసాయం అందడంకష్టం అయింది. కస్టమర్లు బ్యాంకునుంచి సొమ్ములు వాపస్ తీసుకున్నారు. దీనితో బ్యాంకు మరిన్ని కష్టాలు ఎదుర్కొనడం మొదలైంది. షేర్లు అమ్మితీర్చేద్దామనుకున్నా ఈ అమ్మకంలో 1.8 బిలియన్ డాలర్లు నష్టం వచ్చిందని బ్యాంకు స్వయంగాప్రకటించింది. ఈనెల మొదటి వారాంతానికే బ్యాంకు నిల్వలు నెగిటివ్‌స్థాయికి చేరాయి. అమెరికాలోని వెంచర్ క్యాపిటలిస్టులు ఆందోళన చెందడంవల్లనే బ్యాంకుకు ఈపరిస్థితి వచ్చిందని చివరికి మూతపడిందని బ్యాంకింగ్ రంగ నిపుణులు పేర్కొంటున్నారు. ఇపుడు ఇదే తరహాలో సిగ్నేచర్ బ్యాంకు సైతంమూతపడింది. ఇదికూడా అమెరికాలోని అతిపెద్ద బ్యాంకుల్లో ఒకటి అనిచెప్పాలి. అంచనాలకు మించి రుణాలివ్వడం, వివిధరంగాల్లో డిపాజిట్లను పెట్టుబడులుగా తరలించడం వంటివాటితో ఈబ్యాంకులు అనుకోని నష్టాలు ఎదుర్కొంటున్నాయి. భారత్‌లోని సుమారు 25 స్టార్టప్‌లకు ఎస్వీబి లాంటి బ్యాంకులు రుణాలు అందించాయి. ఇక్కడ ఖాతాలు తెరవడం, డిపాజిట్లు చేయడం వంటివికూడా కొంతజరిగిందని అంచనా. భారత్ స్టార్టప్‌లకు జపాన్, సింగపూర్, అమెరికాల నుంచి నిధులు వస్తాయి. పెట్టుబడి ఖాతా ఎస్వీబిలోఉంటే స్టార్టప్‌ఖాతా కూడా అక్కడే ఉండటం వల్ల సులువుగా నిధులు సేకరించే మిషతో అక్కడ ఖాతాలు తెరిచాయి. కేవలం పాస్‌పోర్టుసాయంతో ఆ బ్యాంకులో ఖాతాలు తెరిచే సౌలభ్యంఉంది. ఈస్టార్టప్‌లన్ని ఎస్వీబి పరిస్థితితో ఇపుడు అయోమయంలో పడ్డాయి. ఈ నష్టాలనుంచి కోలుకోడానికి అటు బ్యాంకులకు ఇటు కస్టమర్లకు కొన్నేళ్లు పట్టవచ్చు. పైగా షేర్ల అమ్మకంతో నష్టాలు పూడ్చుకోవచ్చని భావించినా తగినంతగా గిట్టుబాటు కాకపోవడంతో అమెరికాలోని అతిపెద్ద బ్యాంకులు ఇపుడు సంక్షోభం అంచున కొట్టుమిట్టాడుతున్నాయని నిస్సందేహంగా చెప్పవచ్చు. ●




ఎస్వీబి

# రైతుల ఆశలు నెరవేర్చని ఎపి వ్యవసాయ బడ్జెట్

**బొల్లిముంత సాంబశివరావు**

వైసీపీ ప్రభుత్వం 2023-24 వార్షిక రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థిక శాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ శాసనసభలో ఆమోదం కోసం ప్రవేశపెట్టారు. మొత్తం బడ్జెట్ అంచనా 2,79,279 కోట్లు కాగా రెవెన్యూ వ్యయం 2,28,540 కోట్లు. మూలధనం 31,061 కోట్లు. రెవెన్యూలోటు 22,316 కోట్లు, ద్రవ్యలోటు 54,587 కోట్లు. పూర్తిబడ్జెట్ అమలు జరగాలంటే 50 కోట్లకుపైగా కొత్త అప్పులు చేయాలి. బడ్జెట్‌ని ప్రవేశపెడుతూ సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు ఆర్థికమంత్రి ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రధాన అంగాలు వ్యవసాయ, పారిశ్రామిక రంగం. ప్రజల ఆర్థికాభివృద్ధి వీటిపై ఆధారపడిఉంది. ఈ రంగాలను రాష్ట్ర బడ్జెట్ చిన్నచూపు చూసింది. సంక్షేమ పథకాల చుట్టూ బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. బడ్జెట్‌లో వ్యవసాయం, దాని అనుబంధరంగాలకు 41,436.29 కోట్లు కేటాయించారు. ఇది గత బడ్జెట్ కేటాయింపు కన్నా 1,616.49 కోట్లు తక్కువ. ఇందులో కూడా వ్యవసాయానికి 11,384.48 కోట్లు మాత్రమే కేటాయించారు. దీన్ని గమనిస్తే సేద్యానికన్నా, సేద్యేతర కోళ్లఫారాలకు, శీతల గిడ్డంగులకు, ట్రాక్టర్ల కొనుగోళ్లకు బడ్జెట్ కేటాయింపులు ఎక్కువ. సంపన్న వర్గాలు ఈ బడ్జెట్ ద్వారా ప్రయోజనం పొందుతారు. వ్యవసాయానికి తక్కువ కేటాయించి, వ్యవసాయరంగం అత్యధిక ప్రాధాన్యత కలదని, ఆ రంగాన్ని వై.యస్ఆర్ రైతుభరోసా, పిఎం కిసాన్ పథకం, వైఎస్ఆర్ పంటల బీమా పథకం, సున్నా వడ్డీకే పంట రుణాలు, ఇన్‌ఫుడ్ సబ్సిడీ, ధరల స్థిరీకరణ నిధి, రైతు భరోసా కేంద్రాల ద్వారా తక్కువ ధరలకు నాణ్యమైన ఎరువులు, రైతుల నుంచి పంటల కొనుగోళ్లు మొదలైన పథకాలతో ఆదుకుంటున్నామని, ఇది రైతాంగ ప్రభుత్వమని వ్యవసాయ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి చాలా గొప్పలు చెప్పారు. వైయస్ఆర్ రైతు భరోసా, సిఎం కిసాన్ పథకం ద్వారా మూడు దఫాలుగా 13,500 రూపాయలు ముందస్తు పంట పెట్టుబడి కోసం రైతుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్నాయి. ఈ సహాయం ద్వారా రైతాంగాన్ని ఉద్ధరిస్తున్నట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రచారం చేసుకుంటున్నాయి. ప్రతి సంవత్సరం ఎరువులు, విత్తనాల పురుగు మందులు, డీజిల్ ధరల పెరుగుదల గమనిస్తేపంట ముందస్తు పెట్టుబడి వలన రైతాంగానికి చేకూరిన ప్రయోజనం ఏమీలేదు. ఒక్క ఎరువులపైనే గత సంవత్సరంలో 50 కేజీల ఎరువుల బస్తాపై ఎనిమిది వందల రూపాయల వరకు ధర పెరిగింది. పంట ముందస్తు పెట్టుబడి ఒకేసారి ఇవ్వకపోవడం కూడా రైతాంగానికి ఎటువంటి ప్రయోజనం లేకుండా పోతున్నది. ఇంత గొప్పగా చెప్పుకుంటున్న ఈ పథకానికి కేటాయింపులు పెంచకపోవడం, రాష్ట్రం ఇచ్చే మొత్తాన్ని 3,900 నుంచి 4020 కోట్లకు నామమాత్రంగా పెంచడం, రైతుల ఎడల వైసీపీ ప్రభుత్వ కపట ప్రేమకు అద్దం పడుతున్నది. రైతాంగం పండించే పంటలకు న్యాయమైన ధరలుకల్పించి, వాటి కొనుగోలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహిస్తే, అది రైతాంగానికి ప్రయోజనంగా ఉంటుంది. రైతాంగం కోరుకునేది కూడా అదే. వైసీపీ ప్రభుత్వానికి రైతాంగం ఎడల ప్రేమ ఉంటే కేంద్రప్రభుత్వం ప్రకటించే మద్దతు ధరకు అదనంగా ప్రోత్సాహక ధరను ప్రకటించాలి. చాలా రాష్ట్రాలు ఆ పని చేస్తున్నాయి. అలాంటి చర్య తీసుకోకుండా రైతు భరోసా పథకం పేరుతో రైతాంగాన్ని ఉద్ధరిస్తున్నట్లు చేస్తుంది. బహిరంగ మార్కెట్‌లో ధరలు పడిపోకుండా చూసేందుకు ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసినట్లు వైసీపీప్రభుత్వం ప్రకటించింది. అందుకు మూడువేల కోట్లను కేటాయించింది. దాని ద్వారా పంటలకు కనీస ధరలు లభించేలా చేస్తామని ప్రకటించింది. గత రెండేళ్లలో బహిరంగ మార్కెట్లో ధాన్యం, మొక్కజొన్న పంటలకు కనీస మద్దతు ధర లభించక రైతాంగం అతి తక్కువ ధరకే వ్యాపారు లకు అమ్ముకోవాల్సి వచ్చింది. అలాంటి పరిస్థితుల్లో ధరల స్థిరీకరణ నిధిలో రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైంది. ధరల స్థిరీకరణ అలంకారప్రాయంగా మిగిలింది. ఈ బడ్జెట్‌లో కూడా పథకానికి నిధిని



ఏమాత్రం పెంచకుండా మూడువేల కోట్లను ప్రతిపాదించారు. ఈ మొత్తం ఏ మాత్రం రైతుల ప్రయో జనాలు కాపాడలేవు. ఈ మేరకు కూడా అమలు చేస్తుందనే నమ్మకం లేదు. ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు విపత్తుల నిధిని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. ఇందు కోసం గత సంవత్సరం 200 కోట్లు కేటాయిం చింది. ఈ సంవత్సరం ఏమాత్రం పెంచకుండా అంతే మొత్తాన్ని బడ్జెట్‌లో ప్రతిపాదించింది. ప్రతి సంవత్సరం అతివృష్టి, అనావృష్టి, చీడపీడల వలన రైతులు వేలాది కోట్ల రూపాయలు నష్టపోతున్నారు. అందుకు అనుగుణంగా రైతులకు పరిహారం అందటం లేదు. నష్టాన్ని లెక్కించే విధానమే లోపభూయిష్టంగా ఉంది. దాని ఫలితంగా రైతులకు నామమాత్రపు పరిహారం పొందుతున్నారు. ఇది కూడా చాలా మంది రైతులకు అందటం లేదు. వైయస్ఆర్ ఫసల్ పంటల బీమా ద్వారా నష్టపోయిన రైతులు పరిహారం పొందే విధంగా బీమా కంపెనీలకు రాష్ట్ర ప్రభుత్వమే బీమా ప్రీమియం మొత్తం చెల్లిస్తామని చెప్పింది. అందుకోసం ఈ బడ్జెట్‌లో 1600 కోట్లు ప్రతిపాదించింది. గత వార్షిక బడ్జెట్ కన్నా 2,802.04 కోట్లు తక్కువ. దీన్ని గమనిస్తే ప్రీమియం చెల్లింపును తగ్గించుకుని రైతులపై భారం మోపనున్నదని అర్థమవుతున్నది. మోడీ ప్రభుత్వం కూడా ప్రీమియం కేటాయింపు మొత్తాన్ని తగ్గించి రైతులపైనే భారం వేసేందుకు సిద్ధమైంది. కేంద్రం బాటలోనే రాష్ట్ర ప్రభుత్వం నడుస్తున్నది. అసలు పంటల బీమా పథకం రైతుల ప్రయోజనాల పేరుతో దేశ, విదేశీ బీమా కంపెనీల లాభాల కోసం, రైతులకు, బ్యాంకులు ఇచ్చే రుణాలకు గ్యారంటీ కోసం ప్రవేశపెట్టిందే. ప్రస్తుత బడ్జెట్‌లో వ్యవసాయ యాంత్రీకరణ కోసం 1,212 కోట్లు కేటాయించింది. ఇది రైతాంగ ప్రయోజనాల కోసం కాదు. బడా వ్యాపారస్తుల యంత్రాల మార్కెట్ల కోసం కేటాయింపు మాత్రమే. రాష్ట్రంలో అవసరానికి మించి వ్యవసాయ యాంత్రీకరణ ఉపాధికి ప్రమాదంగా మారి గ్రామీణ పేదరికాన్ని పెంచుతుంది. రైతాంగానికి ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు సంస్థాగత రుణాలు చాలా తక్కువగా అందుతున్నాయి. 27 శాతం మించి రైతులకు రుణాలు ఇవ్వ లేదు. సున్న వడ్డీ రుణాలు ఆర్భాట ప్రచారమే తప్ప ఆచరణలో అందుతున్నది కొద్దిమంది రైతులకే. అందుకు కేటాయించినదే నిదర్శనం. బ్యాంకులు ఇచ్చే రుణాల్లో భూస్వాములు, సంపన్న వర్గాలే అత్యధికంగా పొందుతున్నారు. అత్యధిక మంది రైతులు వడ్డీల వ్యాపారులనే ఆశ్రయిస్తున్నారు. ఎంతో ప్రాధాన్యత గల నీటిపారుదల రంగానికి బడ్జెట్‌లో ప్రతిపాదించింది 11,085 కోట్లు కాగా, గత కేటాయింపు కన్నా 200 కోట్లు తక్కువ. నీటి పారుదల రంగానికి వైసీపీ ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యత ఇదేనా! ఈ మొత్తంతో పూర్తి కావాల్సిన మరమ్మతులు చేయాల్సిన పోలవరం, గోదావరి డెల్టా, పులిచింతల, తెలుగుగంగ, గాలేరు-నగరి, కండలేరు, వంశధార ఫేజ్-2, హంద్రీనీవా, కండలేరు ఎత్తిపోతల పథకం, తోటపల్లి మొదలైన ప్రాజెక్టులు ఎలా పూర్తి అవుతాయి. గ్రామీణ ఉపాధి పథకం ద్వారా రాష్ట్రంలో 40 రోజులకు మించి పనులు లభించడం లేదు. కూలీలకు నెలల తరబడి కూలీ డబ్బులు అందటం లేదు. కేంద్రం ఇచ్చే డబ్బులు కూడా ఇతర పథకాలకు మళ్లిస్తున్నారు. పనుల కల్పనలో, వేతన చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. కులాల పేరుతో ఏర్పాటు చేసిన కార్పొరేషన్లు ఆ కులాల్లో ఉన్న పేదల ప్రయోజనాల కన్నా వాటి ద్వారా తనకు అనుకూలమైన వారిని పదవుల్లో నియమించి రాజకీయ ప్రయోజనం పొందేందుకే కులాల పేరుతో పేదలను విడదీయటమే. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన మొత్తాన్ని ఏ ప్రభుత్వం పూర్తిగా ఎప్పుడూ వారి కోసం ఖర్చు చేయలేదు. వారి నిధులు దారి మళ్లించబడుతూనే ఉన్నాయి. ప్రభుత్వ పారిశ్రామిక విధానం రాష్ట్ర ప్రయోజనాలకు అనుకూలమైనది కాదు. వ్యవసాయ ఆధారిత ప్రజల అవసరాలను తీర్చే పరిశ్రమల ఏర్పాటు కాకుండా బడా పెట్టుబడిదారుల ప్రయోజనాలకు అనుగుణమైన పరిశ్రమలు ఏర్పాటు చుట్టూ వైసీపీ ప్రభుత్వం తిరుగుతున్నది. వైజాగ్‌లో ఏర్పాటు చేసిన పరిశ్రమల, పెట్టుబడుల సదస్సు అందులో భాగమే. పరిశ్రమల పేరుతో భూములు, నీరు, ఖనిజ సంపదను బడా పెట్టుబడిదారులకు కట్టబెట్టడమే. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2023-24 బడ్జెట్ రైతాంగ వ్యతిరేక, ప్రజావ్యతిరేకమైంది. ●

# విజయవాడ వార్త



## గణితశాస్త్రంపై విస్తృత సదస్సులు జరగాలి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం , మార్చి 18, ప్రభాతవార్త :**
ప్రాచీనకాలం నుండి నేటి నిత్యజీవితం వరకు గణితశాస్త్రం మానవ జీవితంలో ఓ భాగంగా మారిందని విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి తెలిపారు.గత రెండు రోజులుగా జరుగుతున్న గణితశాస్త్ర జాతీయ సదస్సులో చివరి రెండవరోజు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొనా న్రు.గణిత శాస్త్రంపై గణితశాస్త్ర ఆవశ్యకతపై మరిన్ని సదస్సులు జరగాలని పేర్కొన్నారు.దేశం నలుమూలల నుండి విశ్వవిద్యాలయాల్లోని గణితశాస్త్ర ఆచార్యులు గౌరవాతిథులుగా పాల్గొన్నారు.సదస్సుకు డైరెక్టర్‌గా ఆచార్య సత్యనారాయణ అధ్యక్షత వహించారు.ప్రిన్సిపాల్ ఆచార్య కె.గంగాధర్,గణితశాస్త్ర ఆచార్యులు శ్రీనివాసరావు,అమరేంద్ర బాబు,శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 2024లో తెదేపా అధికారం ఖాయం

### గుంటూరు 'తూర్పు' ఇన్‌చార్జి నశీర్ ధీమా

**గుంటూరు, మార్చి 18, ప్రభాతవార్త ప్రతినిధి:**
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెదేపా ఘన విజయంసాధించిన సందర్భంగా సిటీలోని బస్టాండ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం సర్కిల్ వద్ద గుంటూరు తూర్పు తెదేపా ఇన్‌చార్జి నశీర్ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈసందర్భంగా నశీర్ మాట్లాడుతూ, 2024 సార్వత్రిక ఎన్నికలకు సెమీఫైనల్‌గా భావించిన ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏపి ప్రజలు ఇచ్చిన తీర్పు జగన్ ప్రభుత్వానికి చెంప పెట్టు వంటిదని అన్నారు. అదేవిధంగా వైనాట్ 175 అన్న జగన్‌కు వై 175 అనే విధంగా ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు.. రాబోయేరోజుల్లో


శనివారం సాయంత్రం గుంటూరులో తెదేపా విజయోత్సవంలో మహమ్మద్ నశీర్, తెదేపా నేతలు

ఇటువంటి ఫలితాలు పునరావృతమై తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తుందని , ఏపి ప్రజలు కలగన్న రాజధాని అమరావతి, పోలవరం పూర్తిచేసి ప్రజల కష్టాలను తీరుస్తామని ధీమా వ్యక్తం చేశారు.. ఈసందర్భంగా కార్యకర్తలు బాణసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దాసరి రాజామాస్టరు. చిట్టిబాబు, కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, పోతురాజు సమత, గోళ్ల ప్రభాకర్, జాదా, వేమలకొండ శ్రీనివాస్, గుడిపల్లి వాణి, కిరణ్, దయారత్నం తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర,రాష్ట్ర బడ్జెట్‌పై ఎకనామిక్స్ విభాగంలో సమగ్ర విశ్లేషణ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 18, ప్రభాతవార్త : వర్సిటీ అర్థశాస్త్ర విభాగంలో 2023-24ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై విద్యార్థులు,పరిశోధకులకు సమగ్ర విశ్లేషణ కార్యక్రమం శనివారం జరిగింది.వర్సిటీ కళాశాల అభివృద్ధి మండలి డీన్,ఎకనామిక్స్ విభాగాధిపతి ఆచార్య కడిమి



మధుబాబు మాట్లాడుతూ...రాష్ట్ర బడ్జెట్‌లో అన్ని రంగాలకు సముచిత స్థానం కల్పించి పెద్దఎత్తున కేటాయింపులు జరిగాయని తెలిపారు.వ్యవసాయ రంగానికి రూ.11,589 కోట్లు, అనుబంధ శాఖలు పశుసంవర్ధకశాఖకు రూ.1,787కోట్లు,నీటి పారుదల శాఖకు రూ.11,908కోట్లు కేటాయించి ప్రాథమిక రంగమైన వ్యవసాయ రంగానికి అధికప్రాధాన్యతనిస్తూ రైతు సంక్షేమానికి పెద్దపీట వేశారని చెప్పారు.వ్యవసాయ మండలిని ఏర్పాటుచేసి సన్నకారు రైతులకు సబ్సిడీలపై పనిముట్లు పంపిణీ,రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువుల సరఫరా,డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం వంటి వ్యవసాయదారులకు అనుకూలమైన ప్రోత్సాహకరమైన కేటాయింపులు జరగడం హర్షించదగ్గ విషయమన్నారు.విద్య పునాది వేసే ప్రాథమిక పాఠశాలలో స్మార్ట్ టివి గదులు ఏర్పాటుచేసి,డిజిటల్ కంటెంట్‌ను ఉపయోగించే నూతన విద్యావిధానాన్ని ప్రవేశపెట్టడం సంతోషదాయకమన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో సప్తరుషి ఏడు ప్రధాన అంశాలకు బడ్జెట్ కేటాయింపులు జరిగాయని తెలిపారు.సేంద్రీయ వ్యవసాయానికి ప్రోత్సాహం కల్పిస్తూ 10వేల బయో ఇన్‌పుట్ రిసోర్స్ సెంటర్స్‌ను ప్రారంభించడానికి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.సార్వజనీన సాధికార సమగ్ర ప్రణాళిక బడ్జెట్‌గా కేంద్రప్రభుత్వం,సమగ్రాభివృద్ధే లక్ష్యంగా జనరంజక బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు ఆయన వివరించారు.అనంతరం విద్యార్థులు,పరిశోధకులు అడిగిన ప్రశ్నలను నివృత్తి చేశారు.కార్యక్రమంలో వర్సిటీ ఎకనామిక్స్ విభాగ అధ్యాపకులు డాక్టర్ కె.మహేంద్రకుమార్,డాక్టర్ ఏ.బాలకృష్ణ,డాక్టర్ నంబూరు బాబు,డాక్టర్ పందిటి శ్యాంసన్,డాక్టర్ కర్రి కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



## యువకునిపై దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

యడ్లపాడు, మార్చి 18, ప్రభాతవార్త :
మండల పరిధిలోని బోయపాలెం గ్రామానికి చెందిన రవీంద్రనాయక్ పై దాడికి పాల్పడిన వంకదారి శ్రీనుబాబు, కామినేని సింగయ్య, వంకదారి మల్లయ్య అను వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మరియు దాడి, అత్యాయత్నం, దుమ్మీ వంటి వాటికి పాల్పడినందుకు ఫిర్యాదు దారుడు ఇచ్చిన దానికి అనుగుణంగా కేసు నమోదు చేయటం జరిగిందన్నారు. కేసు విచారణను నర్సరావుపేట డిఎస్పీ విజయభాస్కర్ అధ్యక్షతన నిర్వహించనున్నారని తెలిపారు.

### మండలంలో గాలివానా భీభత్సం...

## భారీగా ఆస్థి నష్టం

**నకరికల్లు, మార్చి 18 ప్రభాతవార్త :**
మండలంలో శనివారం కురిసిన వర్షం, ఈదురు గాలులు భీభత్సం సృష్టించాయి. గాలివానాకుభారీగా ఆస్థి నష్టం జరిగింది. ప్రజలు భయందోళనాలకు గురి అయ్యారు. చెట్లు నేల



నకరికల్లు మండలంలో గాలివానాకు కారుపై విరిగిపడిన చెట్టు, గాలి వేగానికి బోల్తా కొట్టిన కంటైనర్

కొరిగాయి, ఇంటి పై కప్పులు గాలికి ఎగిరిపోయాయి.అద్దంకి-నార్కెట్‌పల్లి హైవే పై కంటైనర్ గాలి వేగానికి బోల్తా పడింది. కొన్ని కోళ్ల ఫారాలు రేకుల షెడ్లు నేల మట్టం అయిపోయాయి.భారీ వృక్షలు పడిపోవటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పాడింది. ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. అనేక ఇళ్లు దెబ్బతిన్నాయి.

## 1800 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు

### : సిపి క్రాంతి రాణా టాటా

**విజయవాడ క్రైం,మార్చి 18,ప్రభాతవార్త** నేడు జరగనున్న ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా తిరువూరు పరిసర ప్రాంతాల్లో 1800 మంది పోలీసు అధికారులు,సిబ్బందితో పటిష్టమైన బందోబస్‌ను ఏర్పాటు చేసినట్లు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు. శనివారం ఆయన నేడు సిఎం తిరువూరు రాక సందర్భంగా పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. తిరువూరు గ్రామం లోని హెలిపాడ్ ప్రదేశం,ముఖ్య కూడళ్ళ వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి, భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ బందోబస్తు



విధులు నిర్వహించాలని,ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా,విధుల్లో అలసత్వం వహించకుండా అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడా ట్రాఫిక్‌కు అంతరాయం కల్గకుండా ఉండే విధంగా చూడాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. లా అండ్ ఆర్డర్,ట్రాఫిక్ పోలీసులు,అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌సి,ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ తలశిల రఘురాం,రూరల్ డిసిపి డి.మేరీ ప్రశాంతి,సిఎస్‌డబ్ల్యూ డిసిపి ఎబిటియస్ ఉదయరాణి,ట్రాఫిక్ డిసిపి కె.శ్రీనివాసరావు,ఎస్‌బి ఏడిసిపి సిహెచ్ లక్ష్మీపతి,ఏసిపిలు,స్థానిక ఎంఎల్‌ఏ రక్షణనిధి,సిఐలు,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఒత్తిడిలేని విద్య చిన్నారులకు అందాలి

### -ఎమ్మెల్సీ లక్ష్మణరావు

**గుంటూరు విద్య, మార్చి 18, ప్రభాతవార్త :** పోటీ ప్రపంచంలో విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని వారికి ఒత్తిడిలేని విద్యను అందించాలని ఎమ్మెల్సీ లక్ష్మణరావు అన్నారు.గుంటూరు నగరంలోని విజ్ఞానమందిరంలో హిడెన్ స్టార్స్ పాఠశాల 7వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథులుగా ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు హాజరుకాగా ప్రముఖ వైద్యులు డాక్టర్ జ్యోతి పాఠశాల డైరెక్టర్ శ్యామల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.




వేడుకలు 2022-23విద్యా సంవత్సరానికి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథులు ప్రశంసా పత్రాలు అందజేశారు.ముఖ్యఅతిథి ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ చిన్నారులకు ఒత్తిడిలేని విద్య అందించాలని,వారు ఆడుతూ పాడుతూ చదివే రోజులు మళ్ళీ రావాలని ఆకాంక్షించారు.చిన్నారుల అభిరుచి ఆకాంక్షలను తల్లిదండ్రులు గుర్తించాలి,చిన్నారులు ఎంచుకున్న మార్గంవైపు తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.కార్యక్రమంలో అకడమిక్ ఫెసిలిటేటర్ హేమలత సుబ్రహ్మణ్యం విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నాగమానసాదేవికి పంచలోహ నాగసింహాసనం బహూకరణ

**విజయవాడ(గవర్నర్‌పేట),మార్చి 18,ప్రభాతవార్త**
లెనిన్ సెంటర్ లోని శ్రీ షిర్డి నాగసాయిబాబా-నాగ మానసాదేవి అమ్మవారి మందిరానికి కనకమేడల భరత్‌భూషణ్ దంపతులు పంచలోహాలతో కూడిన నాగ సింహాసనాన్ని మందిర వ్యవస్థాపకులు సుధాస్వామి అధ్వర్యంలో శనివారం బహూకరించారు.తొలుత నాగ సింహాసనాన్ని అలంకరించి, పూజలు చేసి ఆలయానికి సమర్పించారు.ఈ సందర్భంగా మందిర వ్యవస్థాపకులు సుధాస్వామి మాట్లాడుతూ గతంలో కూడ నాగమానసాదేవి ఆలయానికి భరత్‌భూషణ్-శివపార్వతి దంపతులు అమ్మవారి వెండి విగ్రహాన్ని బహూకరించారని, విగ్రహాసనం కోసం పంచలోహాలతో కూడిన సింహాసనాన్ని అందించడం అభినందనీయమన్నారు. ఉగాది సందర్భంగా అమ్మవారి వెండి విగ్రహాన్ని ఆసనంపై ఉంచి పూజాదికాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో కనకమేడల రాజశేఖర్,అఖిల తదితరులు పాల్గొన్నారు.



## అథ్లెట్ అనూషకు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ చుక్కపల్లి ఆర్థికసాయం

**గుంటూరు స్పోర్ట్స్, మార్చి 18, ప్రభాతవార్త :**
ఇటీవల చెన్నైలో జరిగిన ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ అథ్లెటిక్ పోటీల్లో కృష్ణా యూనివర్సిటీ నుంచి ఎం.అనూష త్రిపుల్ జంప్‌లో బంగారుపతకాన్ని,లాంగ్ జంప్‌లో రజితపతకం సాధించింది.రాబోకే అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనడానికి కావలసిన క్రీడా పరికరాల్లో భాగంగా స్పైక్స్ కొనుగోలు నిమిత్తం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అమరావతి డైరెక్టర్ చుక్కపల్లి రాకేష్ రూ.18వేలు ఆర్థికసాయం అందజేశారు.రాబోయే పోటీల్లో అనూషకు తమ సంస్థ తరుపున చేయూత నందిస్తున్నానన్నారు.తమ సంస్థ అథ్లెటిక్ క్రీడాకారులకు సహాయం అందజేసేందుకు ముందుంటుందన్నారు.గతంలో కూడా జావలిన్ క్రీడాకారుడికి కూడా స్పాన్సర్ చేసినట్లు తెలిపారు.మరలా అనూషకు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ తరుపున స్పోర్ట్స్ కిట్ అందచేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు.కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఉషారాణి,డైరెక్టర్ ప్రియాంక,అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ జిల్లా కార్యదర్శి జి.వి.ఎస్.ప్రసాద్,అథ్లెటిక్ కోచ్,మాజీ అంతర్జాతీయ అథ్లెట్ కృష్ణమోహన్,దుర్గారావు,రవి,తదితరులు పాల్గొన్నారు.

## యువ పారిశ్రామికవేత్తలకు తోడ్పాటు లక్ష్యంగా జిఎఫ్‌బి

**విజయవాడ, మార్చి 18, ప్రభాతవార్త :**
నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు రైతుకి గిట్టుబాటు ధర, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల్లో యువ పారిశ్రామివేత్తలకు తోడ్పాటు లక్ష్యంగా గ్లోబల్ ఫుడ్ బాస్కెట్ (జిఎఫ్‌టి) 2023 జాతీయ సదస్సు ఏప్రియల్ 28,29 తేదీల్లో విజయవాడలో నిర్వహిస్తామని మాన్యుఫాక్చరర్స్ సర్వీసెస్ మరియు మార్కెటింగ్ ఎంట్రప్యన్యూర్స్ చాంబర్ ఆఫ్ కామర్స్ (ఎమ్‌ఎస్‌ఎమ్‌ఈసిసి) మరియు వరల్డ్ అసోసియేషన్ ఫర్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (డబ్ల్యుఏఎస్‌ఎమ్‌ఈ) సంస్థ నిర్వాహకులు తెలియచేశారు. ఆ క్రమంలోనే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మరియు విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఏపిఎఫ్‌పిసి కార్యదర్శి చిరంజీవి చౌదరి, సిఈవో ఏపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ శ్రీధర్ రెడ్డి'లు కరపత్ర ఆవిష్కరణ గావించారు. ఆ క్రమంలో సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాదివిష్ణు మాట్లాడుతూ 20 దేశాల నుండి వ్యవసాయ ఆధారిత యువ పారిశ్రామికవేత్తలు వారి ఆవిష్కరణలతో అంతర్జాతీయ గ్లోబల్ ఫుడ్ బాస్కెట్ కార్యక్రమం నిర్వహించడం సంతోషదాయకమన్నారు. విజయవాడలో నిర్వహించే ఈ సదస్సుకు ప్రభుత్వం తరపున కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

## ర్యాంపులను కర్బ్ వాల్ అంచులు దాటి బయటకు వేయద్దు

### : కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ కార్పొరేషన్,మార్చి 18,ప్రభాతవార్త** కర్బ్ వాల్ అంచులు దాటి ర్యాంపులను వేయవద్దని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులకు,షాపు యజమానులకు ఆదేశాలిచ్చారు. నగర పర్యటనలో భాగంగా ఆయన అధికారులతో కలిసి శనివారం జాతీయ రహదారి వెంట చేపడుతున్న గన్నవరం ఎయిర్‌పోర్ట్ కారిడార్ పనులను పరిశీలించారు. నాణ్యత విషయంలో ఏ విధమైన రాజీ లేకుండా ఎప్పటికపుడు నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి,పలు సూచనలిచ్చి పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రామవరప్పాడు రింగ్,ప్రసాదంపాడు వద్ద జరుగుతున్న కారిడార్ పనుల్లో నూతన




మోడల్ ఫ్లోరింగ్ టైల్స్‌ను పరిశీలించారు. ఇప్పటి వరకు వేసిన టైల్స్‌ను శుభ్రంగా కడిగి ఆకర్షణీయంగా కనిపించే విధంగా చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. కారిడార్ పనులను,వాటి వివరాలను,ఎటువంటి ఇబ్బందులున్నాయో అడిగి తెలుసుకొని పలు సూచనలు చేసి ఇంకా జరగాల్సిన పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఎస ఇ రామో మహనరావు,ఎఇలు పుల్లారావు,పురుఃషోత్తం,సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిఎం జగన్ తిరువూరు పర్యటన జెవిడి విధులను బటన్ నొక్కిప్రారంభం

**ఎ కొండూరు, మార్చి 18, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరులో ఆదివారం ఉదయం సిఎం జగన్మోహన్‌రెడ్డి పర్యటించి జగనన్న విద్యా దీవెన పథకం నిధులను స్థానిక ఎమ్మెల్యే కె.రక్షణనిధి సమక్షంలో విడుదలకు బటన్ నొక్కి ప్రారంభిస్తారు. ఆదివారం ఉదయం 10.10 గంటలకు గుంటూరు జిల్లా తాడేపల్లి నివాసం నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి 10.35 గంటలకు తిరువూరు చేరుకుంటారు. 11 గంటల నుండి 12.30 గంటలకు (ఎఎంసి మార్కెట్ యార్డు అయ్యప్పగుడి సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో పాల్గొని జగనన్న విద్యాదీవెన విడుదల చేస్తారు. కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 1 గంటకు హెలిప్యాడ్ చేరుకొని తిరువూరు నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి 1.25 గంటలకు తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, పోలీస్ కమీషనర్ కాంతిరాణాటాటా, ఇంకా ఉన్నతాధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

## రైతుల ఆగ్రహం చూసే రోజు వస్తోంది

**చాట్రాయి,మార్చి18,ప్రభాతవార్త**
రాష్ట్రంలో పట్టభద్రులతోపాటు రైతుల ఆగ్రహం కూడా చూసే రోజు దగ్గరలోనే ఉందని ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధికార ప్రతినిధి మందపాటి బసవారెడ్డి ధ్వజమెత్తారు.పట్టభద్రుల ఎన్నికలలో ఘోర పరాజయం పొందటంతోపాటు రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో రైతులు చూపించే ఆగ్రహంతో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కుప్పకూలిపోతుందని ఆయన జోస్యం చెప్పారు. పట్టభద్రులు వారి తల్లిదండ్రులను కూడా ఓటు వేయనీరని దీనితో ప్రభుత్వం పునాదులు కదిలిపోతాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగంపై వివక్షత చూపుతోందని దీనికి నిదర్శనం చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని విస్మరించటమేనని మెట్ట ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేసి 70శాతం పనులు తెలుగుదేశం పార్టీ హయాంలో పూర్తి చేస్తే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత శాసనసభ్యులు కూడా ఈ పథకాన్ని పూర్తి చేయాలనే చిత్తశుద్ధి లేదని అందవల్లే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉందని ఆయన ఆరోపించారు. మెట్ట ప్రాంత రైతాంగానికి సాగునీరు అందితే ఆర్థికంగా బలపడే అవకాశం ఉందని ఆయన చెప్పారు. ఇది ఇలావుండగా రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్మినప్పటికీ నెలల తరుబడి పైకం జమచేయకుండా ఇబ్బంది పెడుతున్నారని రైతులు సమస్యలపై ప్రభుత్వంపై పోరాటానికి తెలుగుదేశం పార్టీ సమాయత్తం అవుతోందని చెప్పారు.రైతుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వాలు నిలిచిన దాఖలాలు లేవని ఆయన అన్నారు.



## ఎమ్మెల్సీ పట్టభద్రుల 3 స్థానాల్లో తెదేపా ఘన విజయం

**ఎ కొండూరు, మార్చి 18, ప్రభాతవార్త :** పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో తూర్పు రాయలసీమ, పశ్చిమ రాయలసీమ, ఉత్తరాంధ్ర మూడు ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కంచర్ల శ్రీకాంత్ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, వేపాడ చిరంజీవిరావులు గెలుపొందడం పట్ల ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు, గోపాలపురం, రామచంద్రాపురం పరిధిలోని కోమటికుంట గ్రామాల్లో పార్టీశ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటాయి. చీమలపాడులో గ్రామ అధ్యక్షుడు బెజవాడ శంకర్, గోపాలపురం గ్రామంలో ఎన్‌టిఆర్ జిల్లా ఎస్టీసెల్ టిడిపి ఉపాధ్యక్షుడు అజ్మీర ప్రసాద్ నాయక్, కోమటికుంటలో ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి బిసి సెల్ ఉపాధ్యక్షుడు వేములకొండ సాంబశివరావుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి టపాసులు పేల్చి విక్టరీ చూపుతూ తెలుగుదేశం పార్టీ జిందాబాద్, చంద్రబాబు జిందాబాద్, లోకేష్‌బాబు జిందాబాద్, అన్న ఎన్‌టిఆర్ జోహార్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇంకా ఈ కార్యక్రమాల్లో మండల టిడిపి అధ్యక్షుడు గద్దె కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ మోర్ల తిరుపతిరావు, సూరిశెట్టి సుబ్బారావు, మైనార్టీ నాయకులు ఎస్ కరీముల్లా, ఆదాం షరీఫ్, ఎస్‌కె బాజి మేకల రామారావు (జాన్), గుర్రాల నాగార్జున, బెజవాడ ఆదిశేషు, సాంబయ్య, పంబా గిరిబాబు, మరీదు నాగరాజు, కృష్ణబాబు, మరీదు నాగబాబు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ఆర్టీ అభిమానులు, సానుభూతిపరులు, తదితరులు పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank
సిద్ధార్థనగర్ బ్రాంచ్ (13365)
సిద్ధార్థనగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.
ఫోన్: 0866-2472670, 9440905156

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
(1) శ్రీమతి లక్ష్మీ కుమారి కడియాల, భర్త: శ్రీ బండి సత్యనారాయణ, డి.నెం. 7-88, ప్రతిభ పబ్లిక్ స్కూల్ దగ్గర, ప్రసాదంపాడు, విజయవాడ - 521108 (ఋణగ్రహీత).
(2) శ్రీ బండి సత్యనారాయణ, తండ్రి: శ్రీ వెంకటరావు, డి.నెం. 7-88, ప్రతిభ పబ్లిక్ స్కూల్ దగ్గర, ప్రసాదంపాడు, విజయవాడ - 521108 (సహ-ఋణగ్రహీత).
(3) శ్రీ రామ మోహన్ రావు, తండ్రి: వెంకటేశ్వరరావు, డి.నెం. 7-146, కొమ్ము రాముగారి వీధి, సాయి బాబా గుడి దగ్గర, ప్రసాదంపాడు, విజయవాడ - 521108 (హామీదారు).

డియర్ సర్ / మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, సిద్ధార్థనగర్ బ్రాంచ్ నుండి శ్రీమతి లక్ష్మీ కుమారి కడియాల మరియు శ్రీ బండి సత్యనారాయణ పొందిన లోన్ / ఋణసౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | తేదీ 01.03.2023 నాటికి బకాయి మొత్తం వడ్డీతో | వడ్డీ రేటు |
|---|---|---|---|
| మార్టుగేజ్ లోన్ 33657830000448 | రూ. 26,00,000/- తేది: 17.06.2015 | రూ.20,31,905.27 తేదీ 01.03.2023 నాటికి | 12.15% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 28.02.2023 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.20,31,905.27 (అక్షరాల ఇరవై లక్షల ముప్పై ఒక్క వేల తొమ్మిది వందల ఐదు రూపాయలు మరియు ఇరవై ఏడు పైసలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం సందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి
కృష్ణా జిల్లా, గుణదల సబ్-రిజిస్ట్రీ, విజయవాడ రూరల్ మండలం, ప్రసాదంపాడు గ్రామ పంచాయితీ ఏరియా, ప్రసాదంపాడు గ్రామం, ఆర్.ఎస్. నెం. 75/6, అసెస్‌మెంట్ నెం. 825 (టాక్స్ రశీదు ప్రకారం), డోర్ నెం. 7-87, మొత్తం 223.65 చ॥గ॥ స్థలం మరియు అందులోని ఇల్లు/షెడ్ అన్ని సౌకర్యాలతో. హద్దులు: తూర్పు: ఉద్దగిరి రత్తయ్య ఇతరులకు అమ్మిన స్థలం, దక్షిణం: బండి భాగ్యశ్రీ ఆస్తి, పడమర: ఉమ్మడి దారి, ఉత్తరం: గూడవల్లి వెంకట దుర్గా రాణి స్థలం. టైటిల్ హోల్డర్: శ్రీమతి బండి లక్ష్మీ కుమారి.
తేది: 01.03.2023, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## పెదపూడి సచివాలయంలో గృహనిర్మాణంపై సమీక్ష

**అమృతలూరు, మార్చి 18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెదపూడి గ్రామ సచివాలయంనందు శనివారం నియోజకవర్గ ప్రత్యేక అధికారి డిఆర్‌డిఎ పిడి బొంతా అర్జునరావు సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది, వాలంటీర్లు, డిజిటల్, వెల్ఫేర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో గృహనిర్మాణాల పురోగతి సమీక్షించారు. ఈ సందర్భంగా లబ్దిదారునికి డ్వాక్రా ద్వారా గృహనిర్మాణాల నిమిత్తం రూ.35వేలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు. సమావేశంలో పెదపూడి సర్పంచ్ ఆనందబాబు, ఎంపిడిఓ షేక్ మహబూబ్ సుబానీ, తహశీల్ధార పి మోహన్‌కుమార్, ఇఓపిఆర్‌డి మరియాదేవి, ఎపిఎం రాంబాబు, పంచాయితీ కార్యదర్శి వేణుగోపాలరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా పరికరాలు అందజేత

**అమృతలూరు, మార్చి 18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెదపూడి, ఇంటూరు, గోవాడ గ్రామాలలోని జడ్‌పి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు పరీక్షా పరికరాలు పంపిణీ చేశారు. పెదపూడి జడ్‌పి ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె రంగారావు అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో ఉప్పల మంగమ్మ-సాంబశివరావు దంపతుల జ్ఞాపకార్థం కుమారుడు షణ్ముఖరావు సహకారంతో తోలు లక్ష్మీనారాయణ, కంభం మహీధర్ తేజల చేతులమీదుగా విద్యార్థులకు పరీక్షా పరికరాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఎన్టీఆర్ సేవా సమితి ద్వారా దాతల సహకారంతో 100 సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, స్కేలు, పెన్సిల్, ఎరేజర్‌లు పంపిణీ చేశారు. మహనీయుల సేవాకార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు పరీక్షలలో ప్రతిభ కనబర్చి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మోర్ల ముసలయ్య, మాజీ సర్పంచ్ కూచిపూడి సతీష్‌కుమార్, కొడవలి ప్రకాశం, కంభం బుచ్చిరాజు, చేకూరి శ్రీను, షేక్ మొహమ్మద్ అలీ, ఉపాధ్యాయులు కె భ్రమరసూరిశ్రీ, పాండురంగారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## అధాని కుంభకోణంపై సమగ్ర విచారణ జరపాలి

### -ఉండవల్లి ఎస్‌బిఐ బ్యాంకు ఎదుట కాంగ్రెస్ పార్టీ నిరసన

**తాడేపల్లి, మార్చి 18, ప్రభాతవార్త :** అధాని కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపి ఎల్ఐసి మరియు బ్యాంకుల నుండి తీసుకున్న లక్షల కోట్ల రూపాయలు తిరిగి కట్టించాలని కాంగ్రెస్ పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ సలీం డిమాండ్ చేశారు.శనివారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ఉండవల్లి ఎస్‌బిఐ బ్యాంకు ఎదుట షేక్ సలీం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ అదాని కుంభకోణంపై సమగ్ర విచారణ జరపాలని అన్నారు.భారతదేశంలో నరేంద్రమోడీ అధికారంలోనికి వచ్చిన తర్వాత బడా పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు దాసోహమై దేశ సంపదను దోచి పెడుతున్నారన్నారు.అదే కోవకు చెందిన అదాని భారతదేశంలోని అత్యంత సంపన్నుడిగా ఎదిగిన వైనాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.2002మోడీ గుజరాత్ ముఖ్యమంత్రి అయినప్పుడు అధాని మోడీ మధ్య సంబంధాలు మొదలయ్యాయని ఆ సంబంధాలతో దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలను దేశ సంపదను దాసోహం చేస్తూ కోట్ల సంపదను నరేంద్రమోడీ బిజెపి ప్రభుత్వం అదానికి దోచిపెడుతున్నారని విమర్శించారు.ఇప్పటికే అదాని గుపెట్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని,ఎల్ఐసీ,బ్యాంకుల నుంచి తీసుకున్న వేలకోట్ల రుణాలను తిరిగి కట్టించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నిరంతరం దేశభక్తితో మాట్లాడుతున్న మోదీ అమిత్‌షా ఈ దేశ ప్రజలపై పెనుభారాలు మోపుతూ దేశసంపదను కొంతమందికి దోచిపెట్టడం,దేశభక్తా అని ప్రశ్నించారు.కేంద్రప్రభుత్వం తక్షణమే అదానిపై సమగ్ర దర్యాప్తు జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షుడు పఠాన్ సుభాని,తాడేపల్లి పట్టణ అధ్యక్షులు దర్శనపు శామ్యూల్,జిల్లా జనరల్ సెక్రటరీ కృష్ణచౌదరి,సీనియర్ నాయకులు,గోలి సాంబశివరావు,హరిబాబు,రాఘవరావు,శివాజీ,మైకెల్ బాబు తదితరులు పాల్గొన్నారు.అనంతరం రైతు నాయకులు తక్కెళ్ళపాటి బిక్కిరెడ్డి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపారు.




## పెదవడ్లపూడిలో తెదేపా పట్టభద్రుల ఎమ్మెల్సీ విజయోత్సవం

**మంగళగిరి, మార్చి 18, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పట్టభద్రుల 3ఎమెల్సీ ఎన్నికల్లో 3టిడిపి కైవశం చేసుకున్న సందర్బంగా పెదవడ్లపూడి గ్రామశివాలయం సెంటర్ నందు రాష్ట్ర తెలుగుయువత ఆర్గనైజింగ్ సెక్రటరీ జవ్వాది కిరణ్‌చంద్ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి,మిఠాయిలు పంచుకున్న కార్యకర్తలు, నాయకులు,అభిమానులు అందరూ విజయోత్సవ కార్యక్రమం జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రతెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ జవ్వాది కిరణ్‌చంద్,జిల్లా సీనియర్ నాయకులు మాదల రమేష్‌బాబు,గ్రామపార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య,అన్నే చంద్రశేఖర్,గ్రామపార్టీ ఉపాధ్యక్షుడు యోమినేని సుధాకర్,జవ్వాది రామారావు,గుడిమెట్ల మరియదాసు,మద్దుకూరి రమేష్,కొడవలి ఆనంద్,యువరాణి,సమాధానం,జాలాది సందీప్,మినీగ వెంకటేష్,ఎండి కరీముల్లా,కటారి సాంబయ్య,నాగళ్ళ రామకృష్ణ,బొర్రా శ్రీకాంత్,బోయపాటి రమేష్,మందపాటి అనిల్,రఘు,కొండూరు నరేంద్ర,షేక్‌బాజీవలి,తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల పక్షాన నిలిచే ప్రజా సంఘాల హక్కులను హరించేదే జీవో నెం.1

### ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పాశం వెంకటేష్

**తెనాలి, మార్చి 18, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వం అమానుష విధానాలను అమలు చేయడంలో జీవో నెం 1కూడా ఉందని ప్రజల పక్షాన పోరాడే ప్రజా సంఘాల హక్కులను హరించడమేనని జీవో నెం 1ని వెంటనే రద్దు చేయాలని పాశం వెంకటేష్ డిమాండ్ చేశారు. ఎఐవైఎఫ్ తెనాలి నియోజకవర్గ కార్యదర్శి పల్నాటి నాగరాజు ఆధ్వర్యంలో శనివారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాశం వెంకటేష్ మాట్లాడుతూ ప్రజా సంఘాలను నిర్వీర్యం చేయాలని చూసే అధికార పార్టీ విధానాలు ప్రతి ఘటిస్తామన్నారు. ఇప్పటికైనా మేధావులతో చర్చించి జీవో నెం 1ను రద్దు చేయాలన్నారు. ఈనెల 23న భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో భగత్‌సింగ్ విగ్రహాలు ఫ్లెక్సీలు మూస్తేస్తున్నాయని అధికారులు వాటిని తొలగించే చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఎఐవైఎఫ్ విభాగంలోని నాయకులు పాల్గొన్నారు.




# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## వార్షిక బడ్జెట్లో చేనేతలకు ద్రోహం చేసిన సిఎం

**తాడేపల్లి, మార్చి 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని చేనేత కార్మికులను చేనేత పరిశ్రమను నిట్టనిలువునా మోసం చేస్తున్న జగన్మోహనరెడ్డి పాలన విధానం శాసనసభలో ఆర్థికమంత్రి ప్రవేశపెట్టిన 2023-24వార్షిక బడ్జెట్లో 2లక్షల 97వేల 279.27కోట్లు కేటాయించి అందులో రాష్ట్ర జనాభాలో 11శాతంగా ఉన్న చేనేత వారికి తీవ్ర అన్యాయం చేశారని తెలుగుదేశం పార్టీ బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు అన్నారు.రాష్ట్రంలో చేనేత జనాభా 65లక్షల మంది ఉండగా మూడు లక్షల చేనేత మగ్గాలపై సుమారు 15లక్షల మంది జీవనం సాగిస్తున్నారని వారి కోసం ఈ వార్షికబడ్జెట్లో రెండు వందల కోట్లు కేటాయించడం జగన్మోహనరెడ్డికి చేనేత వారి పట్ల ఉన్న మమకారం ఏమిటో తెలుస్తుందన్నారు.నేతన్న నేస్తం రూ.24వేలు ఇస్తున్నామన్న సాకుతో చేనేత వారిని మభ్యపెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు.చేనేత నేస్తం ఈ వృత్తిలో కొనసాగుతున్న 10శాతం మందికి కూడా అందడం లేదన్నారు.చేనేత ముడిసరుకులైన నూలు,రంగులు రసాయనాలపై ప్రభుత్వం సబ్సిడీ లపై కేటాయింపులు చేయలేదని,చేనేత సొసైటీ కార్మికుల కోసం సబ్సిడీ రూపంలో అందించే పావలా వడ్డీ నూలు సబ్సిడీ,త్రిఫ్ట్ ఫండు పథకంపై ఎటువంటి ప్రస్తావన చేయలేదని విమర్శించారు.నష్టాల్లో ఉన్న ఆప్కోకు గ్రాంటు ఏ రూపంలో మంజూరు చేస్తున్నారో తెలపలేదన్నారు.ఆర్భాటంగా చేనేత కులాలకు కార్పొరేషన్ల పేరిట పదవులు ఇచ్చి ఆయా కార్పొరేషన్లకు వంద రూపాయలు కూడా నిధులు ఇవ్వకుండా మోసం చేస్తున్నారన్నారు.తక్షణం నేతన్న నేస్తం పథకాన్ని పూర్తిస్థాయిలో రాష్ట్రంలోని చేనేత కార్మికులు,అనుబంధ వృత్తిదారులందరికీ వర్తింపచేయాలని అందుకు గాను బడ్జెట్‌ను సవరించి చేనేతకు రూ.ఐదువేల కోట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఇమంది రాజారావు,నాగులపల్లి వెంకన్న,సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.



## పట్టభద్రుల ఫలితాలు చెంపపెట్టు...

### రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి ఈదర వెంకట పూర్ణచంద్

**తెనాలి, మార్చి 18, ప్రభాత వార్త :** పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలు, అరాచకాలు సృష్టించినప్పటికీ ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ తన విలువను కాపాడుకుందని రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి ఈదర వెంకట పూర్ణచంద్ అన్నారు. స్థానిక గంగానమ్మపేట ఆర్టీసి కాంప్లెక్సు కూడలి వద్ద తన కార్యాలయం నందు విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపట్టభద్రులు కానీ, అర్హత లేని ఓటర్లతో ఎన్ని దుర్మార్గాలు చెయ్యాలని చూసినప్పటికీ ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పునిచ్చారన్నారు. తూర్పు రాయలసీమ, టిడిపి అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలవడం పశ్చిమ రాయలసీమలో నువ్వా నేనా అన్నట్లుగా పోటీలో ఉండటం చూస్తుంటే ప్రభుత్వం మీద ప్రజలలో ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో టిడిపి విజయ బావుటా ఎగరవేయడానికి ఈ ఎన్నికలు నిదర్శనం అన్నారు. గెలుపొందిన ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.



## పట్టభద్రుల ఫలితాలు విద్యా వంతులైన ప్రజల తీర్పు

**తెనాలి, మార్చి 18, ప్రభాత వార్త :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు ప్రాంతాల్లోని విద్యా వంతులైన ఓటర్లు తమ ఓటును వివేకంతో వినియోగించుకుని ప్రజాస్వామ్య విలువలను పెంచారని, పోలింగ్ సమయంలో అధికార పార్టీ నాయకులు ఎన్ని విధాలుగా ప్రయత్నించినా కూడా ప్రజాస్వామ్యం వర్ధిల్లిందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీలు మూడు ప్రాంతాల్లో విజయం సాధించడం పట్ల టిడిపి కార్యాలయంలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో అధికార పార్టీ దాడులు చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, ప్రలోభాలకు, దొంగ ఓట్ల చేర్పులకు ఎన్ని ప్రయత్నాలు చేసినా చివరికి ప్రజాస్వామ్యం గెలిచిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి 175సీట్లు సాధించాలని హుకుం జారీ చేసినా ప్రజలు భవిష్యత్‌లో అందుకు భిన్నంగా తమ తీర్పును ఇవ్వబోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పేదల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యం

**తెనాలి, మార్చి 18, ప్రభాత వార్త :** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం 4వ వార్డులో జెండా చెట్టు సెంటర్ నుండి పర్యటించారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, 4వ వార్డు వైఎస్ఆర్‌సిపి సమన్వయ కర్త షేక్ నాగూర్‌బాబు, పలువురు వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, వివిధ విభాగాల అధికారులతో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయా నివాసాల వద్ద ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఘన స్వాగతం లభించింది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఆయా కుటుంబాలకు అందుతున్న తీరును వారి నుండి తెలుసుకున్నారు. ఎన్ని అడ్డంకులు ఉన్నా అభివృద్ధి, సంక్షేమ పథకాలకు తగు ప్రాధాన్యం కొనసాగుతుందని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళతామని శివకుమార్ అన్నారు. పర్యటనలో ఎమ్మెల్యే శివకుమార్ సాదర స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## 2016 ముందు ఆధార్ కార్డు తీసుకున్న ప్రతి ఒక్కరూ అప్‌డేట్ చేయించుకోవాలి

**కొల్లిపర,మార్చి 18 ప్రభాతవార్త:** 2016 వ సంవత్సరం ముందు ఆధార్ కార్డు తీసుకున్న ప్రతి ఒక్కరూ అప్‌డేట్ చేయించుకోవాలని ఎంపిడిఓ శ్రీనివాసులు అన్నారు.శనివారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆధార్ అప్‌డేట్ చేయించుకోకపోతే భవిష్యత్తులో అనేక ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు.ఆధార్ అప్‌డేట్ కోసం మండలంలోని సచివాలయాల్లో ఈ నెల 20 వ తేదీ నుంచి 30 వ తేదీ వరకు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.మండల గ్రామాల ప్రజలు ఆధార్‌లో ఏమైనా తప్పులు ఉంటే వాటిని సరిచేయించుకోవాలన్నారు.ఆధార్‌కు ఇటీవల కొంత మంది ఫోన్ నెంబరు లింకు చేశారని అది అప్‌డేట్ అయినట్లు కాదన్నారు.కావున నిర్ణయించిన తేదీలలో అప్‌డేట్ చేయించుకోవాలన్నారు.సమావేశంలో వల్లభాపురం ఉప సర్పంచ్ అవుతు పోతిరెడ్డి,హౌసింగ్ ఏఈ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛత అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

**వినుకొండ,మార్చి18,ప్రభాతవార్త:** ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత 2023 అవార్డులకు అర్హులు, ఆసక్తి గల మహిళలు ఈ నెల 22వ తేదిలోపు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాసులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణలో మెరుగైన ప్రతిభ చూపిన మహిళలకు ఈ అవార్డులు ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా జూన్ 5 తేదిన ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.



## కూచినపల్లి రైతు భరోసా కేంద్రంలో పశు విజ్ఞానబడి కార్యక్రమం

**ఈపూరు, మార్చి18, ప్రభాతవార్త:** మండలంలోని కూచినపల్లి గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో పశు సంవర్ధక శాక ఆధ్వర్యంలో పశు విజ్ఞానబడి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఈపూరు పశు వైద్య సంచాలకులు శ్రీనివాసమూర్తి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పాడి పశువుల్లో ఏడాదికి ఒక ఈత ఉండాలని అప్పుడే పాడి పరిశ్రమలో రాణించవచ్చు అన్నారు. పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక కార్యక్రమాలను రైతులను వివరించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## సచివాలయ సిబ్బందితో సమీక్ష, సమావేశం

**నూజెండ్ల, మార్చి18, ప్రభాతవార్త:** మండలంలోని జంగాలపల్లి గ్రామ సచివాలయాన్ని మండల అభివృద్ధి అధికారి జిలానీబాషా సందర్శించారు. సిబ్బంది, వాలంటీర్లు పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఇంటిపన్ను వసూలు, జెఎస్ఎస్ పురోగతిపై చర్చించి పలు సూచనలు సలహాలు అందజేశారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు ప్రభుత్వ సేవలు త్వరితగతిన అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఈవోపిఆర్డి, కార్యదర్శి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గీతాంజలి స్కూల్‌లో ఫేర్‌వెల్ వేడుకలు

**వినుకొండ,మార్చి18,ప్రభాతవార్త:** స్థానిక గీతాంజలి స్కూల్ నందు పదో తరగతి విద్యార్థులకు ఫేర్‌వెల్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకమైన ఘట్టం అన్నారు. పదో తరగతి ఫలితాలు ఉన్నతకు ఎంతో దోహదపడతాయని విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలు బాగా రాయాలన్నారు. ప్రతి విద్యార్థి తాను అనుకున్న లక్ష్యానికి చేరుకోవడానికి ఖచ్చిత్వం, క్రమశిక్షణ, ప్రణాళిక కలిగి ఉండాలన్నారు. మెరుగైన ఫలితాలతో స్కూల్‌కు, తల్లిదండ్రులకు, వినుకొండ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం మున్సిపల్ ఛైర్మన్ షేక్ షకీలా బేగం, చిలుమురు శ్రీ రామ రూరల్ విద్యాసంస్థల ఛైర్మన్ కొలసాని తులసి విష్ణుప్రసాద్ తదితరులు ప్రసంగించారు. గతేడాది పదిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేసి వారి తల్లిదండ్రులను సన్మానించారు.




## రాష్ట్రంలో మార్పు మొదలైంది

**క్రోసూరు, మార్చి 18 ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థులు గెలుపొందడం ద్వారా రాష్ట్రంలో మార్పు మొదలైందని తెలుగుదేశంపార్టీ మండల పార్టీ నాయకులు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు పట్టభద్రుల స్థానాలను తెలుగుదేశం పార్టీ గెలుచుకోవడాన్ని పురస్కరించుకొని క్రోసూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహం వద్ద టపాసులు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ వైకాపా అరాచకపాలన అంతానికి ఈ గెలుపు ప్రారంభ సూచిక అని అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అఖండ విజయం సాధించి రాష్ట్రం నుండి వైకాపా పార్టీని తరిమికొడతామని నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుడిపాడు సైదా, ఏఎంసి మాజీ ఛైర్మన్ కాంద్రు కాశయ్య, రైతు అధ్యక్షుడు తోక వెంకట్రావు, సీనియర్ నాయకులు మన్నెం శ్రీనివాసరావు, కె.సతీష్, సతీష్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి పశువుల ప్రదర్శన

**క్రోసూరు, మార్చి 18 ప్రభాతవార్త :** ఈ నెల 22న ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని అచ్చంపేట మండలంలోని వేల్పూరు గ్రామంలో జాతీయస్థాయి పశువుల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సీనియర్స్, జూనియర్స్ విభాగం, న్యూ కేటగిరి విభాగం, ఆరు పళ్ల, నాలుగు పళ్ల, రెండు పళ్ళ విభాగాలలో నిర్వహిస్తున్నామన్నారు. మరిన్ని వివరాలకు : 9849562652, 8096126925, 7569108798 ను సంప్రదించాలన్నారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు పొన్నెకంటి శివశంకరరావు, పచ్చ రాము, రావూరి రాంబాబు, పొన్నెకంటి వంశీకృష్ణ, పొన్నెకంటి హనుమంతరావు పొన్నెకంటి సాంబయ్య, నలజాల పిచ్చయ్య, పొన్నెకంటి వీరప్రసాద్, కొర్లకుంట శివుడు తెలియజేశారు.

## ఎమ్మెల్యేను కలిసిన జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్

**క్రోసూరు, మార్చి 18 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా వక్ఫ్‌బోర్డు నూతన డైరెక్టర్ అబ్దుల్ సయ్యద్ అబ్దుల్ రహీం పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావును శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్‌గా తన నియామకానికి సహకరించినందుకు శంకరరావుకు ఎమ్మెల్యే శంకరరావు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో వైకాపా అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు.



## పట్టబద్రుల ఎమ్మెల్సీల ఎన్నికల్లో టిడిపి విజయంతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన తేదేపా శ్రేణులు

**దాచేపల్లి, మార్చి 18, ప్రభాతవార్త:** పట్టభద్రుల ఎమ్మెల్సీలె విజయం సాధింఇన సందర్బంగా తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు శనివారం మండల తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో నారాయణపురంలోని తేదేపా కార్యాలయంలో కేక్‌ను కట్‌చేసి అనంతరం అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారి తంగెడ రోడ్డు మీదుగా కొట్ల బజారు వరకు ఆనందోత్సాహంతో టపాసులు పేసుస్తూ భారీ బైకు ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.టిడిపి సంబరాలు ఎమ్మెల్సీ ఎన్నికల పట్ల హర్షం వ్యక్తం చేసారు.ఈ సందర్బంగా నేతలు మాట్లాడుతూ వైసిపి పతనం ప్రారంభమైందని,పులివెందులలోనే తేదేపాకు మెజార్టీ వచ్చిందని,ఏపికి మంచి రజులు వచ్చాయని అనే సంకేతం ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా రుజువైందన్నారు.ప్రజలను మోసం చేస్తున్న సిఎంను పట్టభద్రులు తిరస్కరించారని 2024 ఎన్నికలలో తేదేపా విజయం తధ్యమని,ఏపికి పూర్వవైభవం వస్తుందని,2024 ఎన్నికల్లో గెలుపు వరకు అలుపు లేకుండా పనిచేసేందుకు స్ఫూర్తినిచ్చిందని అన్నారు.ఈ కార్యాక్రమంలో మండలంలోని జాతీయ,రాష్ట్ర ,పార్లమెంటుమండలస్థాయి తెలుగు దేశం పార్టీ నేతలు తెలుగు యువత,కార్యకర్తలు మహిళలు,అభిమానులు,ఐటిడిపి కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.



## వడ్డీ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి : కమీషనర్

**నరసరావుపేట టౌన్, మార్చి 18 ప్రభాతవార్త :** పట్టణంలో ప్రజలు వడ్డీ రాయితీని సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ డి శ్రీనివాసరావు శనివారం విజ్ఞప్తి చేసారు. కార్యాలయంలో యస్‌విసిఎస్‌సి అండ్ కె ఆర్ ఎడ్యూకేషనల్ సొసైటి ఆస్థిపన్ను క్రింద చెల్లించాల్సిన మొత్తంలో రాయితీ వినియోగించుకొని రూ.49,19,670లు చెల్లించారు. కమీషనర్ వారికి రశీదును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడ్యూకేషనల్ సొసైటి వారు వడ్డీ రాయితీని వినియోగించుకున్న విధంగా పన్ను



చెల్లింపుదారులు అదే విధంగా వినియోగించుకోవాలని కోరారు.కార్యక్రమంలో కమీషనర్ డి శ్రీనివాసరావుతో పాటు రెవిన్యూ అధికారి అబ్దుల్ జబ్బార్‌లు పాల్గొన్నారు.

## పట్టణంలో అభివృద్ధి పనుల పరిశీలించిన కమీషనర్

**నరసరావుపేట టౌన్, మార్చి 18 ప్రభాతవార్త :** పట్టణంలో వివిధ వార్డుల్లో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను శనివారం కమీషనర్ డి శ్రీనివాసరావు అధికారులతో కలిసి పరిశీలించారు. స్థానిక 1వార్డు పరిధిలోని చంద్రబాబునాయుడు కాలనీలో నిర్మిస్తున్న కల్వర్టులు, 10వార్డు ప్రకాష్‌నగర్‌లోని సైడ్ కాలువల నిర్మాణాలను పర్యవేక్షించారు. పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్లతో మాట్లాడారు.



పనులలో నాణ్యత ప్రమాణలు పాటించాలని సూచించారు. వేగంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. స్థానిక ఎమినిటిలు ఎప్పటికప్పుడూ పనుల ఆప్‌డేట్‌ను తమ దృష్టికి తీసుకుని రావాలని కమీషనర్ డి శ్రీనివాసరావు ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో వారి వెంట డిఈ శ్రీనివాసరావు, ఏఈ రాములు నాయక్ తదితరులు ఉన్నారు.

## ముస్లింల కొరకు ఆరామక్షేత్రం సేవలు

**నరసరావుపేట టౌన్, మార్చి 18 ప్రభాతవార్త :** పట్టణంలోని బాబాపేట ఆరామక్షేత్రం ముస్లింల కొరకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి కృతఘ్నుతాలను తెలిపారు ఖబరస్థాన్ కమిటి నాయకులు. శనివారంకమిటి అధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా, సెక్రటరీ సయ్యద్ జాఫర్ మాట్లాడారు. మిట్ట బజార్‌కు చెందిన షేక్ మస్తాన్ అనారోగ్యంతో మృతి చెందారు. సొంత ఇల్లు లేని కారణంగా స్థానిక ఆరామ క్షేత్రంలో అంతిమ కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా మట్టి ఖర్చుల నిమిత్తం అభివృద్ధి కమిటి వారి కుటుంబసభ్యులకు రూ.10వేలు అందించిన్నట్లు ఖాదర్‌బాషా, జాఫర్‌లు తెలియచేసారు.

## ఎమ్మెల్సీఎన్నికలలో ప్రభుత్వ వ్యతిరేకతను స్పష్టం చేసింది

**-టిడిపి జిల్లా అధ్యక్షులు జివి, డా. అరవిందబాబులు**

**నరసరావుపేట, మార్చి 18 ప్రభాతవార్త :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం పట్ల ఆ పార్టీ జిల్లా అధ్యక్షులుజివి ఆంజనేయులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబులు హర్షం వ్యక్తం చేసారు. శనివారం పార్టీ విజయాన్ని పురస్కారించుకుని ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. పల్నాడు రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి తెలిపారు. ఈ సందర్భంగా జివి



ఆంజనేయులు, డాక్టర్ అరవిందబాబులు మాట్లాడారు. 128నియోజకవర్గాల్లో నిర్వహించిన ఎన్నికలలో టిడిపి అభ్యర్థుల విజయానికి ప్రజలు పట్టం కట్టారని తెలిపారు. అధికార పార్టీ నాయకులు కోట్లు ఖర్చు పెట్టిన, దొ ంగ ఓట్లు వేసిన ప్రజలు తిరుగుబాటు చేసారన్నారు. ఉద్యోగులు, ప్రజలు టిడిపి వైపు ఉన్నారనితెలిసిపోయిందని పేర్కొన్నారు. నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుతా ్వనికి ఓటుతో వారు బుద్ది చెప్పాటం జరిగిందన్నారు. పులివెందులలో సైతం టిడిపికి ఓట్లు ఎక్కువగా వచ్చాయి అంటే వైకాపా పని అయిపోయిందని స్పష్టంగా తెలుస్తుందని పార్టీ జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు, డాక్టర్ అరవిందబాబులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, పులిమి రామిరెడ్డి, కొట్టా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యమత్యంతో పార్టీ విజయానికి కృషి చేయాలి

**: జివి ఆంజనేయులు**

**నరసరావుపేట, మార్చి 18 ప్రభాతవార్త :** సత్తెనపల్లి నియోజకవర్గంలో పార్టీ విజయానికి ఐక్యమత్యంతో అందరూ కృషి చేయాలని జిల్లా టిడిపిఅధ్యక్షులు జివి ఆంజనేయులు సూచించారు. స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులతో శనివారం



ఆయన ప్రత్యేకసమావేశం నిర్వహించారు. మండల పార్టీ నాయకులు, క్లస్టర్ సభ్యులు మాట్లాడారు. వారి నుండి నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాల గురించివివరాలు అడిగి జివి ఆంజనేయులు తెలుసుకున్నారు. పార్టీ సభ్యత్వాలు చేయించాలని, యూనిట్ సభ్యులను నియమించి కలిసి కట్టుగా పనిచేసిపార్టీని బలోపేతం చేయాలని జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు వారికి సూచనలు చేసారు.

## డా.రామలింగారెడ్డి మ్యాక్సివిజన్ హాస్పిటల్‌లో ప్రపంచ నీటికాసుల వారోత్సవాలు

**నరసరావుపేట, మార్చి 18 ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రముఖ వైద్యశాల డా.రామలింగారెడ్డి మ్యాక్సి విజన్‌లో శనివారం ప్రపంచగ్లకోమా (నీటి కాసులు) పై అవగాహన సదస్సు నిర్వహించారు. డైరెక్టర్ డా.ఏ రామలింగారెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సదస్సులో వైద్యులు డాక్టర్ చెంచిరెడ్డి, డాక్టర్ శాంతిశ్రీ, డాక్టర్ షాలిని, డాక్టర్



శ్రీనివాసపవన్, డాక్టర్ హరితలు పాల్గొనినీటికాసుల పై అవగాహన కలి ్పంచారు. ప్రతి వందమందిలో పదిమంది ప్రత్యక్షంగా లేక పరోక్షంగా ఈ వ్యాధికి గురి అవుతారని తెలిపారు. దీని వలన కంటి నరముపై వత్తిడి పెరిగి కంటి చూపు శ్వాశతంగా దెబ్బతినే అవకాశం ఉంటుందన్నారు. నివారణకు 40సంవత్సరాలు దాటిన వారు ప్రతి 6నెలలకు ఒకసారి పరీక్షలు చేయించుకోవాలన్నారు. తమ వైద్యశాలలో అత్యాధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు అందిస్తామన్నారు. త్వరలో గుంటూరు, ఒ ంగోలు పట్టణాలలో తమ వైద్యశాల సేవలు అందుబాటులోకి తీసుకుని వస్తామని హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర ఏ రామలింగారెడ్డి వివరించారు.

## బ్యాంకు ఉద్యోగం సాధించిన కృష్ణవేణి విద్యార్థిని

**నరసరావుపేట టౌన్, మార్చి 18 ప్రభాతవార్త :**

స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థిని వై వెంకట హర్షిత బ్యాంకు ఉద్యోగం సాధించారు.వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. తమ కళాశాలలో 2017-20 విద్యా సంవత్సరంలో హర్షిత డిగ్రీపూర్తి చేసుకోవటం జరిగిందని ఆయన పేర్కొన్నారు. డిగ్రీ తర్వాత ఆమె సప్తగిరి గ్రామీణ బ్యాంకు, ఎస్‌బిఐలలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపిక కావటం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా హర్షిత మాట్లాడుతూ కళాశాలలో డిగ్రీ ప్రధమ సంవత్సరం నుండి ఇచ్చిన ప్రత్యేక శిక్షణ బ్యాంకు ఉద్యోగం సాధించేందుకు దోహద పడిందని తెలిపారు. అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, డైరెక్టర్ నాసరయ్య అధ్యాపకులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితాల సందర్భంగా ప్రత్తిపాటి నివాసం వద్ద సంబరాలు

**చిలకలూరిపేట,మార్చి18,ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరిగిన పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో మూడు స్థానాలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించడంతో శనివారం సాయంత్రం పట్టణంలోని మాజీమంత్రి ప్రత్తిపాటి నివాసం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారందరూ పార్టీ పతాకాలు చేతపటి ్టనరసరావుపేట సెంటర్‌వద్దకు ప్రదర్శనగా ప్రత్తిపాటితో



కలసి వెళ్లారు. ఈ సందర్భంగా బాణాసంచాలు కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి అరాచక పాలనకు వ్యతిరేకంగా యువత టిడిపికి స్పష్టమైన తీర్పునిచ్చారన్నారు. రానున్న ఎన్నికలలో కూడా ఇదే తీర్పు కొనసాగనున్నదని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు, ముఖ్యనాయకులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, టిడిపి కౌన్సిలర్లు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## విద్యాదాత కందిమళ్ల తిరుపతిరాయుడి విగ్రహావిష్కరణ

**చిలకలూరిపేట,మార్చి18,ప్రభాతవార్త:** మండలంలోని మురికిపూడి గ్రామంలో ఉన్న శ్రీమతి కందిమళ్ల శారదాంబ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల స్థలదాత కందిమళ్ల తిరుపతిరాయుడి విగ్రహాన్ని శనివారం మాజీ శాసనసభ్యురాలు, ఒయాసిస్ సంస్థ అధ ్యక్షురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కందిమళ్ల తిరుపతిరాయుడు గారు 1949 నవంబరు11వతేదీన 5ఎకరాలు స్థలంలో పాఠశాల భవనం నిర్మించి లక్షలాదిమందికి విద్యాప్రధానం చేశారన్నారు. ఈ సందర్భంగా వారి వారసులు తిరుపతిరాయుడికి నివాళులు



అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసీ యూనిట్ డ్రమ్స్‌బీట్‌తో అలరించారు. కాగా 25(ఏ) బీఎన్ బెటాలియన్ 81మంది విద్యార్థిని, విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ322 విలువగల ఎన్‌సిసీ యూనిఫాం, కుట్టుకూలి డబ్బులు మంజూరుచేసారు. బెటాలియన్ కల్నల్ వీరెంద్రసింగ్, లెఫ్టినెంట్ కల్నల్ సిఎస్ సిద్దు, సుబేదారు మేజర్ విజయ, మోహితీలకు ఎన్‌సిసీ ఏఎన్ఓ ఎండి రసూల్, ప్రధానోపాధ్యాయులు జిఎస్ కరిముల్లా తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందిమళ్ల నారాయణమూర్తి, కందిమళ్ల రఘునాధబాబు, కందిమళ్ల హరిబాబు, డాక్టర్ కందిమళ్ల శారదాంబ, కందిమళ్ల పద్మావతి, భీమినేని స్వాములు, కొండలరావు, 25ఎన్ బెటాలియన్ నుంచి సిహెచ్‌ఎంపి శ్రీనివాసరావు, ఎ ఆనంద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## నరసరావుపేట పార్లమెంట్ అభివృద్ధికి కృషిచేస్తా

**: టిసిఎస్ వైస్ ప్రెసిడెంట్ రాజన్**

**చిలకలూరిపేట,మార్చి18,ప్రభాతవార్త:** నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ అభివృది ్ధకి టిసిఎస్ సంస్థ తరుపున కార్పోరేట్ సర్వీస్ ఫండ్‌ను నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు ఉపయోగించాలని నరసరావుపేట ఎంపి లావు శ్రీ కృష్ణ దేవరాయలు శనివారం హైదరాబాద్‌లో టిసిఎస్ వైస్ ప్రెసిడెంట్ రాజన్‌ను కలసి కోరారు. ఈ సందర్భంగా రాజన్ మాట్లాడుతూ తప్పకుండా తమ




సంస్థ తరుపున సిఎస్ఆర్ ఫండ్‌ను ఫైనాన్షియల్ ఇయర్‌లో నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కేటాయిస్తామని తెలిపారు. ఎంపి వెంట ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ అసిస్ట్ డైరక్టర్ జాష్టి రంగారావు, అసోసియేట్ డైరక్టర్ జాష్టి కృష్ణహరీష్‌లు పాల్గొన్నారు.

## ఇంటర్ కనెక్షన్ పైప్‌లైన్‌కు శంకుస్థాపన

**చిలకలూరిపేట,మార్చి18,ప్రభాతవార్త:** పట్టణంలో అన్ని వార్డులకు ఒకేసారి మంచినీరు విడుదల చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఆదేశాను సారం శనివారం ఏయంజి సంస్థ సహకారంతో 9వ వార్డు లెక్చరర్స్ కాలనీ మొదటిలైనులో ఏర్పాటుచేసిన ఇంటర్ కనెక్షన్ పైప్‌లైన్ కార్యక్రమానికి మున్సిపల్



చైర్మన్ షేక్ రఫాని శంకుస్థాపన చేశారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిధిగా వైసిపి నాయకుడు విడదల గోపి, మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, సొసైటి చైర్మన్ తోట బ్రహ్మాస్వాములు, పట్టణ వైసిపి అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు వలేటి వెంకటేశ్వరరావు, కొలిశెట్టి శ్రీనివాసరావు, షేక్ బషీర్, 9వ వార్డు కౌని ్సలర్ విల్సన్, 10వ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, షేక్ బడేబాయ్, బండారు జయ, దాసరి మర్దు, పబ్లిక్ హెల్త్ ఎఈలు, మరియు వైసిపి నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని 10వ వార్డులో మూడు మెటల్ రోడ్లను, ఒక కీవాల్‌ను 12లక్షల రూపాయిలతో ఏర్పాటుచేసేందుకుగాను శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు.

## 10వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**చిలకలూరిపేట,మార్చి18,ప్రభాతవార్త:** పట్టణంలోని 10వ వార్డులో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి విడదల రజిని ఆదేశాలమేరకు శనివారం రూ12,50,000 విలువైన 3 గ్రావెల్ రోడ్లకు సంబందించిన పనులకు వైసిపి నాయకుడు విడదల గోపి, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని శంకుస్థాపన చేశారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ యార్డ్ చైర మ్‌న్ తోట రాజేంద్రప్రసాద్, పట్టణ వైసిపి అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, వైస్ చైర్మన్‌లు వలేటి వెంకటేశ్వరరావు, కొలిశెట్టి శ్రీనివాసరావు, బషీర్ మేస్త్రి, సైదావలి, బడే,చోటబాబు, 9వ వార్డు



కౌన్సిలర్ విల్సన్‌లు, మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, డిఈ తోట వెంకటరమణ, ఏఈ జ్యోతి శ్రీనివాసరావు, సొసైటి చైర్మన్ తోట బ్రహ్మాస్వాములు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో మిర్చి రైతు విలవిల

**దాచేపల్లి, మార్చి 18, ప్రభాతవార్త:** అకాల వర్షం మిర్చి రైతుల పాలిట శాపమైంది.గత రెండు రోజుల క్రితం ఒక్కసారిగా వాన వచ్చి పడటంతో కళ్ళాలలో ఆరబోసిన మిర్చి పంట కాపాడుకొనేందుకు ఐతులు పరుగులు పెట్టారు.అసలే పంట దిగుబడి తక్కువగా వచ్చిందని ఆందోళన చెందుతుంటే తాజా అకాల వర్షం తమకు మరిత నష్టం చేసిందనిరైతులు వాపోతున్నారు.తమను ప్రభుత్వం ఆదుకోవాలని మిర్చి రైతులు కోరుకుంటున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే సార్వత్రిక ఎన్నికలలో రీపిట్ అవుతాయి

**: నాగోతు శౌరయ్య**

**నరసరావుపేట, మార్చి 18 ప్రభాతవార్త :** ఎంఎల్‌సి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి పట్టభద్రులు ఏ విధంగా పట్టం కట్టారో అదే రీతిలో వచ్చేసార్వత్రిక ఎన్నికలలో ఫలితాలు ఉంటాయి అని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యాక్షులు నాగోతు శౌరయ్య శనివారం అన్నారు. కార్యాలయంలో ఎంఎల్‌సిఎన్నికలలో పార్టీ విజయంపై హర్షం వ్యక్తం చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ గెలుపు నల్లేరు పై నడక అనిటార్గెట్ 175 అంటూ పైకి గొప్పలు చెప్పుకుంటున్నా అధికార పార్టీకి ఎంఎల్‌సి ఎన్నికలు ట్రయల్‌పార్టీ అన్నారు. ప్రజలు వారి భవిష్యత్ చెప్పారని తెలిపారు. ఎన్నికల ఫలితాలపై, ఓటమి పై వైకాపా ఎన్ని కుంటి సాకులు చెప్పిన ప్రజలు వారిని నమ్మే పరిస్థితి పోయిందని స్పష్టంగా తమ ఓటుద్వారా తెలిసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం విజయోత్సవాలు చేసుకుంటే ఆ కార్యక్రమాలను సైతం అడ్డుకునే ప్రయత్నం చేయటం ఆపార్టీ పరిస్థితిని చెప్పకనే చెపుతుందన్నారు. ఎంఎల్‌సి ఎన్నికల ముందు అన్ని స్థానలు గెలుస్తామని చెప్పిన వైకాపాకు గట్టి షాక్ తగిలిందన్నారు.ప్రజలు రాబోయే ఫైనల్ ఎలక్షన్ ముందు జస్ట్ సెమి ఫైనల్‌లో తమ ఓటుతో శాంపిల్ చూపించారని తెలిపారు. అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ వారితో చేతులు కలిపి టిడిపి శ్రేణులపై అక్రమా కేసులు పెడుతున్న అధికారులు కళ్ల తెరవాలని లేకుంటే వారికి వైకాపాతో పాటు శిక్ష ఉంటుందని జిల్లా పార్టీ ఉపాధ్యాక్షులు నాగోతు శౌరయ్య హెచ్చరించారు.

## జాతీయస్థాయి పశువుల ప్రదర్శనలు

అచ్చంపేట, మార్చి 18 ప్రభాతవార్త : వేల్పూరు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో ఉగాది రోజున జాతీయస్థాయి పశువుల బల ప్రదర్శనపోటీలు నిర్వహిస్తున్నట్లు వేల్పూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. మండలంలోని వేల్పూరు గ్రామంలో ఈ నెల 22న పశువులసీనియర్, జూనియర్, న్యూ కేటగిరి , 6పళ్ళు, 4పళ్ళు, జత పళ్ళు విభాగాలలో పోటీలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. వివరాలకు రాయపాటి విశ్వేశరరావు (9849562652) సంప్రదించాలని విజ్ఞప్తి చేసారు. గ్రామ పెద్దలు పి శివశంకరరావు, పచ్చారాము, రావూరి రాంబాబు, పి వంశీకృష్ణ, పి హనుమంతురావు, సాంబయ్య, పిచ్చయ్య, వీరప్రసాదు, కె శివుడు పోటీలను పర్యవేక్షిస్తారని నిర్వహకులు వివరించారు.

## ఏఎమ్ రెడ్డి ఫార్మశీ కళాశాలలో విద్యార్థుల ఫేర్వెల్ డే

**నరసరావుపేట, మార్చి 18 ప్రభాతవార్త :** స్థానిక ఏఎమ్‌రెడ్డి ఫార్మశీ కళాశాలలో శనివారం ఘనంగా బిఫార్మశీ విద్యార్థుల వీడ్కోలు వేడుకలునిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాడెంట్ అట్లూరి శాంతి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా సిఎస్ఐఆర్ పరిశోధకులు డా.ఎ సాయి బాలాజీ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ టెక్నాలజీ, సమకాలీన అంశాలను ప్రతి విద్యార్ధి తెలుసుకోవాలని సూచించారు. సెక్రటరీ అట్లూరి శాంతి మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు నూటికి నూరు శాతం కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డా. భార్గవ భూషణ్‌రావు, డా. కృష్ణరెడ్డి, డా. జయకృష్ణ, డీన్ డా.లక్ష్మి సురేఖ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా రంగోత్సవ కలరింగ్ పోటీ కార్యక్రమం

**చిలకలూరిపేట,మార్చి18,ప్రభాతవార్త:**పట్టణంలోని నరసరావుపేట సెంటర్‌లో ఉన్న సాదినేని చౌదరయ్య పబి ్లక్‌స్కూల్‌నందు అంతర్జాతీయ రంగోత్సవ కలరింగ్, మరియు చేతివ్రాత పోటీలను శనివారం నిర్వహించారు. ఈ పోటీలలో మొత్తం 280మంది విద్యార్థిని, విద్యార్థులు పాలొ ్గన్నారు. వారిలో 36మంది విద్యార్థులు విజయం సాధించారు. విజయం సాధించిన విద్యార్థులకు ముఖ్య అతిధిగా పాలొ ్గన్న పంజాబ్‌నేషనల్ బ్యాంక్ మేనేజర్ పి నారయ్య



బహుమతులు ప్రధానం చేశారు. బహుమతులు సాధించిన డి హేమశ్రీ, ఎన్ సాయిసుప్రియ,మరియు బంగారు పతకాలు సాధించిన 20మంది విద్యార్థులను, వెండి పతకాలు సాధించిన 11మంది విద్యార్థులను, కాంస్యపతకాలు సాధించిన 5మంది విద్యార్థులను స్కూల్ సెక్రటరి మరియు కరస్పాండెంట్ పేర్నివీరనారాయణ, డైరక్టర్ డాక్టర్ సి ప్రభాకరరెడ్డి,ప్రిన్సిపల్ భాషా, ఉపధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.

## 6వ వార్డులో పార్కు పరిశీలన

చిలకలూరిపేట,మార్చి18,ప్రభాతవార్త: పట్టణంలో 6వ వార్డు ఎన్టీఆర్ కాలనీనందు ఉన్న పార్కును మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, కమీషనర్ చుక్కల గోవిందరావులు శనివారం పరిశీలించారు. వార్డులో పర్యటిస్తూ వార్డు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డునందు శానిటేషన్, రోడ్లు, డ్రైనేజిలు, కల్వరు ్టలు పరిశీలించారు. ఈ



కార్యక్రమంలో వారితోపాటు శానిటరి ఇన్‌స్పెక్టర్ షేక్ ఇస్మాయిల్ తదితరులు పాలొ ్గన్నారు.

## స్వచ్ఛత 2023 అవార్డులకు ధరఖాస్తులకు ఆహ్వానం

**చిలకలూరిపేట,మార్చి18,ప్రభాతవార్త:** మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న వివిధ విభాగాల పోటీలలో గెలుపొందిన మహిళల నుంచి ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత 2023 అవార్డులకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు శనివారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ సిహెచ్ గోవిందరావులు తెలిపారు. పారిశుధ్యం, ఘనపదార్థాల నిర్వహణ విభాగంలో వ్యక్తిగత, స్వయంసహాయక, చిన్నతరహా, సామాజిక మరుగుదొడ్ల నిర్వహణ, సెప్టిక్




ట్యాంక్‌ల శుభ్రత, వ ్యర్థాల శుద్ధికరణ, చెత్త సేకరణ, చెత్తతో కళాకృతులు తయారి, తడిచెత్త వినియోగంవంటి అంశాలపై కృషిచేస్తున్న మహిళలందరూ ఇందుకు అర్హులేనని కమీషనర్ తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 30వతేదీలోగా పురపాలక సంఘంలోని పారిశుధ్య విభాగంనందు ధరఖాస్తులు అందచేయాలని కోరారు. అవార్డుకు ఎంపికఅయిన మహిళలకు జూన్5వతేదీన జరగనున్న ప్రపంచ పరా ్యవరణ దినోత్సవ వేడుకలలో పురస్కారాలు అందచేస్తారని కమీషనర్ వివరించారు. వివరాలకు షేక్ ఇస్మాయిల్, పారిశుధ్య అధికారి సెల్‌నెంబర్ 9849907941లను సంప్రదించవలసినదిగా కమీషనర్ తెలిపారు.

## కృష్ణగంగా స్పిన్నింగ్ మిల్లులో యువతి అత్మహత్య


**యడ్లపాడు, మార్చి 18, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామము సమీపంలో జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న కృష్ణగంగా స్పిన్నింగ్ మిల్లులో యువతి అత్మహత్యకు పూనుకున్న సంఘటన చోటుచేసు కుంది. సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై పి రాంబాబు వివరిస్తూ మిల్లులో విధులు నిర్వహించేందుకు తన భర్త కుమార్ భిషోయ్ ఇద్దరు సుమారు నాలుగు నెలలు నుండి కూలి పనులు చేసుకుంటున్నారని, భార్య భర్తలకు ఇరువురికి వివాహము అయి రెండు సంవత్సరాలు అవుతుందని, సంతానము లేరని, భార్య భర్తలు ఇద్దరు కంపెనీ క్వార్టర్స్‌లో నివాసము ఉంటున్నారని, వీరిది కోజాపల్లి తాలూకా గంజాం జిల్లా ఒరిస్సా రాష్ట్రం అని, తన భర్త రెండు



రోజుల నుండి జీతము రావడము వలన మద్యం సేవించి డ్యూటీకి వెల్లడము లేదని, శుక్రవారం సాయంత్రం డ్యూటీకి చాందిని భిషోయ్ వెళ్లినదని, చాందిని భిషోయ్ అదేరోజు రాత్రి సుమారు 7గ ంటల సమయంలో కడుపులో నొప్పి అని చెప్పి డ్యూటీ నుండి నివాసము ఉండే క్వార్టర్స్‌కు వచ్చినట్లు అసమయంలో చాందిని భిషోయ్ భర్త కుమార్ భిషోయ్ మద్యం సేవించి తన బంధువుల క్వార్టర్స్ నందు పడుకుని నిద్రపోయినట్లు తెలిపారు. అయితే భర్త కుమార్ భిషోయ్ తెల్లవారుజామున తన క్వార్టర్స్‌కు వచ్చే సరికి చాందిని భిషోయ్ చీరతో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని చనిపోయి ఉన్నదని, అంతట సదరు విషయము గురించి స్థానికులకు తెలిపి తదుపరి స్టేషన్‌కు సమాచారం అందజేయటం జరిగిందన్నారు. అనుమానపు మృతి కేసు క్రింద నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహించుతున్నామన్నారు.

# 'భోళాశంకర్'లో ప్రత్యేక పాత్ర



మెగాస్టార్ చిరంజీవి స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ క్రేజీ ప్రాజెక్టు భోళాశంకర్.. ఈ మెగా మాసివ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను రామ బ్రహ్మం సుంకర అత్యంత భారీగా నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో ప్రముఖ నటీనటులు కీలకపాత్రల్లో కన్పించనున్నారు. తమన్నా హీరోయిన్, కీర్తి సురేష్ మెగాస్టార్‌కు సిస్టర్ పాత్రలో నటిస్తోంది.. కాగా నటుడు సుశాంత్ ఈచిత్రంలో చాలా ప్రత్యేకమై లవర్‌బాయ్ తరహా పాత్రలో నటిస్తున్నట్టు మేకర్స్ శనివారం సాయంత్రం ప్రకటించారు. సుశాంత్ పుట్టిన రోజు సందర్భంగా ఈ విషయాన్ని తెలిపారు. సుశాంత్ లీడ్ రోల్‌సతోపాటు ఇతర హీరోల సినిమాల్లో కీలకపాత్రలను ఎంపిక చేసుకుంటున్నారు. ఈచిత్రంలో సుశాంత్ పాత్ర చాలా కీలకంగా ఉంటుంది. క్రియేటివ్ కమర్షియల్స్ తో కలిసి అనిల్ సుంకర ఎకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది..

# 'అల్లరి' నరేష్ 'ఉగ్రం' ఫస్ట్‌సింగిల్

'నాంది' మూవీతో కమర్షియల్ హిట్ అందించిన అల్లరి నరేష్, విజయ్ కనకమేడల మరో యూనిక్ ఇంటెన్స్ మూవీ ఉగ్రం..తో వస్తున్నారు. అల్లరి నరేష్‌ను ఫెరోషియస్ పోలీస్‌గా చూపించిన ఉగ్రం టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు.



ఈచిత్రం ఫస్ట్ సింగిల్ దేవేరి..ను మార్చి 19న విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించారు.. వర్షం పడుతుండగా అల్లరి నరేష్, మిర్నా బైక్‌పై కూర్చొని ఉన్న అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను చూస్తుంటే దేవేరి ఒక అందమైన రొమాంటిక్ మెలోడీ అన్పిస్తోంది. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఉగ్రంను షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. తూమ్ వెంకట్ కథ అందించారు.. అబ్బూరి రవి డైలాగులు రాశీరు. ఈ ఏడాది వేసవిలో సినిమాను థియేటర్లలో విడుదల చేస్తున్నారు.

# ప్రేక్షకుల ముందుకు 'హెబ్బులి'

ఎం మోహన శివకుమార్ సమర్పణలో సిఎంబి ప్రొడక్షన్స్ పతాకంపై కిచ్చ సుదీప్, అమలాపాల్ జంటగా ఎస్‌కృష్ణ దర్శకత్వంలో సి.సుబ్రహ్మణ్యం నిర్మించిన కమర్షియల్ యాక్షన్ థ్రిల్లర్ హెబ్బులి.. ఈచిత్రం కన్నడలో విడుదలై మంచి హిట్ అందుకుంది.. ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా



తెలుగులో ఈనెల 31న గ్రాండ్‌గా విడుదల కానుంది.. నిర్మాత సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్ సీకెన్సులు, రొమాంటిక్ యాంగిల్‌లో కూడిన మంచి కమర్షియల్ ఓరియెంటేషన్ కంటెంట్ ఉందన్నారు.కన్నడలో విడుదలై పెద్ద సంచలన విజయం సాధించిదని తెలిపారు. ఇపుడు తెలుగులో విడుదల చేస్తున్నామని అన్నారు. ఈనెల 31న తెలుగులోగ్రాండ్‌గా విడుదల చేస్తున్నామని తెలిపారు. అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు.

# దేవరాజ్ తనయుడు హీరోగా.. 'వైరం'

యువాన్స్ నాయుడు సమర్పణలో శ్రీఫ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి పిక్చర్స్ సంస్కృతి ప్రొడక్న్స్, సర్తాక్ పిక్చర్స్ బ్యానర్పలై దేవరాజ్ తనయుడు ప్రణం దేవరాజ్ హీరోగా పరిచయం అవుతున్న ఈసినిమాకు సాయి శివం జంపాన దర్శకత్వంవ హిస్తున్నారు.. కె.మల్లికార్జున నిర్మిస్తున్న చిత్రం వైరం..టీజర్‌ను విడుదల చేశారు. ముఖ్యఅతిథిగా సీనియర్



నటుడు దేవరాజ్, చంద్ర దేవరాజ్ చేతులమీదుగా శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి బ్యానర్‌లోగోను లాంచ్ చేశారు. బెనర్జీ, కాశీవిశ్వనాథ్ చేతులమీదుగా వైరం టీజర్‌ను విడుదల చేశారు. దేవరాజ్ మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులు తనను ఎంతాగానో ఆదరించారని, ఇపుడు వస్తున్న నాకుమారుడిని కూడ అదేవిధంగా ఆదరించాలని కోరుకుంటున్నానని అన్నారు. దర్శకుడు చెప్పిన కథ బాగా నచ్చిందన్నారు.. మేకర్స్‌కు మంచి పేరుతీసుకురావాలన్నారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాత జె.మల్లికార్జున, చిత్ర దర్శకుడు సాయి శివన్ జంపాన, చిత్ర హీరో ప్రణం దేవరాజ్, కోప్రొడ్యూసర్ అరిసిరాల కల్యాణ్ శాస్త్రి, నటుడు విన్ను మద్దిపాటి, కాశీ విశ్వనాథ్, బెనర్జీ, గరుడ రామ్, హీరోయిన్ మోనాల్ మాట్లాడారు.




# దిల్ రాజుసార్ అభినందనలు మర్చిపోలేనివి



దిల్ రాజు సారధ్యంలో శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హర్షిత్, హన్షిత నిర్మించిన చిత్రం బలగం.. మార్చి 3న విడుదలైంది. మంచి హిట్ అందుకుంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. ఈసందర్భంగా హర్షిత్, హన్షిత మాట్లాడుతూ, ఈ చిత్రం సక్సెస్‌ను బాగా ఎంజాయ్ చేస్తున్నామని అన్నారు.. ఏదైనా సరే కొత్తగా ట్రై చేయాలనేదే మా ప్రయత్నం అననఆనరు. వేణు కథ చెప్పినపుడు మన ఊరిలో జరిగే పరిస్థితులన్నీ గుర్తుకొచ్చాయన్నారు. గైడెన్స్ పాయింట్‌ఆఫ్ వ్యూలో రాజుగారు, శిరీష్‌గారు సలహాలు తీసుకునేవాళ్లమని కానీ ఫైనల్ నిర్ణయం మా ఇద్దరిదే అన్నారు. రాజుగారు చాలా సార్లు సినిమాను చూశారని, మా ఇద్దరినీ హత్తుకుని ఎంత గొప్ప సినిమా తీశారో మీకు తెలియటం లేదు. భవిష్యత్తులో మీరు ఎన్ని గొప్ప సినిమాలైనా తీయొచ్చు కానీ ఇది మాత్రం ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నారు. మా బ్యానర్‌లో న్యూ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి ఎపుడూ సిద్ధమే అన్నారు. అందుకు ఓ టీం కూడ ఉందన్నారు.

# రాహుల్ సిప్లిగంజ్ 'ఓ సుందరి' పాట రిలీజ్



హిట్ చిత్రాలతోపాటు వెబ్‌సిరీస్‌ల్లోనూ నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న నవీన్ బేతగంటి దర్శకుడిగా మారి తెరకెక్కిం చిన చిత్రం రామన్న. యూత్ సిల్లీమాంక్స్ స్టూడియోస్ సమర్పణ లో ఫైర్‌ఫ్లై ఆర్ట్స్ పతాకంపై రూపొందిన ఈచిత్రానికి రజనీ నిర్మాత.. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఎంటర్‌టైనింగ్ పొలిటికల్ డ్రామాగా ఈచిత్రాన్ని తెరకెక్కిం చారు.. చిత్రీకరణ పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది.. ఈమూవీపై ఇప్పటికే మంచి అంచనాలున్నా యి.. తాజాగా ఓలిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. ఈచిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది.. అనిల్‌గేల, శ్రీకాంత్ అయ్యంగార్, తాగుబోతు రమేష్, రోహిణి తదితరులు నటిస్తున్నారు.




ప్రముఖ ఓటిటి జీ5 ఛానల్‌లో మార్చి 3నుంచి స్ట్రీమింగ్ అవుతున్న పీరియాడిక్ డ్రామా వెబ్‌సిరీస్. 'తాజ్ డివైడెడ్ బై బ్లడ్'.. ఈసిరీస్‌ను కాంటిలో పిక్చర్స్ రూపొందింది.. ఇందులో స్టార్ హీరోయిన్ ఆదితిరావు హైదరి ప్రధానపాత్రలో నటిం చారు. ఈ సిరీస్ గురించి అదితిరావు హైదరి చాలా ఆసక్తికరమైన విషయాలు వెల్లడిం చారు.. అనార్కలి పాత్ర నా దగ్గరకు వచ్చి నపుడు నేను చేయగలనా..అని ఆలోచిం చాను.. అయిదే దర్శకుడు నాపై నమ్మకం ఉంచినందుకు చాలా ఆనందం అన్పించింది.. ఆ సమయంలో నేను చేయనని చెబితే వారు ఒప్పుకునేలా లేరు కూడ.. మొగల్ ఈ ఆజామ్ కు భిన్నమైన కోణంలో ఈసినిమా చెప్పబడుతుందని వారు ఆ సమయంలో చెప్పారు.. అయితే కొందరు మధుబాలగారితో నన్ను ప్రేక్షకులు పోల్చి చూసుకుంటారు. కాబట్టి ఆలోచించుకో అని అన్నారు. నిజంగానే అలాంటి పోలికలను ప్రేక్షకులు చూస్తే వాటిని ఆశీర్వాదంగానే చూస్తాను. ఏపాత్ర అందరూ అనుకున్నంత సులభమైతే కాదు.. తెలుగులో నేను నటించిన సమ్మోహనం మూవీలోని పాత్రకూడ చాలా ఛాలెంజింగ్‌గా ఉండింది.. ఓ నటిగా దర్శకుడు ఏం అనుకుంటున్నారో దాన్ని మనం ప్రజెంట్ చేయగలగాలి.. ఏదోపాత్ర ఉంది కదా చేసేద్దాం అనే కోణంలో కాకుండా దాన్ని మనం పూర్తిగా స్వీకరించి స్క్రీన్‌పై ప్రజెంట్ చేసినపుడు ప్రజల హృదయాల్లో చాలా రోజులపాటు గుర్తుండిపోతాం.. నేను నా పనిని ప్రేమిస్తున్నాను.. అందుకనే నా పాత్రలు వాటికి సంబంధించిన పెర్ఫామెన్స్‌ల్లో పూర్తిగా లగ్నమైపోతాను.. తాజ్ డివైడెడ్ బై బ్లడ్ సిరీస్‌లో నేను చేసిన అనార్కలి పాత్ర నాకు పూర్తిగా ఛాలెంజింగ్‌గా ఉంటుంది. ఎందుకంటే అదొక చారిత్రాత్మక పాత్ర. అందులో మనం క్రియేటివితో పాటు మన ఊహాత్మకతను కూడ జోడించాల్సి ఉంటుంది.. అనార్కలి పాత్రను సరికొత్తగా చిత్రీకరించిన విధానం నాకు నచ్చింది.. సుతిమెత్తని మనస్తత్వం ఉన్న అమ్మాయి.. ఆమెకు ఆమే అందమైన భూషణం. .అందుకే ఆమెచాలా ప్రత్యేకంగా అన్పిస్తుంది.. నా దృష్టిలో ప్రేమను మంచి శక్తివంతమైన అంశం ఇంకోటి ఉండదు. అనార్కలి పాత్రలో నటించటం వల్ల నేను ప్రత్యేకంగా అర్థం చేసుకున్నది అదే. మనసుకు ఏం అన్పిస్తే అది చేసేటపుడు అసలు భయం ఉండదు.. మన కలలను సాకారం చేసుకోదగ్గ స్వేచ్ఛ ఉండటాన్ని మించిన అదృష్టం మరొ కటి ఉండదు. నేను నా పట్ల దయతో ఉండను. ఎల్లప్పుడూ కఠినంగానే వ్యవహరిస్తుంటాను. స్వీయ విమర్శలు ఎక్కువగా చేసుకుంటాను.. ఎప్పటికపుడు నన్ను నేను బెటర్‌గా చూసుకోవాలను కుంటాను..

# విశ్వక్‌సేన్ పూర్వ జన్మసుకృతం: ఎన్టీఆర్

విశ్వక్‌సేన్ తొలిపాన్‌ఇండియా మూవీ దాస్కా ధమ్కీ.. విశ్వక్‌సేన్ ఈచిత్రానికి హీరో, దర్శకుడు, నిర్మాత కూడ. ఈచిత్రంలో విశ్వక్‌సేన్‌కు జోడీగా నివేదా పేతురాజ్ నటిస్తోంది.. ఇప్పటికే విడుదల చేసిన పాటలు చార్ట్‌బస్టర్‌గా నిలిచాయి.. ఇటీవలే విడుదలైన ట్రైలర్‌కుమంచి స్పందన వచ్చింది.. ఈనెల 22న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు.. ఆర్‌ఆర్‌ఆర్ మూవీ ఆస్కార్ అందుకుందంటే దానికి కారణం కీరవాణి, రాజమౌళి, చంద్రబోస్, రాహుల్, కాలభైరవ, ప్రేమ్‌రక్షిత్ ఎంతకారకులో



వీరందితోపాటు తెలుగు చిత్రసీమ, భారత చిత్ర సీమ అంతే కారణం అన్నారు. విశ్వక్ ప్రతిభా పాటవాలు తెలిసిందే అన్నారు. ఇంత తక్కువ సమయంలో అంత పరిణితి అందరికీ సాధ్యపడదు అన్నారు. ఇది విశ్వక్ పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈచిత్రం గొప్ప విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, ఎన్టీఆర్‌గారు ఇక్కడకు వచ్చింది నా ఒక్కడి కోసం కాదని, ఆయన అభిమాని కోసం ఇచ్చిన మాట కోసం సరిగ్గా నిద్రలేకపోయినా సరే వచ్చారని అన్నారు. ఈచిత్రాన్ని ఉగాదికి ఈనెల 22న విడుదల చేస్తున్నా మని అన్నారు. కార్యక్రమంలో నివేదా పేతురాజ్, కరాటే రాజు, ప్రసన్నకుమార్, హను రాఘవపూడి, హైపర్ ఆది, సంగీత దర్శకుడు లియోన్ జేమ్స్ తదితరులు మాట్లాడారు.

# సమ్మర్‌లో 'సామజవరగమనా'

సందీప్ కిషన్ హీరోగా విఐ ఆనంద్ దర్శకత్వంలో రూపొందుతున్న ఊరుపేరు భైరవకోన, శ్రీవిష్ణు హీరోగా రామ్ అబ్బరాజు దర్శకత్వంలో తెరకెక్కిన సామజవరగమనా.. చిత్రాలను హాస్య మూవీస్ బ్యానర్‌పై అనీల్ సుంకర సమర్పణలో నిర్మిస్తున్నారు రాజేష్ దండా.. ఈరెండు చిత్రాల విశేషాలను మీడియాతో ఆయన పంచుకున్నారు. ఆయన మాటల్లోనే.. స్వామిరారా చిత్రంతో దర్శకుడిగా నా ప్రయాణం మొదలైంది.. దాదాపు 82 చిత్రాలకు డిస్ట్రిబ్యూటర్‌గా చేశాను. సందీప్ కిషన్ గారితో ఉన్న పరిచయం వల్ల కేరాఫ్ సూర్య సినిమాకు కోప్రొడ్యూసర్‌గా చేశాను.. తర్వాత ఒక్కక్షణం, నాంది సినిమాలకు కోప్రొడ్యూసర్‌గా చేశాను.. నాంది విడుదల తర్వాత మనమే ఎందుకు నిర్మాతగా చేయకూ దదని అన్పించింది. .టైగర్‌సినిమా నుంచి సందీప్ కిషన్, విఐ ఆనంద్ నాకు మంచి ఫ్రెండ్స్.. అలా హాస్య మూవీస్ బ్యానర్ స్టార్ట్ అయ్యింది.. అనిల్‌సుంకర గారి సపోర్ట్‌తో మరో రెండు



సినిమాలు స్టార్ట్ అయ్యాయి.. సామజవరగమనా సమ్మర్‌లో విడుదల అవుతుంది.. ఊరు పేరు భైరవకోన చాలా పెద్ద స్కిల్‌లో సూపర్ నాచరల్ ఫాంటసీగా చేస్తున్నాం.. చాలా సీజీ వర్క్ ఉంటుంది.. జూలై లేదా ఆగస్టులో విడుదలకు ప్లాన్‌చేస్తున్నాం.. ఊరు పేరు భైరవ కోనలో గ్రాండ్ విజువల్స్, ఫన్, మంచిపాటలు ఉంటాయి. మంచి కమర్షియల్ సినిమా.. టైటిల్ విషయంలో అన్నీ కథ ప్రకారం కుదురుతున్నాయి.. సామజవరగమనా.. క్యాచీగా ఉంటుందని టైటిల్ పెట్టాం.. ఉగాదికి ఒక పాటను రిలీజ్ చేస్తన్నా. నా వరకు ప్రొడక్షన్ బావుందని భావిస్తున్నాను.. మనకి నచ్చినకథని నిర్మించామనే తృప్తి ఉంటుంది.. ఆగస్టులో నరేష్‌గారితో సోలోగా ఒక సినిమా చేయబోతున్నా.. సుబ్బుగారు దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీవిష్ణుతో మరో సినిమా చర్చలో ఉంది.. సాయిధరమ్‌తేజ్ గారు నాకు ఇష్టమైన హీరో. ఆయనతో ఒక సినిమా చేయాలని ఉంది.. నాంది దర్శకుడు విజయ్ కనకమేడలతో కూడ ఒక సినిమా చేయాలనే ఆలోచన ఉంది.

# విజయ్ అంతోనీ 'బిచ్చగాడు -2'

వైవిధ్యమైన సినిమాలతో తమిళ్‌లో తనదైన శైలిలో రాణిస్తున్న హీరో విజయ్ అంటోనీ.. బిచ్చగాడు మూవీతో తెలుగులోనూ స్టార్డమ్ తెచ్చుకున్నారు ఈ మూవీ అయనికి తిరుగులేని మార్కెట్‌ను ఇచ్చింది. ప్రస్తుతం బిచ్చగాడుకు సీక్వెల్‌గా మరో సినిమాతో రాబోతున్నారు. విజయ్ ఈచిత్రాన్ని తనే నిర్మిస్తూ డైరెక్టు చేస్తుననఆనరు. దర్శకత్వంతోపాటు, సంగీతం, ఎడిటింగ్



బాధ్యతలు కూడ ఆయనే నిర్వహిస్తున్నారు.. బిచ్చగాడు2 అనే టైటిల్‌తో పాటు బికిలి అనే టైటిల్‌కూడపెట్టారు.. అయితే ఈ బికిలి అనే పదానికి అర్థం చెప్పారు.. లేటెస్ట్ ఈ మూవీ నుంచి లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. బిచ్చగాడు విడుదలైన అన్ని భాషల్లోనూ బ్లాక్‌బస్టర్ హిట్ అయిన సంగతి తెలిసిందే.. దీంతో రెండు భాగంపై భారీ అంచనాలున్నాయి.. త్వరలో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈచ్త్రిరం ఈ వేసవి బరిలోనే విడుదల కానుంది..

# యోగేశ్వర్, అతిధి జంటగా 'పరారీ'

శ్రీ శంకర్ ఆర్ట్స్ బ్యానర్‌లో గాలి ప్రత్యూష సమర్పణలో యోగేశ్వర్ అతిది జంటగా , సాయి శివాజీ దర్శకత్వంలో జివివి గిరి నిర్మించిన చిత్రం పరారీ.. ఈచిత్రం నుంచి విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. అన్ని కార్యక్రమాలను పూర్తిచేసుకుని ఈచిత్రం మార్చి 30న



విడుదల కానుంది.. ఈ సందర్భంగా యూనిట్ ప్రీరిలీజ్ ప్రెస్‌మీట్ నిర్వహించింది.. ముఖ్యఅతిథిగా ప్రముఖ రాజకీయ నేత అంజన్‌కుమార్ యాదవ్ సీనియర్ నటుడు సుమన్, ప్రసన్నకుమార్ ట్రైలర్‌ను విడుదల చేశారు. దర్శకుడు చంద్రమహేష్, నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, ప్రతాని రామకృష్ణగౌడ్‌లు థియేట్రికల్ ప్రోమోను విడుదల చేశారు. నటి కవిత సాంగ్ ప్రోమోను విడుదల చేశారు.. కార్యక్రమంలో సిహెచ్ హనుమంతరావు, గాలి అనిల్‌కుమార్, రవతు కనకయ్య, పొన్నం ప్రభాకర్,.అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలతోనే ఆహారభద్రత సవాళ్లకు పరిష్కారం

## మిల్లెట్స్ సదస్సులో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మార్చి 18:** ఆహారభద్రత సవాళ్లను అధిగమించేందుకు చిరుధాన్యాలు ఎంతో సహకరిస్తాయని ప్రధానిమోడీ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి పోషక విలువలున్న చిరు,తృణధాన్యాలను అభివృద్ధి చేసేందుకు వ్యవసాయ రంగ శాస్త్రవేత్తలు మరింతగా శ్రమించాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రపంచ చిరు ధాన్యాల సదస్సును ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాల అభివృద్ధికి భారత్ చేసిన కృషికి ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు లభించిందని, ఐక్య రాజ్యసమితి 2023 సంవత్సరాన్ని చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందని ఆయన గుర్తుచేసారు. చిరుధాన్యాలకు మరింత ప్రోత్సాహం కల్పించేందుకు ఈ తృణ ధాన్యాల ఉత్పత్తిని ప్రపంచ వ్యాప్తంగా ఒక ఉద్యమంగా ప్రచారం నిర్వహించాల్సి ఉందన్నారు. ప్రతికూల వాతావరణంలో కూడా చిరుధాన్యాలు సులువుగా వృద్ధిచెందుతాయని, ఎలాంటి ఎరువులు రసాయనాలు లేకుండానే పండించవచ్చని ప్రధాని పేర్కొన్నారు. భారత్‌లోని చిరుధాన్యాల మిషన్ దేశంలోని 2.5 కోట్ల సన్న చిన్నకారు రైతులకు ప్రయోజనకారి అవుతున్నదని గుర్తు చేసారు. జాతీయస్థాయి ఆహార ఉత్పత్తుల్లో చిరుధాన్యాలు ఐదునుంచి ఆరుశాతం వాటాతో ఉన్నాయని, ఈ వాటాను మరింతగాపెంచేందుకు వ్యవసాయ రంగ శాస్త్రవేత్తలు మరింతగా శ్రమించాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా ఇందుకోసం ఆహారశుద్ధిరంగాన్ని ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహ పథకం అంటే పిఎల్ఐ స్కీంలో చేర్చిందని అన్నారు. చిరుధాన్యాల ఆధారిత ఉత్పత్తులను ఎక్కువ తయారీకి ఈపరిశ్రమలకు ఈ ప్రయోజనాలు



ఎంతో దోహదకారి అవుతాయన్నారు. ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా చిరుధాన్యాలు లేదా తృణధాన్యాలు పోషక విలువలున్న ఆహారాన్ని ప్రజలకు అందించగలుగుతున్నాయన్నారు. భారత్‌ప్రతిపాదించిన చిరుధాన్యాల సంవత్సరం ప్రకటనను ప్రపంచంలోని 72 దేశాలు మద్దతిచ్చాయని, ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధుల సభ 2023ను అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందన్నారు. రాగులు, సజ్జ, జొన్నలు వంటి వాటితోపాటు వివిధ రకాల చిరుధాన్యాలు భారత్‌లో విస్తారంగా సాగవుతున్నాయన్నారు. భారత్‌లో ప్రస్తుతం 170 లక్షల టన్నుల చిరుధాన్యాలను ఉత్పత్తి చేస్తున్నారని, ఆసియాలో 80శాతం, ప్రపంచ ఉత్పత్తుల్లో 20శాతం వాటాతో ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా చిరుధాన్యాల దిగుబడులు హెక్టారుకు 1229 కిలోలుగా ఉన్నాయని, అదే భారత్‌లో అయితే హెక్టారుకు 1239 కిలోలు ఉందని మోడీ చెప్పారు. ఈసందర్భంగా ప్రధాని ఒక తపాలా బిళ్లతోపాటు, 75 రూపాయల కరెన్సీ నాణేన్ని కూడా విడుదలచేసారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 843, మృతి నలుగురు

### దేశంలో మొత్తం బాధితులు 4,46,94,349

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి 18:**భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 843 కేసులు నమోదయ్యాయి. మృతి నలుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,94,349కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,58,161 మంది కోలుకోగా 5389 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,799కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,39,252కి చేరగా, 79,89,796 మంది వరకు కోలుకున్నారు.1,48,427మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,32,110కి చేరింది. అందులో 67,58,852మంది కోలుకున్నారు.71,593మంది మరణించారు. కర్నాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,75,254కి చేరింది.అందులో 40,34,353 మంది కోలుకున్నారు.40,317 మంది మరణించారు. తమిళ నాడులో కరోనా బాధితుల సంఖ్య35,95,464కి చేరింది.అందులో 35,57,110 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.



ఎల్‌వీఎం-3 రాకెట్‌లో వన్‌వెబ్ ఉపగ్రహాలు

## 26న షార్ నుంచి 36 ఉపగ్రహాల ప్రయోగం

**శ్రీహరికోట (తడ), మార్చి 18 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి బాహుబలిగా పేరొందిన ఎల్‌వీఎం-3 రాకెట్ ప్రయోగానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 26న ఉదయం 9గంటలకు షార్‌లోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి 36 ఉపగ్రహాలతో ఈ రాకెట్ నింగికి ఎగరనుంది. విదేశీ ఉపగ్రహాల శ్రేణి వన్‌వెబ్ సిరీస్‌లో 36 ఉపగ్రహాలు ప్రయోగిస్తున్నారు. ఇదే తరహాలో గత ఏడాది మన ఎల్‌వీఎం3 రాకెట్ ద్వారా మరో 36 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చి ఉన్నారు. ఎల్‌వీఎం3 రాకెట్ భారత భవిష్యత్ ప్రయోగాలకు ఎంతో కీలకం కానుంది. ఈ తరహా రాకెట్ల తయారీ తర్వాతనే భారత్ స్వయంగా భారీ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి సునాయాసంగా చేరుస్తోంది. అత్యంత ప్రతిష్టాత్మకమైన చంద్రయాన్-3తో పాటు మానవ సహిత రాకెట్ గగన్‌యాన్‌ను సైతం ఈ ఎల్‌వీఎం3 రాకెట్ ద్వారానే ప్రయోగించడానికి ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం జరుగుతున్న ఎల్‌వీఎం3 రాకెట్ ప్రయోగ విజయాన్ని ప్రతి ఒక్కరూ ఆశిస్తున్నారు. బ్రాండ్‌బ్యాండ్ సేవలను మరింత మెరుగుపరచడానికి జన్‌వన్ కాన్స్టలేషన్ నెట్‌వర్క్ శాటిలైట్లను ప్రయోగించడానికి వన్‌వెబ్ ఇంటర్నెట్ సంస్థ మన రాకెట్‌ను ఎంచుకుంది. బ్రిటన్‌కు చెందిన వన్‌వెబ్ కంపెనీ ఈ తరహా ఉపగ్రహాలను ప్రపంచంలోని వివిధ రాకెట్ల ద్వారా పలు సార్లు ఉపగ్రహాలను తమకు ఉపయోగపడే అంతరిక్ష కక్ష్యలకు చేర్చుకొని బ్రాడ్‌బ్యాండ్ సేవలను ప్రపంచ వ్యాప్తంగా విస్తరించింది.

## రాజ్యాంగబద్ధ సంస్థలకు లక్ష్మణరేఖ మార్గనిర్దేశం



### కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరెన్‌రిజిజు

**న్యూఢిల్లీ, మార్చి 18:** రాజ్యాంగంలోని పొందుపరిచిన అంశాల్లో కొన్ని సంస్థలకు లక్ష్మణరేఖను నిర్దేశించిందని కార్య నిర్వాహక, న్యాయవ్యవస్థలకు సైతం ఈ లక్ష్మణరేఖ వర్తిస్తుందని, న్యాయమూర్తులు పరిపాల నాపరమైన నియామకాల్లో భాగస్వామ్యం తీసుకుంటే న్యాయవ్యవస్థపనులు ఎవరుచూస్తారని కేంద్ర న్యాయ శాఖమంత్రి కిరెన్‌రిజిజు ప్రశ్నించారు. సుప్రీంకోర్టు బెంచ్ ఎన్నికలసంఘంముఖ్య కమిషనర్, ఇతర కమిషనర్లనియామకానికి ప్రత్యేకప్యానెల్‌ఃనియమించాలని కేంద్రానికి సూచనలు ఇవ్వడంపై మంత్రి స్పందించారు. ప్రధాని, విపక్ష నేత, సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్ నేతృత్వంలోని కమిటీ చీఫ్ ఎలక్షన్‌కమిషనర్, ఎన్నికల కమిషనర్లనియామకాలను పర్యవేక్షించే విధంగా ప్యానల్ ఏర్పాటు చేయాలని సూచించింది. దీనిపై రిజిజు స్పందిస్తూ ఎన్నికల కమిషనర్ల నియామక విధానం రాజ్యాంగంలో పొందుపరిచారని, పార్లమెంటులో ఒక చట్టం తీసుకువచ్చి నియామకం జరుగుతుందని, ఆవిధానంలోనే నియామకం జరగాలని, అయితే పార్లమెంటులో చట్టం జరగలేదన్న అంశంతో తాను ఏకీభవిస్తానని కేంద్ర మంత్రి స్పష్టంచేసారు. సర్వోన్నత న్యాయస్థానం తీర్పును విమర్శించడంలేదని, ఈ తీర్పుపై పరిస్థితులు, ప్రభుత్వ కార్యాచరణపైనా తాను ముందుకు పోదలుచుకోలన్నారు. అయితే చీఫ్‌జస్టిస్ లేదా న్యాయమూర్తులు ప్రతి ముఖ్య నియామకంలో పాలుపంచుకుంటే న్యాయవ్యవస్థ పనివిధానం ఎవరు చూస్తారని, దేశంలో అనేక పాలనాపరమైన అంశాలున్నాయని, చెపుతూ న్యాయమూర్తులు ముందు న్యాయవ్యవస్థ పనుల్లో భాగస్వాములు కావాలని కోరారు. ప్రజలకు న్యాయంకలిగేవిధంగా వారు న్యాయపరమైన ఉత్తర్వులిచ్చేందుకే నియమితుల య్యారని పేర్కొన్నారు. న్యాయమూర్తులు పాలనాపరమైన వ్యవహారాల్లో జోక్యంచేసుకుంటే విమర్శలు ఎదుర్కొనాల్సి ఉంటుందని, ప్రాథమిక న్యాయసూత్రంపై రాజీ పడాల్సి ఉంటుందని, దీనివల్ల న్యాయపరమైన తీర్పులపై ప్రభావం పడుతుందని అన్నారు. పాలనాపరమైన వ్యవహారాల్లో జడ్జి భాగస్వామిగా ఉంటే ఏదైనా అదే వ్యవహారంపై విచారణజరిగితే నిష్పాక్షిక తీర్పును ఇవ్వగలరా, రాజీపడతారా అంటూ కిరెన్‌రిజిజు ప్రశ్నలు సంధించారు. అందుకోసమే రాజ్యాంగం స్పష్టమైన లక్ష్మణరేఖను పొందుపరిచిందని ఆయన అన్నారు. కార్యనిర్వాహక వ్యవస్థతోనే ఎన్నికల కమిషన్ల నియామకాలు జరుగుతున్నాయన్న పిటిషన్‌పై విచారణచేసిన సుప్రీం ధర్మాసనం ఏర్పాటుచేసే ప్రత్యేక కమిటీ సిఫారసులమేరకు రాష్ట్రపతి సిఇసి, ఇతర కమిషనర్లను నియమించడం రాజ్యాంగబద్ధం అవుతుందని తెలిపింది. జస్టిస్ కెఎంజోసెఫ్ అధ్యక్షతన ఉన్న ఐదుగురుసభ్యుల బెంచ్ పార్లమెంటులో ప్రత్యేక చట్టం తెచ్చేంతవరకూ ప్రత్యేక ప్యానెల్ ఆధ్వర్యంలోనే ఈనియామకాలు జరగాలని తీర్పు చెప్పింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 14వ తేదీతో ఎన్నికలకమిషనర్ అనూప్ చంద్రపాండే కమిషనర్‌గా దిగిపోతారు. ఆనాటికి ఆయనకు 65 ఏళ్లు వస్తున్నందున ఆయన పదవినుంచి తప్పుకోవాల్సి ఉంటుంది.

## హిమాచల్‌లో మందుబాబులకు షాక్

### మద్యం విక్రయాలపై గోసుంకం విధింపు



**సిమ్లా, మార్చి 18:** మందుబాబులకు హిమాచల్‌ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చింది. మందుబాటిళ్లపై గోసుంకం విధించింది. ఒక్కోబాటిల్‌పై పదిరూపాయలు సుంకం విధిస్తున్నట్లు బడ్జెట్‌లోప్రకటించింది రాష్ట్ర ఖజానాకు ప్రతి ఏటా అదనంగా ఈరూపంలో రూ.100 కోట్లు రాగలవని అంచనావేసింది. 2023:24 ఆర్థిక సంవత్సరంనుంచి ఈ సస్ విధిస్తున్నట్లు ముఖ్యమంత్రి సుఖ్‌విందర్‌సింగ్ సుఖు తెలిపారు. పాడిపరిశ్రమను అభివృద్ధిచేసేందుకు పాల ఉత్పత్తిదారుల ఆదా యాన్ని పెంచేందుకు ఆవు, గేదె పాలను కొనుగోలుచేయాలని హిమాచల్ ప్రభుత్వం ఇటీవలే నిర్ణయించింది ఈ క్రమంలోనే కౌసెస్ వసూలుచేసేందుకు బడ్జెట్‌లోప్రతిపాదించింది. హిమాచల్‌ప్రదేశ్ బడ్జెట్‌పరంగా రూ.53,413 కోట్లుగా బడ్జెట్ ఉంది. పాడిపరశ్రమను అభివృద్ధిచేసేందుకు హింగంగాప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకోసం 500 కోట్లు ఖర్చు చేస్తున్నారు. 2.31 లక్షలమందికి ప్రతినెలా రూ.1500 పింఛన్ అందిస్తామని ప్రకటించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 20వేల మంది బాలి కలకు విద్యుత్ స్కూటీల కొనుగోలు నిమిత్తం ఒక్కొక్కరికీ 25వేల రాయితీ అందిస్తామని ప్రకటించారు.

# 76 శాంపిల్స్‌లో కొవిడ్ ఎక్స్‌బిబి.1.16 వేరియంట్

### భారత్‌లోనే ఈ వేరియంట్ ప్రాబల్యం ఎక్కువ: ఇన్సాకాగ్ నివేదిక

**న్యూఢిల్లీ,మార్చి 18:** కొవిడ్‌నుంచి వెల్లువెత్తుతున్న ఉపవేరియంట్లు ఇపుడు భారత్‌ను కలవరపెడుతున్నాయి. కొవిడ్ ఎక్స్‌బిబి.1.16 వేరియంట్‌ను సేకరించిన 76 శాంపిల్స్‌లో గుర్తించినట్లు ఇన్సాకాగ్ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. కర్ణాటకలో 30, మహారాష్ట్రలో 29, పుదుచ్చేరిలో ఏడు, ఢిల్లీలో ఐదు, తెలంగాణలో రెండు, గుజరాత్‌లో ఒకటి, హిమాచల్‌ప్రదేశ్‌లో ఒకటి, ఒడిశాలో ఒకటి చొప్పున నమోదయినట్లు ఇండియన్ సార్స్‌కోవ్2 జెనోమిక్స్ కకన్సార్టియమ్ గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి. ఈ ఏడాదిజనవరినుంచేభారత్‌లో ఈ కొత్తవేరియంట్‌ను గుర్తించారు. సేకరించిన రెండుశాంపిల్స్‌లో ఈ వేరియంట్ ఉన్నట్లు తేలింది. అలాగే ఫిబ్రవరిలో 59 శాంపిల్స్‌లో ఈ వేరియంట్‌వైరస్ ఉందని ఇన్సాకాగ్ నివేదికల్లో తేటతెల్లం అయింది. మార్చినెలలో 15 ఎక్స్‌బిబి 1.16 వేరియంట్‌లను గుర్తించినట్లు ఈ విభాగంప్రకటించింది. కొడివ్ కేసులు ఇటీవలి కాలంలో ఈ వేరియంట్ వల్లనే పెరిగినట్లు చెపుతున్నారు. ఎయిమ్స్ మాజీ అధ్యక్షుడు డా.రణదీప్ గులేరియా మాట్లాడుతూ కొవిడ్‌కేసులు ఈ వేరి యంట్ వల్లనే పెరుగుతున్నాయని, ఇక ఇన్‌ఫ్లుయేంజా కేసులు హెచ్3ఎన్2 వల్ల పెరుగుతున్నట్లుప్రకటించారు. ఈ రెండింటికీ కూడా కొవిడ్ కట్టడిప్రమాణాలను విధిగా పాటించాల్సిందేనని వాటివల్లనే కొంత తగ్గుతాయని ఆయన అన్నారు. ప్రస్తుతంకేసుల తీవ్రత అంతగా లేదని,



భయపడాల్సిన అవసరం లేదని శ్వాసకోసవ్యాదులు, స్లీప్ మెడిసిన్‌డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ మాజీ ఎయిమ్స్ డైరెక్టర్ అయిన రణదీప్‌గులేరియా తెలిపారు. ఈవేరియంట్‌ను ఇపుడు 12 దేశాల్లో గుర్తించారని ఎక్కువ కేసులు భారత్‌లోను ఆ తర్వాత అమెరికా, బ్రూనై, సింగపూర్, బ్రిటన్‌లలో గుర్తించినట్లు తెలిపారు. భారత్‌లో 281 శాతం ఈకేసులుపెరిగాయని, 17శాతం కేసుల్లో గడచిన రెండువారాల్లో మరణాలు సంభవించినట్లు చిన్నపిల్లల వైద్యఅకాడమీ కన్వీనర్ విపిన్ ఎం వశిష్ట తెలిపారు. కాగా గడచిన 24 గంటల్లో కొవిడ్‌కేసులు 800వరకూ పెరిగాయి. 126 రోజుల తర్వాత శనివారం కేసులు ఒక్కసారిగాపెరిగి క్రియాశీలకేసులు 5389కి చేరినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ బులిటెన్ వెలువరించింది.

# ప్రపంచదేశాల్లో పెరుగుతున్న కరోనా వేరియంట్లు

### 68.24కోట్లకుపెరిగిన బాధితులు

### 68.18 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, మార్చి 18:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు కొత్తకొత్తవేరియంట్లతో మళ్లీప్రభలుతున్నాయి. ఇన్‌ఫ్లుయేంజా వైరస్, ఇటు కరోనా ఎక్స్‌బిబి వేరియంట్లుప్రపంచాన్ని మరోసారి ఆందోళనలతో ముంచెత్తుతున్నాయి. శనివారం నాటికి ప్రపంచదేశాల్లో 68.24 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.18 లక్షలమంది చనిపోయారు. మరో 40,194 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.53 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. యూరోప్ దేశాల్లో మొత్తం 24.72 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.25 లక్షలమంది చనిపోయారు. మరో 6458 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.13 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికాలో 12.52 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.17 లక్షలమందిచనిపోయారు. మరో 7427 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.07 కోట్లకుపైగా నమోదుకాగామరో 28.97 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.49 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.39 లక్షలమంది చనిపోయారు. మరో 15,527 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 19.95 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.81 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 13.51 లక్షలమందిచనిపోయారు. మరో 10,179 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,66,605 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది.

ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2,58,622 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4,66,997 మంది వైరస్ తీవ్రతతో ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు.19 ద్వీపకల్పదేశాల పరంగాచూస్తే మొత్తం 1.40 కోట్లమందికిపైగా బాధితులున్నారు. వారిలో ఇప్పటివరకూ 26,245 మంది మృతిచెందారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,39,906మంది ఇప్పటికీ ఆసు పత్రుల్లో చేరి వైరస్‌తో సతమతం అవుతున్నట్లు తేలింది.

# పాక్ మాజీ ప్రధాని ఇంట్లోకి చొరబడిన పోలీసులు

### లాఠీఛార్జి, పది మందికి గాయాలు, 30 మంది అరెస్టు

**లాహోర్, మార్చి 18:** అవినీతిఆరోపణల అభియోగాలపై విచారణ ఎదుర్కొంటున్న పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ కోర్టుకు వెళ్లిన సమయంలో పోలీసులు ఆయన ఇంట్లోకి ప్రవేశించారు. ఖాన్ సతీమణి బుష్రా బేగమ్ ఆసమయంలో ఇంట్లోనే ఉన్నారు. పోలీసులు బారికేడ్లను తొలగించి గేట్లను బద్దలుకొట్టుకుని ఇంట్లోకి ప్రవేశించారని ఇమ్రాన్ మద్దతుదారులు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో కనీసం పది మంది పటిఐ కార్యకర్తలు తీవ్ర గాయాలపాలయ్యారు. మరో 30 మందికిపైగా అరెస్టు అయ్యారని పిటిఐ ప్రకటించింది. తన సతీమణి ఒంటరిగా ఉంటున్న సమయంలో పంజాబ్ పోలీసులు తన జమాన్‌పార్క్ ఇంటిపై దాడిచేసారని ఇమ్రాన్ ట్వీట్ చేసారు.ఏ చట్టం పరిధిలో పోలీసులు ఇలా వ్యవహరించారని ప్రశ్నించారు. పరారీలో ఉన్న నవాజ్‌షరీఫ్‌ను అధికారంలోకి తెచ్చేందుకు క్విడ్‌ప్రోకో ఒప్పందం జరిగిందని, ఈ లండన్ ప్లాన్ ప్రకారమే పోలీసులు దాడులకు పూనుకుంటున్నారని ఆయన తన ట్వీట్‌లో విమర్శించారు. ఇమ్రాన్‌ను అరెస్టుచేసేందుకు పోలీసులు చేసిన యత్నాల్లో పిటిఐ మద్దతుదారులకు పోలీసులకు గడచిన కొద్దిరోజులుగా తీవ్ర స్థాయిలో ఘర్షణలు చెలరేగుతున్న సంగతి తెలిసిందే. అంతకుముందు ఈవారంలో సెక్యూరిటీ దళాలు భాష్పవాయుగోళాలు, జలఫిరంగులను ఖాన్ మద్దతుదారులపై ప్రయోగించారు. అరెస్టును అడ్డగించేందుకు జమాన్‌పార్క్ నివాసం చుట్టూ మోహరించడంతో పోలీసులకు పిటిఐ మద్దతుదారులకు తీవ్ర ఘర్షణలు చెలరేగిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే ఇస్లామాబాద్ హైకోర్టు ఖాన్‌పై జారీ



అయిన నాన్‌బెయిలబుల్ అరెస్టు వారంట్లను రద్దుచేసింది. ఆయనపై నమో దయిన అభియోగాలను సవాల్ చేసేందుకు జిల్లాకోర్టుకు హాజరయ్యేందుకు అవకాశం ఇవ్వాల్సిందేనని అబిప్రాయపడింది. విదేశీ ప్రముఖులనుంచి అందిన ఖరీదైన గిఫ్ట్‌లను తక్కువధరలకు తోషాఖానానుంచి పొంది అధిక ధరలకు విక్రయించారన్న ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. 2018 నుంచి 2022వరకూ ప్రధానిగా ఉన్న కాలంలో ఖాన్‌కు ఖరీదైన బహుమతులు అందాయి. విచారణలోభాగంగా ఇమ్రాన్ న్యాయవాది హైకోర్టుకుతమ క్లయింట్ విధిగా హాజరవుతారని అండర్ టేకింగ్ ఇచ్చారు. 2022 నవంబరులో ప్రచారంలో ఉండగానే ఇమ్రాన్ ఖాన్‌పై కాల్పులు జరిగి గాయపడిన సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేనంతగా తన ప్రాణాలకు ముప్పు ఏర్పడిందని ఈసందర్భంగా ఇమ్రాన్‌ప్రకటించారు. అవిశ్వాసం ఓటుతో ఇమ్రాన్ ఉద్వాసనకు గురయిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా ఆయనపై డజన్లకొద్దీ కేసులు కూడా నమోదయ్యాయి. ఓవైపు పొలిటికల్ డ్రామా మరోవైపు ఆర్థిక సంక్షోభం వంటి వాటితో ఇపుడు పాకిస్థాన్ అతలాకుతలం అవుతున్న సంగతి తెలిసిందే. ఐఎంఎఫ్‌నుంచి బెయిలౌట్ ప్యాకేజి అందకపోతే పాకిస్తాన్ మరింత సంక్షోభంలోకి వెళుతున్నదనడంలో సందేహంలేదు.

## కుప్పకూలుతున్న అమెరికా కుటుంబ వ్యవస్థ



### మెక్సికో అధ్యక్షుడు ఒబ్రడార్

**మెక్సికోసిటీ, మార్చి 18:** అమెరికాలో కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం అవుతోం దని ఈ వ్యవస్థ కూలిపోవడంవల్లనే మత్తు పదార్థాల వినియోగం పెరుగు తోందని మెక్సికో అధ్యక్షుడు ఇమాన్యుయెల్ లాపేజ్ ఒబ్రాడర్ వ్యాఖ్యలు చేసారు. అగ్రరాజ్య కుటుంబాల్లో తల్లితండ్రులు పిల్లల్ని చాలా చిన్న వయసులోనే వేరుగా బతకాలంటూ బయటకు పంపిచేస్తారని చెప్పారు. దీనితోకుటుంబసభ్యులు ఆత్మీపరామర్శకు దూరమైన అనేకమంది ఫెంట నైల్‌వంటి సింథటిక్ ఒపియాడ్ ఔషధాలకు బానిసలుగా మారుతున్నా రన్నారు. మత్తుకు బానిసలైపోయిన పలువురు అధిక మోతాదుల్లో ఫెం టనైల్‌వాడి ప్రమాదం కొనితెచ్చుకుంటున్నారని చెప్పారు. అమెరికాలో కుటుంబాలు కుప్పకూలుతున్నాయని, వ్యక్తిత్వం పెరిగిపోయిందని, అక్కడి కుటుంబాల్లో ప్రేమాభిమానాలు ఆత్మీయ ఆలింగనాలు, పరామర్శలు లేనే లేవని ఒబ్రడార్ అన్నారు. ప్రస్తుతం అమెరికాలో ఫెంటనైల్ దుర్వినియోగం కలకలం రేపుతోంది. మత్తుకోసం అనేక మంది ఈ డ్రగ్‌ను పరిమితికి మించి వాడి ఇబ్బందుల్లోపడుతున్నారు. ఈ డ్రగ్ వినియోగం కారణంగా ఏటా అగ్రరాజ్యంలో 70వేలమంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈక్రమంలో అమెరికా చట్టసభల సభ్యులు కొందరు మెక్సికో డ్రగ్స్ గ్యాంకులపై వేలెత్తి చూపిస్తున్నారు. అమెరికాకు ఫెంటనైల్ సరఫరాచేసే ఈ గ్యాంగుల పని పట్టేందుకు మెక్సికోపై సైన్యాన్ని కూడా ప్రయోగించాలని వారుప్రభుత్వానికి సూచించారు. అయితే తమ దేశంలో ఫెంటనైల్ సమస్య లేదని మెక్సికో అధ్యక్షుడు చెప్పారు. దేశంలో బలమైన కుటుంబ వ్యవస్థే ఇందుకు కారణ మన్నారు. అయితే అమెరికా మార్కెట్ ద్వారా భారీ లాభాలుచూస్తున్న నిందితులు మెక్సికోపై దృష్టిపెట్టలేదని అందువల్లనే మెక్సికోలో ఫెంటనైల్ సమస్య తక్కువగా ఉందని మార్కెట్‌నిపులు పేర్కొంటున్నారు.

## ఏప్రిల్ 1కన్నా ముందు పాఠశాలలు తెరవొద్దు

### సిబిఎస్‌ఇ బోర్డు హెచ్చరిక

**న్యూఢిల్లీ, మార్చి 18:** ఏప్రిల్ 1కన్నా ముందు పాఠశాలల్ని ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవొద్దని సిబిఎస్‌ఇ బోర్డు హెచ్చరించింది. 10, 12 తరగతులకు విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే క్లాసులు ప్రారంభిస్తున్నారని ఫిర్యాదులు అందడంతో ఈ హెచ్చరికలు జారీ చేసింది. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే కొన్ని సిబిఎస్‌ఇ పాఠశాలలు క్లాసులు ప్రారంభిస్తున్నాయని మా దృష్టికి వచ్చింది. నిర్దేశించిన సమయంకంటే ముందే సిలబస్ పూర్తి చేయడానికి ప్రయత్నించడం వల్ల విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతోంది. దాంతో, వాళ్లు తీవ్ర ఆందోళనకు గురవుతారు. ప్రశాంతంగా నేర్చుకోలేర్లు అని సిబిఎస్‌ఇ కార్యదర్శి అనురాగ్‌త్రిపాఠి పేర్కొన్నారు. జీవన నైపుణ్యాలు, ఆరోగ్యం, వ్యాయామం, సామాజిక సేవ, తదితర బోధనేతర అంశాలపై దృష్టి సారించేందుకు విద్యార్థులకు తగినంత సమయం ఇవ్వడం లేదని అనురాగ్‌త్రిపాఠి గుర్తు చేశారు. సిబిఎస్‌ఇ అనుబంధ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, యాజమాన్యాలు..బోర్డు జారీ చేసిన షెడ్యూల్‌ను కచ్చితంగా పాటించాల్సిందే. ఏప్రిల్ 1 నుంచి మార్చి 31 వరకు సిబిఎస్‌ఇ నిర్దేశించిన షెడ్యూల్ యథాతథంగా అమలు చేయాల్సిందేనని బోర్డు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. 10, 12 తరగతుల విద్యార్థులకు ప్రస్తుతం బోర్డు పరీక్షలు జరుగుతున్నాయి.పదోతరగతి పరీక్షలు మార్చి 21న,12వ తరగతి పరీక్షలు ఏప్రిల్ 5న ముగియనున్నాయి.



# పశ్చిమ హిమాలయ సరిహద్దుల్లో ఇప్పటికీ ఉద్రిక్తతలే

### భారత్‌చైనా మొహరింపులపై విదేశాంగమంత్రి జైశంకర్



**న్యూఢిల్లీ, మార్చి 18:** భారత్‌లోని పశ్చిమ హిమాలయాలప్రాంతంలోని లడక్‌వద్ద పరిస్థితిప్రమాదకరంగా ఉందని, భారత్ చైనాల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్ర రూపం దాలుస్తున్నట్లు భారత విదేశాంగ మంత్రి జైశంకర్ అప్రమత్తంచేసారు. మిలిటరీ దళాలు ఒకరికొకరు అత్యంత సమీపంలోకి వచ్చాయని కొన్ని ప్రాంతాల్లో ఘర్షణలకు కూడా దిగుతున్నట్లు సమాచారం ఉందని ఆయన అన్నారు. 2020 మధ్యస్తంలో ఈప్రాంతంలో రెండువైపులా కనీసం 24 మంద ఇసైనికులు చనిపోయారని, 11 విడతలకుపైగా జ.రిపిన దౌత్యపరమైన చర్చలు, మిలిటరీస్థాయి చర్చల వల్ల పరిస్థితి ఇపుడు కొంత సద్దుమణిగిందని తెలిపారు. మార్కింగ్‌లేని సరిహద్దువద్దనే ఈ ఉద్రిక్తతలు పెరుగుతున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. అణ్వాయుధ సంపత్తి ఉన్న ఈ రెండు ఆసియా దేశాలమధ్య సరిహద్దుల్లో తీవ్రస్థాయి ఉద్రిక్తతలు చెలరేగుతున్న సంగతి తెలిసిందే. అయితే పరిస్థితి మాత్రం ఇప్పటికీ ఉద్రిక్తంగానే ఉందని, మిలిటరీ విజిలెన్స్‌ప్రకారంచూస్తే రెండుదేశాల సైనికదళాలు అత్యంత సమీపంలోకి ఎదురెదురుగా వచ్చాయని ఆయన అన్నారు. పరిస్థితి ఇదేవిధంగా ఉంటే ప్రమాదకరమేనని ఆయన అన్నారు. సరిహద్దు సమస్య పరిష్కారం అయ్యేంతవరకూ భారత్‌చైనామధ్య సంబంధాలు సాధారణస్థాయికి రాలేవని, చైనాతో 2020 సెప్టెంబరులోజరిగిన ఒప్పందం ప్రకారం కొనసాగితే ఉద్రిక్తతలు సడలుతాయని ఆయన అన్నారు. ఎక్కువ ప్రాంతాలనుంచి రెండుదేశాలు సైనికదళాలను ఉపసంహరించుకున్నాయని, చర్చల ఫలితంగానే దళాలు వెనక్కివెళ్లాయన్నారు. అయితే ఇప్పటికీ కొన్ని పాయింట్లవద్ద దళాలు మొహరించే ఉన్నాయన్నారు. శాంతి సామరస్య వాతావరణాన్ని ఎప్పటికీ విఘాతం కలిగించలేమని, ఒప్పందాన్ని ఉల్లంఘించబోమని, అదే విధంగా పొరుగుదేశం కూడా కొనసాగాల్సి ఉంటుందని జైశంకర్ స్పష్టంచేసారు. చైనా కొత్త విదేశాంగమంత్రితో పరిస్థితిపై చర్చలు జరిపామని, ఆదేశ విదేశాంగమంత్రి క్విన్‌గాంగ్ జి20 దేశాల విదేశాంగమంత్రుల సమావేశానికి హాజరైన సందర్భంలో ఆయన్ను కలిసి చర్చించినట్లు తెలిపారు.

## తొమ్మిది కేసుల్లో ఇమ్రాన్‌కు ఊరట

**ఇస్లామాబాద్, మార్చి 18:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు హైకోర్టులో ఊరట లభించింది తొమ్మిదికేసుల్లో ఇమ్రాన్‌ను అరెస్టుచేయకుండా రక్షణ కల్పిస్తూ ఇస్లామా బాద్‌హైకోర్టు ఉత్తర్వులు జారీచేసింది. వీటిలో తోషాఖానా కేసు కూడా ఉంది. లాహోర్‌నుంచి ఇస్లామాబాద్‌లోని హైకోర్టుకు వెళుతుండగా ఆయన కాన్వాయ్‌లోని ఓ వాహనం రోడ్డుప్రమాదానికి గురయింది. దాంతో ఆయన కోర్టుకువెళ్లడం జాప్యంజరిగింది. తనను ఎలాగైనా అరెస్టుచేయించాలన్న పన్నాగంలో భాగంగానే ఈ చర్యలకు పాల్పడుతున్నారని ఇమ్రాన్‌ఖాన్ మండిపడ్డారు ఎన్నికల్లో తన పార్టీకి నాయకత్వం వహించకుండా చేయడమే ఈకుట్రవెనుక ప్రధాన లక్ష్యమన్నారు. ఇమ్రాన్‌ఖాన్‌ను అరెస్టుచేసేందుకు మూడురోజులుగా కాపుకాచిన పోలీసులు లాహోర్‌లో ఇమ్రాన్ ఇంటిగేటును ధ్వంసంచేసి లోపలికి ప్రవేశించారు. అయితే ఇమ్రాన్‌ఖాన్ అప్పటికే కోర్టుకు వెళ్లిపోయారు.

## ఆప్ ప్రభుత్వంపై బిజెపి 'అవిశ్వాసం'కుట్ర

### ఆప్ ఎంపి రాఘవ్‌చద్దా



**న్యూఢిల్లీ, మార్చి 18:** ఢిల్లీలోని ఆమ్ ఆద్మీప్రభుత్వాన్ని పడదోసేందుకు బిజెపి తమ ఎమ్మెల్యేలకు భారీ ఎత్తున సొమ్ములు ఆఫర్ చేస్తోందని ఢిల్లీముఖ్యమంత్రి ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్, ఎంపి రాఘవ్‌చద్దాలు ఆరోపించారు. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిప్రభుత్వాన్ని కూలదోయాలని ఎమ్మెల్యేలకు భారీ ఎత్తున ముడుపులు ఆఫర్ చేస్తోందన్నారు. ఆప్ రాజ్యసభ ఎంపి రాఘవ్‌చద్దా మాట్లాడుతూ బిజెపి తమ పార్టీ ఎమ్మెల్యేలకు రెండు ఆప్షన్లు ఇస్తోందని, కాషాయం పార్టీలోచేరడం లేదా సిబి ఐడి దర్యాప్తులతో జైలుకువెళ్లడం అని చెపుతోందని మండిపడ్డారు. కేజ్రీవాల్ ప్రభుత్వంపై బిజెపి అవిశ్వాసం ప్రవేశపెట్టేందుకు శతవిధాలా ప్రయత్నిస్తోందని అన్నారు. ఆప్‌కు అసెంబ్లీలో 62 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. బిజెపికి ఎనిమిది మంది మాత్రమే ఎమ్మెల్యే లున్నప్పటికీ ఎమ్మెల్యేలకు ఎరవేసి ప్రభుత్వాన్ని కూలగొట్టేప్రయత్నాలుచేస్తోందని వారు చెపుతున్నారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్రల్లో కూలగొట్టిన చందంగానే ఢిల్లీలో ఆప్‌ప్రభుత్వాన్ని కూలదోయాలని కుట్రలుచేస్తోందని, రాఘవ్‌చద్దా అన్నారు. ఢిల్లీలో ఒకదాని వెంట ఒకటి జరుగుతున్న ఎన్నికల్లో బిజెపి ఓటమి పాలవుతోందని, మా ఎమ్మెల్యేలకు హెచ్చరికలు అందుతున్నాయని, అనేకసార్లు ఇప్పటికే బిజెపి కుట్రలు విఫలం అయ్యాయని ఎమ్మెల్యేలనుప్రలోభ పెట్టలేదని వారన్నారు. శుక్రవారమే అసెంబ్లీ బడ్జెట్ సమావేశం ప్రారంభం అయింది. ప్రతిపక్షనేత రామ్‌వీర్‌సింగ్ బిధూరిమాట్లాడుతూ బిజెపి ఆప్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అవిశ్వాసతీర్మానాన్ని ప్రతిపాదిస్తోందని చెప్పారు.కాశ్మీర్‌లో బిజెపి కార్యకర్త పిఎంఒ అధికారిగా ఫోజులిస్తూ చెలామణీ అయ్యాడని, జడ్‌ప్లస్ కేటగిరీ భద్రత, రెండు జామర్ వాహనాలు, 50మంది గన్‌మెన్లతో ఫైవ్‌స్టార్ హోటల్‌లో బసచేస్తున్నాడని బిజెపి కార్యకర్త కావడంతో ఆతడిజోలికి దర్యాప్తుసంస్థలు వెళ్లడంలేదని రాఘవ్‌చద్దా అన్నాడు. జమ్ముకాశ్మీర్‌పోలీసులు ఇటీవలే గుజరాత్‌కు చెందిన ఒక బిజెపి కార్యకర్తను ఫైవ్‌స్టార్ హోటల్‌నుంచి అరెస్టుచేసారు. కేంద్రంలో అదనపు కార్యదర్శి హోదాలో ఉన్నానని, పూర్తిస్థాయి సెక్యూరిటీకవర్‌తో చెలామణి అయిన ఆతడిని బిజెపి ప్రభుత్వం ఏమీ చేయలేక పోయిందన్నారు. కోర్టు పత్రాలప్రకారం పటేల్ మూడోసారి జమ్ముకాశ్మీర్‌కు వచ్చాడని,ఈసారిపోలీసులకు పట్టుబడ్డాడని ఛద్దా చెప్పారు.

## అమెరికా నగరాలతో నిత్యానంద 'కైలాస'ఒప్పందాలు!

**వాషింగ్టన్, మార్చి 18:** వివాదాస్పద ఆధ్యాత్మిక గురు నిత్యానంద స్థాపించిన యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కైలాస దేశం అమెరికాలోని పలు నగరాలతో సాంస్కృతిక భాగస్వామ్య ఒప్పందాలను కుదుర్చుకుంది. కైలాస దేశంతో సోదరి నగరం పేరుతో ఒప్పందం చేసుకున్నట్లు న్యూజెర్సీలోని నెవార్క్ నగరం ఇటీవలే ప్రకటించింది. ఈ యేడాది జనవరి 12న నెవార్క్‌లోని సిటీహాల్‌లో ఒప్పందంపై సంతకాలు చేసినట్లు తెలుస్తోంది. అంతేగాక రిచ్‌మండ్, వర్జీనియా, డేటన్, ఒహాయో, బ్యూనాపార్క్, ఫ్లోరిడాలాంటి 30 నగరాలతో సాంస్కృతిక భాగస్వా మ్యాలను కుదుర్చుకున్నట్లు కైలాస దేశం వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. కాగా, ఉనికిలో లేని దేశంతో ఇలాంటి ఒప్పందాలేమిటని ఫాక్స్ న్యూస్ ఓ కథనంలో విమర్శించింది. నిత్యానంత బోల్తా కొట్టించిన నగరాల జాబితా పెద్దదేనని కూడా ఆ కథనం పేర్కొంది. భారత్‌లో బాలికలు, మహిళలపై అత్యాచారానికి పాల్పడి నట్లు నిత్యానం దపై కేసులు నమోదయ్యాయి.దాంతో, దేశం విడిచి పారిపోయిన నిత్యానంద ఈక్వె డార్ సమీపంలో ఓదీవినికొనుగోలు చేసి దాన్ని కైలాస దేశంగా ప్రకటించి సంచలనం సృష్టించాడు.

# రూ.20లక్షలు విలువైన మొబైల్‌ఫోన్లు బాధితులకు: జిల్లా ఎస్పీ రాధిక

## లాస్ట్ మొబైల్ ట్రాకింగ్ సిస్టమ్ ద్వారా 150 ఫోన్లు రికవరీ

## మలేసియా దేశం నుంచి సెల్‌ఫోన్‌ని రికవరీ చేసిన సైబర్ సెల్ సిబ్బంది



సెల్‌ఫోన్‌ను బాధితులకు అందచేస్తున్న జిల్లా ఎస్పీ రాధిక

**శ్రీకాకుళం, మార్చి 18 ప్రభాతవార్త:** సుమారు 20లక్షల రూపాయల విలువ కలిగిన 150 మొబైల్ ఫోన్లు శ్రీకాకుళం జిల్లా పోలీస్‌శాఖ వెబ్‌సైట్ 'లాస్ట్ మొబైల్ ట్రాకింగ్ సిస్టమ్' ద్వారా ఫోన్లు గుర్తించి, ఆయా రికవరీ చేసిన ఫోన్లు బాధితులకు జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక శనివారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేశారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో మొబైల్స్ పోగొట్టుకున్న బాధితుల పోలీసు స్టేషన్లుకు వెళ్లే పని లేకుండా జిల్లా ఐటి కోర్ టీమ్ రూపకల్పన చేసిన 'శ్రీకాకుళంపోలీస్ డాట్ ఇన్/మొబైల్ ట్రాకింగ్ అప్‌లోడ్' అధికార వెబ్‌సైట్ నందు పోగొట్టుకున్న ఫోన్ యొక్క సమాచారాన్ని బాధితులు రిజిస్ట్రేషన్ చేయడంతో జిల్లా సైబర్ సెల్ సిబ్బంది 150 ఫోన్లును గుర్తించారు. ఈ మేరకు బాధితులు అందరిని శనివారం జిల్లా పోలీసు కార్యాలయానికి పిలిపించి ఆయా ఫోన్లును ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మొబైల్ ఫోన్‌లో సెక్యూరిటీ లాకింగ్ లేకుండా ఎటువంటి విలువైన వ్యక్తిగత సమాచారాన్ని ఉంచరాదని సూచించారు. క్రెడిట్‌కార్డు, ఎటిఎం పిన్ నెంబర్లు, నెట్ బ్యాంకింగ్ వంటి వాటికి భద్రత పరమైన లాకింగ్ ప్రతి ఒక్కరూ తప్పకుండా వేసుకోవాలన్నారు. మీరు పోగొట్టుకున్న మొబైల్‌ఫోన్లు కొంత మంది తక్కువ ధరలకు ఇతరులకు అమ్మి వేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఇలా మన జిల్లా, రాష్ట్రం, దేశంలోనే కాకుండా ఇతర దేశాల నుంచి కూడా ఫోన్లు రికవరీ చేయడం జరిగిందని ఎస్పీ పేర్కొన్నారు. కావున మొబైల్ ఫోన్లు పోయినట్లయితే తక్షణమే శ్రీకాకుళం జిల్లా మొబైల్ లాస్ట్ ట్రాకింగ్ సిస్టం నందు రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా తక్కువ కాలంలోనే మీ ఫోన్లు రికవరీ చేయడానికి అవకాశం ఉందన్నారు. గతంలో రూ.12.50 లక్షల విలువైన 130 మొబైల్ ఫోన్లును అందజేశామని, ఇప్పటి వరకు 2 విడతల్లో కలిపి రూ. 32,50,000లు విలువ గల మొత్తం 280 ఫోన్లు బాధితులకు అందజేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. మిగతా ఫోన్లు కూడా వీలైనంత త్వరగా రికవరీ చేసి బాధితులకు అందజేసేలా కృషి చేస్తామని ఎస్పీ అన్నారు. సరైన పత్రాలు లేకుండా ఎవరూ మొబైల్ ఫోన్లు కొనవద్దని ప్రజలకు జిల్లా ఎస్పీ సూచించారు. అతి తక్కువ కాలంలోనే ఫోన్లు రికవరీ చేసి తమకు అందజేయడంతో బాధితులు జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపి ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఫోన్లు రికవరీలో ప్రతిభ కనబర్చిన సైబర్ సెల్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ టిపి విఠలేశ్వర్, ఎస్సై ప్రసాదరావు, ఎఎస్సై బి.రమేష్, సైబర్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైల్వే అభివృద్ధి పనులు పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, మార్చి 18 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో జరుగుతున్న రైల్వే అభివృద్ధి పనుల కారణంగా పలు పాసింజర్ రైళ్లను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గుంతకల్లు-రాయచూరు మధ్య తిరిగే నెంబర్ 07799 ప్రత్యేక ప్యాసిం జర్ రైలును బిజాపూర్-రాయచూరు మధ్య తిరిగే నెంబర్ 07663 ప్రత్యేక ప్యాసింజర్‌ను, నంద్యాల-కడప-నంద్యాల మధ్య తిరిగే నెంబర్ 07284/85 ప్రత్యేక ప్యాసింజర్ రైలు సర్వీసులను, రాయచూరు-గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్ 07800ఈ నెల 22వరకు, రాయ చూరు-బిజాపూర్‌మధ్య తిరిగేనెంబర్ 07664ప్రత్యేక ప్యాసిం జర్ రైలును ఈనెల 22వరకు రద్దు చేశారు.

# భక్తులకు ఎండనుంచి ఉపశమనం



**తిరుమల,మార్చి 18ప్రభాతవార్తప్రతినిధి:** అసలే వేసవి కాలం...ఆపై మండుతున్న సూర్యుడు ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతుండటంతో భక్తులకు ఎండవేడి నుంచి ఉపశమనానికి తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఆలయం ముందుభాగం, పరిసరాల్లో ,ఆలయ మాఢవీధుల్లో తెల్లని కూల్‌పెయింట్ వేసి భక్తులు నడిచేలా చూస్తున్నారు. ఇంకా కొన్నిచోట్ల కార్పెట్లు పరచి ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు తరచూ పైపులతో నీటిని చల్లుతున్నారు. దీనివల్ల భక్తులు పాదరక్షలు లేకుండా నడుస్తుండటంతో కొంత చల్లదనం కలిగిస్తున్నారు. ఇప్పుడు రానున్న ఏప్రిల్, మేనెలలో వేసవిసెలవుల రద్దీ, భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉండటంతో ఆలయానికి ఉత్తరం వైపు భక్తులు సేదదీరేందుకు వీలుగా తాతాల్కిక చలువపందిళ్ళు ఏర్పాటుచేస్తున్నారు. తిరుమలేశుని దర్శనానంతరం ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు ముఖ్యంగా మహిళలు, చంటిపిల్లల తల్లులు, వృద్ధులు కొంతసమయం కూర్చుని వెళుతున్నారు. దీంతో ఆలయానికి ఉత్తరంవైపు ప్రాంతంలో చలువ పందిళ్ళు ఏర్పాటు చర్యలు తీసుకున్నారు. భక్తుల కుటుంబాల్లో ఒకరిద్దరు లడ్డూలు తీసుకువచ్చేందుకు వెళ్తుండటంతో తిరిగి వచ్చే వరకు మిగిలిన భక్తులు ఇక్కడ కూర్చునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎండవేడిమినుంచి ఉపశమనం కలిగించేలా చూస్తుండటంతో భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఎట్టకేలకు భారీ క్రేన్ తొలగింపు



**తిరుమల,మార్చి 18ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోపల నుంచి హుండీ కానుకలను నూతన పరకామణి భవనానికి తరలించేందుకు రెండునెలల క్రిందట ఏర్పాటుచేసిన భారీక్రేన్‌ను శనివారం తొలగించారు. ఆలయానికి పడమరవైపు,నూతన ఉగ్రాణం సమీపంలో ఈ భారీ క్రేన్‌ను అమర్చారు. ఆలయంలోపల నుంచి హుండీ గంగాళాలను క్రేన్ ద్వారా వెలుపలకు తీసుకువచ్చి ఇక్కడ నుంచి బ్యాటరీ వాహనాలపై నూతన పరకామణికి తరలించే ఏర్పాట్లు చేశారు. అయితే ఈ క్రేన్ ఆలయానికి వెనుకవైపు పడమరభాగంలో,లడ్డూకౌంటర్లకు సమీపంలోనే ఉండటంతో కొంతవరకు ఆగమంప్రకారం ఇబ్బందిగానే భావించారు. దీంతో ఈ క్రేన్ అవసరాన్ని లేదని గుర్తించి శనివారం తొలగించారు. ప్రస్తుతం ఆలయం లోపల నుంచి గంగాళాలను శ్రీవారిసేవకులు,టిటిడి సిబ్బంది సాయంతో వెలుపలకు తీసుకువచ్చి ఇక్కడ నుంచి భారీ భద్రత నడుమ పరకామణికి తరలిస్తున్నారు.

# గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల ఫలితాలు మాకు హెచ్చరిక కాదు

## ప్రభుత్వ సలహాదారు సజ్జల



**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్తప్రతినిధి:** పట్టభద్రులు ఎంఎల్‌సీ ఎన్నికల్లో టీడీపీ,ఇతర పక్షాల మద్దతులో విజయం సాధించినందు వలన సీఎం జగన్‌కు ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారనే వాదన సరైందని కాదని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణుడు స్పష్టం చేసారు.ప్రజల్లో తమ పార్టీ బలీయంగా ఉందని ఒక విధంగా ఈ ఎన్నికలు నిరూపించాయన్నారు.ఎన్నికలు జరిగిన స్థానాలన్నింటిని కలిపి చూస్తే పట్టభద్రుల నియోజకవర్గంలో గెలిచిన ఎంఎల్‌సీ అభ్యర్థులకు టీడీపీ నుంచి వచ్చిన ఓట్లన్నింటి ఆ పార్టీ కావన్నారు.ఫలితాలను ఎప్పుడు ఎన్నికలు జరిగిన స్థానాలన్నింటిని కలిపి చూడాలన్నారు.ఏ రకంగాను ఈ ఎన్నికలు ప్రభుత్వ వ్యతిరేకతను ప్రతిఫలించవన్నారు.తాముగా విజయం సాధించలేని సీట్లు గెలిచి టీడీపీ సంబరాల చేసుకోవడంతోనే అంతా అయిపోలేదన్నారు.ఈ ఫలితాలను తాము హెచ్చరికగా భావించడం లేదన్నారు. ఈ ఓటర్లు మొత్తం సమాజాన్ని ప్రతిబింబించే పరిస్థితి లేదని తెలిపారు. ఒక వర్గం ఓటర్లును రాష్ట్రం మొత్తానికి ఎలా ఆపాదిస్తారని ప్రశ్నించారు.తాము అందించే సంక్షేమ పథకాల పరిధిలో పట్టభద్రుల ఓటర్లు లేరని తెలిపారు. యువతకు పెద్ద ఎత్తున రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్లు జారీ చేసామన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో సంఖ్యాబలం లేకపోయినా తెలుగుదేశం పార్టీ పోటీ చేసిందని, తెలంగాణలో చేసిన తరహాలోనే తెలుగుదేశం పార్టీ ప్రయత్నాలు చేయొచ్చునని ఎద్దేవా చేసారు. అనంతపురంలో రీకౌటింగ చేయాలని ఈసీకి ఫిర్యాదు చేసామన్నారు.

# సిఎం జగన్ ఢిల్లీ పర్యటనపై చర్చించాలన్న ప్రతిపక్షం

## తిరస్కరించడంతో వాకౌట్

## వివరణ ఇచ్చిన మంత్రి అంబటి రాంబాబు

**సచివాలయం, మార్చి18, ప్రభాతవార్త:** రాష్ట్ర శాసనమండలి 42వ సమావేశం 5వ రోజు శనివారం ఉదయం 10 గంటలకు ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు అధ్యక్షతన సమావేశం ప్రారంభం అయింది. సీఎం జగన్ ఆకస్మిక ఢిల్లీ పర్యటనపై చర్చ కోసం ప్రతిపక్ష సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తున్నట్టు ఛైర్మన్ ప్రకటించారు. రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రికి ఢిల్లీలో ప్రధానమంత్రి, తదితర మంత్రుల అపాయింట్‌మెంట్ దొరికినందున రాష్ట్ర సమస్యలపై నివేదించేందుకు ఢిల్లీ వెళ్లారని, రాష్ట్ర శాసనసభ సమావేశాలు ఈ నెల 24వ తేదీ వరకు కొనసాగుతాయని ఈ లోపులో సభ్యులు కోరిన మేరకు ఢిల్లీ పర్యటనపై ఒక ప్రకటన వెలువడుతుందని సభకు తెలిపారు. అయిన ప్రతిపక్ష సభ్యులు వినకుండా ఛైర్మన్ పోడియం వద్ద నినాదాలు చేస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. అనంతరం ఛైర్మన్ ప్రశ్నోత్తరాలు కార్యక్రమానికి అనుమతించారు. మొదటగా పంటల సమయంలో ఆర్బీకేల పాత్ర వైఎస్సార్ పంటల భీమా, ఈ క్రాప్ ద్వారా ప్రభుత్వం అందించిన సహాయంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సమాధానం ఇచ్చారు. వ్యవసాయం అనుబంధ కార్యక్రమాలతో రైతులకు సహకారాలు అందించడానికి రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని.. పంట నష్టం దెబ్బతిన్న సమయంలో రైతులకు ఆర్బీకేలు సహకారం అందించడం జరుగుతుందన్నారు. 2022-23 బడ్జెట్‌లో ధరల స్థిరీకరణ నిధికి రూ.3 వేల కోట్లు మొత్తాన్ని ప్రభుత్వంకేటాయించిన విషయం వాస్తవమేనా ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లాలోనే రూ.200కోట్లుపైబడి చెల్లించాల్సి ఉందన్న విషయం వాస్తవమేనా ఈ ఏడాది ధాన్యం కొనుగోలు కోసం వెచ్చించిన మొత్తం వివ రాలపై సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సమాధానం ఇచ్చారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్సీకి షాక్

## సీమలో ఫలించని వ్యూహం

## టిడిపిలో జోష్ నింపిన ఫలితాలు

## మూడు చోట్ల టిడిపి మద్దతుదారుల విజయం

**కడప, మార్చి 18 ప్రభాతవార్త బ్యూరో:** మరో ఏడాదిలో జరగనున్న శాసన సభ సార్వత్రిక ఎన్నికలకు సెమీ ఫైనల్‌గా భావించే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపాకు షాక్ తగిలింది. రాష్ట్రంలోని మూడు ఎమ్మెల్సీ స్థానాలను ఆ పార్టీ కోల్పోయింది. ముఖ్యంగా రాయలసీమలోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలు చేజారిపోవడం వైకాపాకు ఏ మాత్రం రుచించడం లేదు. అయితే సీమ తూర్పు, పశ్చిమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల్లో అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలవడం ఆ పార్టీ నేతలకు కొంత ఊరటనిచ్చింది. ఉపాధ్యాయ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల్లో కేవలం 30వేల లోపు ఓట్లు ఉండగా అందులో ఈసారి ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించారు. వీరి ఓట్ల వల్లె వైసిపి మద్దతుదారులు గెలుపొందారు. వచ్చే శాసన సభ ఎన్నికల ముందు మరే ఎన్నికలు లేకపోవడంతో ఎమ్మెల్సీ ఎన్నికలను ఆ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు మూడు పట్టభద్రుల స్థానాలను హస్తగతం చేసుకొని తమ పార్టీ పట్ల ప్రజల్లో వ్యతిరేకత లేదని సంకేతాలు పంపాలని ప్రయత్నించారు. ప్రతికూల ఫలితాలు రావడంతో ఖంగుతిన్నారు. రాష్ట్రంలోని మొత్తం 13 ఉమ్మడి జిల్లాలు ఉంటే 9 జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ రాయలసీమ జిల్లాలతో పాటు దక్షిణ కోస్తాలోని ప్రకాశం, నెల్లూరు జిల్లాలు కలసి ఉన్నాయి. ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తా ప్రాంతాలు ఒక ఎత్తైయితే రాయలసీమ జిల్లాలు వైసిపికి కీలకం. ఉత్తరాంధ్రలో 2,89,214 పట్టభద్రుల ఓట్లు ఉండగా 2,13,035 ఓట్లు పోలైనాయి. తూర్పుపట్టభద్రుల నియోజకవర్గంలో 3,81,181 ఓట్లకు గాను 2,69,339 ఓట్లు పోలైనాయి. అదే విధంగా పశ్చిమ రాయలసీమ స్థానంలో 3,30,121 ఓట్లు ఉండగా 2,45,576 ఓట్లు పోలైనాయి. వైకాపా కంటే 10 శాతం పైబడి ఓట్లతో టిడిపి అభ్యర్థులు గెలుపొందారు. ఉత్తరాంధ్ర నుంచి చిరంజీవులు 28వేలే పైచిలుకు ఓట్లు, తూర్పు రాయలసీమ నుండి కంచెర్ల శ్రీకాంత్ 34.110 ఓట్ల మెజా ర్టీతో గెలుపొందగా పశ్చిమ రాయలసీమ నుండి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తమ సమీప అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిపై 7,543 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. గత ఎన్నికల్లో ఇక్కడి నుంచి ప్రస్తుతం పోటీ చేసిన రవీంద్రా రెడ్డి తండ్రి వెన్నపూస వేణుగోపాల్ రెడ్డి వైకాపా మద్దతుతో గెలుపొందారు. ఎన్నికలు జరిగిన ప్రాంతాల్లో అధికార పార్టీకి చెందిన హేమాహే మీలు ఉన్నప్పటికి ఏ మాత్రం ప్రభావం చూప లేకపోయారు. ముఖ్యంగా ఎన్నికలు జరిగిన జిల్లాల నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బుగ్గన, కాకాని గోవర్ధన్ రెడ్డి, బొత్స సత్యనారాయణ, ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి, టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి వంటి నేతలు పన్నిన వ్యూహాలు విఫలమయ్యాయి. 9 జిల్లాల్లోని 108 నియోజకవర్గాల పరిధిలోని 7 లక్షలకు పైబడి విద్యావంతులు ఈ ఎన్నికల్లో తీర్పు ఇచ్చారు. ప్రభుత్వంపై వ్యతిరేకత ఈ ఎన్నికలు స్పష్టమవుతుంది. విశాఖపట్నం పరిపాలన రాజధాని విషయంలో కూడా ప్రతికూల ఫలితం వెల్లడైంది. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రతినెల జీతాలు ఆలస్యం కావడం కూడా ఈ ఎన్నికల్లో ప్రభావం చూపినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు దగ్గర నుంచి ఎన్నికల వరకు వాలంటీర్ వ్యవస్థపై అధికార పార్టీ నేతలు పెట్టుకున్న ఆశలు కూడా అడియాశలు అయ్యాయి. గత ఎమ్మెల్యే ఎన్నికల్లో కడప, కర్నూలు, నెల్లూరు జిల్లాల్లో అన్ని స్థానాల్లో గెలుపొందిన వైకాపా పట్టభద్రుల ఎన్నికల్లో పట్టు నిలుపుకోలేక పోయారు.

# దేశప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బిజెపికి బిఆర్‌ఎస్ ప్రత్యామ్నాయం

## దేశ ప్రయోజనాలకోసమే కెసిఆర్ పార్టీ

## తెలంగాణ మంత్రి సత్యవతిరాథోడ్



**తిరుమల,మార్చి 18ప్రభాతవార్తప్రతినిధి:** దేశప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ,కేంద్రంలోని బిజెపికి ప్రత్యామ్నాయంగా బిఆర్‌ఎస్ పార్టీని ఏర్పాటుచేశారని తెలంగాణామంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. దేశప్రజల ప్రయోజనాలను కాపాడటానికి బిఆర్‌ఎస్ సిద్దమైందన్నారు. దేశంలో రాజకీయ పరిణామాలు రానున్నాయని, కేంద్ర దర్యాప్తుసంస్థలను బిజెపి జేబుసంస్థలుగా మార్చుకుని సిబిఐ,ఈడిని ప్రయోగిస్తుందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ దేశప్రజల ప్రయోజనాలను కాపాడటంలో విఫలమయ్యారని విమర్శించారు. కేంద్రం తీరుపై నోరెత్తితే గొంతులను కేసులతో అణచివేస్తున్నారని ఆమె మండిపడ్డారు. తెలంగాణా ఉద్యమాన్ని కెసిఆర్ కొనసాగించి ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు చేసిన రీతిలోనే దేశప్రయోజనాలకోసం బిఆర్‌ఎస్ పార్టీని ఏర్పాటుచేశారన్నారు. అన్ని పార్టీలతో కలసి ముందుకు వెళుతున్నారని చెప్పారు. దేశప్రజలు మంచిజరగాలని కోరుకుంటున్నారని అన్నారు. తెలుగురాష్ట్రాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ప్రజలకు మంచిజరగాలని శ్రీవేంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు తెలంగాణామంత్రి సత్యవతి తెలిపారు. శనివారం ఉదయం ఆమె తెలంగాణా ఎమ్మెల్యే భేటి సుభాష్‌రెడ్డి, ప్రభుత్వ విప్ అరికెపూడి గాందీతో కలసి విఐపి బ్రేక్ దర్శనంలో తిరుమలేశుని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడిఅధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# శివయ్య సేవలో తెలంగాణ మంత్రి

**శ్రీకాళహస్తి,మార్చి 18 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతిగాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో తెలంగాణ నాయకులు హెచ్చుశాతం మంది పూజలు జరిపించుకుంటున్నారు. శనివారం తెలంగాణ కు చెందిన గిరిజన మహిళా సంక్షేమ మరియు ఛైల్డ్ వెల్ఫేర్ మంత్రి సత్యవతి రాథోడ్ కుటుంబసభ్యులతో వచ్చారు. వారికి దక్షిణ గోపురం వద్ద పిఆర్‌ఓ శ్రీనాథ్ వేదపండితులతో స్వాగతం చెప్పారు.ఆలయంలో నిర్వహించే పూజల్లో వారు పాల్గొన్నారు.పూజలు దర్శనం తరువాత గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.

# టిడిపిది అనైతిక విజయం

## ప్రజా మద్దతు వైసిపికే..!

## కౌంటింగ్ అక్రమాలపై న్యాయ పోరాటం చేస్తాం

## వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్న పూస రవీంద్రారెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్న పూస రవీంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి


**అనంతపురం సిటీ, మార్చి 18 ప్రభాతవార్త:** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ విజయవం అనైతిక విజయం అని వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్న పూస రవీంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డిలు విమర్శించారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల కౌంటింగ్ అనంతరం వారు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓట్లు ప్రతి రౌండులోనూ వైసీపీ అనుకూలంగా ఓటర్లు అందించారన్నారు. అయితే కౌంటింగ్ ప్రక్రియలో కొందరు అధికారులు టిడిపికి అనుకూలంగా వ్యవహరించి తమ ఓట్లను టిడిపి ఓట్లలో కలిపివేసి టిడిపి అభ్యర్థి గెలుపునకు సహకరించారన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో 8వ రౌండ్ కౌంటింగ్‌లో దీనిని గుర్తించి అభ్యంతరం వ్యక్తం చేయగా పొరపాటు జరిగిందని స్వయంగా జిల్లా కలెక్టర్ పొరపాటు జరిగిందని రాత పూర్వకంగా అంగీకరించారన్నారు. కేవలం 8వ రౌండ్‌లోనే కాకుండామిగతా రౌండ్లలో కూడా ఇదే విధంగా జరిగిందని రీ కౌంటింగ్ నిర్వహించాలని, తాము చేసిన అభ్యర్థనను ఎన్నికల అధికారి అంగీకరించక పోవడం దురదృష్టకరమన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో జరిగి అక్రమాలపై న్యాయ పోరాటం చేస్తామని వారు స్పష్టం చేశారు. అదే విధంగా మొదటి ప్రాధాన్యత ఓట్లలో తమను ఆదరించి స్పష్టమైన మెజార్టీని తనకు అందించి ఓటర్లు తమకు అండగా నిలిచారన్నారు. కేవలం పిడిఎఫ్, బిజెపిలతో అనైతిక పొత్తుతో టిడిపి అభ్యర్థి గెలుపొందారని, నైతిక విజయం తమదేనన్నారు. ఈ సందర్భంగా కౌంటింగ్ ప్రక్రియలో అక్రమాలు జరిగాయని, రీ కౌంటింగ్ నిర్వహించాలని, ఉయ్‌వాంట్ జస్టిస్ అంటూ పెద్ద ఎత్తున వైసీపీనేతలు నినాదాలు చేశారు. కార్యక్రమంలో వైసిపి నగరాధ్యక్షులు చింత సోమశేఖర్‌రెడ్డి, ఎస్సీ సెల్ నేత పెన్నోబిళేసు, విద్యార్థి సంఘం నేత చంద్రశేఖర్‌యాదవ్, వైసీపీ నాయకులు చంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిభావాన్ని పంచిన అఖండ హనుమాన్‌చాలీసా

**తిరుమల,మార్చి 18ప్రభాతవార్తప్రతినిధి:** లోకసంక్షేమాన్ని కాంక్షిస్తూ కలియుగవైకుంఠం తిరుమల కొండపై నాదనీరాజనం వేదికపై శనివారం మొదలుపెట్టిన అఖండహనుమాన్‌చాలీసా పారాయణం భక్తిభావాన్ని పంచింది. 24గంటలు పాటు చేపట్టే హనుమాన్‌చాలీసా అఖండపారాయణం శనివారం ఉదయం 9.30గంటలకు ప్రారంభమైంది. టిటిడి బోర్డు మాజీ సభ్యుడు, యుగతులసీ వ్యవస్థాపక అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అఖండ పారాయణంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, పండితులు,భక్తులు పాల్గొన్నారు. ఆస్థానమండపంలో కూడా హనుమాన్‌చాలీసా అఖండపారాయణం చేపట్టారు. తెలుగురాష్ట్రాలకు చెందిన 500మంది భక్తులు పాల్గొని ఏడుకొండల్లో అఖండ హనుమాన్ చాలీసా పారాయణంతో ప్రతిధ్వనింపజేశారు.

# దళారులపై నిఘా నేత్రం: అనుమానితులకు వార్నింగ్

## శ్రీకాళహస్తిలో ప్రత్యేక చర్యలు



**శ్రీకాళహస్తి,మార్చి 18 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయ కార్యనిర్వహణాధికారి వి కె సాగర్‌బాబు పరిపాలనపై దృష్టి సారించారు. తరచూ దళారులకు సంబందించిన విమర్శలు వెలువెత్తుతుండటంతో రద్దీ రోజుల్లో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసారు. తన సిబ్బందిని సిసి కెమెరాల ముందు కూర్చొని పరిశీలించాలని ఆదేశించారు.ఈ నేపథ్యంలో ఇఒ సిసి నిఘా కెమెరాల ముందు కూర్చొని పరిశీలనలుజరిపారు. అయితే 3వ గేటు వద్ద ఆరుగురు యువకులు దళారులుగా అనుమానించి వారిని అదుపులో తీసుకున్నారు.ఆలయం వద్దకు తీసుకొచ్చారు. తాము దళారులు కాదని వారు వివరణ ఇచ్చారు. దాంతో వారిని మందలించి పంపివేసారు.

**కార్‌పార్కింగ్‌ల వద్ద దళారుల తిష్ట:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులు గతంలో ఒక్క బిక్షాల గాలిగోపురం గుండానే ప్రవేశించే వారు.ప్రస్తుతం రెండవ గేటు శివయ్య గోపురం, 3వ గేటు మోక్ష గోపురం గుండా ఎక్కువ భాగం 4వ గేటు అయిన దక్షిణ గోపురం నుంచి ప్రవేశిస్తున్నారు. దిగువ సన్నిధి వీధి, సన్నిధి వీధుల్లోనే కార్ పార్కింగ్‌లు అన్ని కేంద్రీకరించబడ్డాయి. దాంతో వచ్చిన వారు ఇక్కడ తమ వాహనాలనుపార్కింగ్ చేస్తున్నారు.ఇది గమనించిన దళారులు తమ వ్యాపారానికి ఇది కేంద్రంగా ఎంచుకున్నారు. ముఖ్యంగా శివరాత్రిలో ధూర్జటి కళాప్రాంగణం నిర్వహిచే చోట కార్‌పార్కింగ్ దళారులకు కేంద్రంగా మారింది. దూర ప్రాంతాలనుంచి వచ్చి తమ వాహనాలను పార్కింగ్ చేసిన వారితో దళారులు ప్యాకింగ్' మాట్లాడుకుంటున్నారు.అక్కడ నుంచి తమ పరిధిలో లోపల ఉన్న వారితో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకుంటున్నారు.తమ సంకేతాల ద్వారా సమాచారం అందించి భక్తుల నుంచి దండుకుంటున్నారు.ఇలా దళారులు తమ దందాను విచ్చల విడిగా సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పత్రికల్లో తరచూ వస్తుండగా స్పందించిన ఇఒ సాగర్‌బాబు తమ సిబ్బందిని అప్రమత్తం చేసారు. శనివారం రద్దీగా ఉండటంతో ఇఒ ఆదేశాలతో పరిశీలనలు నిఘా పటిష్టం చేసారు.ఈ నేపథ్యంలో3 వ గేటు వద్ద ఆరుగురిని అదుపులో తీసుకున్నారు. వారిని పరిపాలనా భవనం వద్దకు తీసుకొచ్చారు. తాము దళారులు కాదని వారు వివరణ ఇవ్వటంతో మందలించి వదలిపెట్టారు. వచ్చిన భక్తులను మభ్యపెడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ సమాచారం దావానలంలా దళారుల ముఠాకు తెలిసిపోయింది. దాంతో శనివారం దళారుల ముఠాలు కనుమరుగయ్యాయి.ఇఒ సాగర్‌బాబు నిర్ణయాలను పలువురు అభినందించారు.

# విటిపిఎస్‌లో లిఫ్టు వైరు తెగి ఇద్దరు మృతి



**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా విజయవాడనగర శివారు ఇబ్రహీంపట్టణంలోని వీటీపీఎస్‌లో ఘోర ప్రమాదం జరిగింది. విజయవాడ ధర్మల్ పవర్‌స్టేషన్‌లో లిఫ్ట్ వైరు తెగడంతో ఒక్కదాటున కిందకు పడిపోయింది.ఈ అనుహ్య ఘటనలో ఇద్దరు కార్మికులు మృత్యువాత పడ్డారు.మరి కొందరు గాయపడినట్లు సమాచారం. ప్రమాద సమయలో లిఫ్ట్‌లో 8మంది ఉన్నట్లు చెబుతున్నారు,ఈ సంఘటన సమాచారం అందుకున్న వీటీపీఎస్ సిబ్బంద కార్మికులు హుటాహుటిన ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.క్షతగాత్రులను చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో ఆస్పత్రి తరలించారు.ఎన్టీపీఎస్‌లో ఐదోస్టేజీ పనులు జరుగుతునా న్నయి.ఈ క్రమంలో మెయింటీనెన్స్ కోసం గతంలో ఏర్పాటు చేసిన లిఫ్టులో ఈ రోజు ఉదయం సుమారు 8.45గంట ప్రాంతంలో పరిమితికి మించి కార్మికులు వెళ్ళేందుకు ప్రయత్నించారు.అయితే లిఫ్ట్‌లోడ్ ఎక్కువై పని చేయకపోవడంతో కొందరు దిగిపోయారు.ఇద్దరు మాత్రం అందులోనే ఉండిపోయినట్లు పలువురి సమాచారం.ఆ సమయంలో మళ్ళీ లిఫ్టు పైకి వెళ్ళే క్రమంలో వైరు తెగిపోవడంతో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనకు ఎన్టీపీఎస్ అధికారుల పర్యవేక్షణ లోపమే కారణమనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఈ ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు కార్మికుల మృతదేహాలను వీటీపీఎస్ బోర్డు ఆస్పత్రికి తరలించారు.గతంలోనూ ఇలాంటి ప్రమాదాలు జరిగిన ప్పటికి వీటీపీఎస్ యాజమాన్యం నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తోం దన్నారు. కార్మికుల భద్రతను గాలికొదిలేస్తోందంటూ పలువురు ఆరోపిస్తున్నారు. మృతుల వయస్సు 23-24 ఏళ్ళ మధ్యనే ఉంటుందంటున్నారు.

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీగా

# టిడిపి అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డి విజయం

## 7,543 ఓట్ల మెజార్టీతో వైసీపీ అభ్యర్థిపై విజయం

## టిడిపి విజయానికి కీలకంగా పిడిఎఫ్, బిజెపి అభ్యర్థి రెండో విడత ఓట్లు



ఎమ్మెల్సీగా గెలుపొందిన టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి

**అనంతపురం, మార్చి 18 ప్రభాతవార్త బ్యూరో :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గం (కడప-అనంతపురం-కర్నూలు) ఎమ్మెల్సీగా టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి విజయం సాధించారు. టిడిపి, వైసీపీ అభ్యర్థుల మధ్య నువ్వా.. నేనా అన్న రీతిలో ఉత్కంట భరితంగా సాగిన ఓట్ల లెక్కింపులో చివరకు 7,543 ఓట్లతో టీడీపీ అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డి వైసిపి అభ్యర్తి వెన్నపూస రవీంద్రారెడ్డిపై విజయం సాధించారు. ఉత్కంఠ భరితంగా సాగిన ఓట్ల లెక్కింపులో టిడిపి విజయం సాధించడం విశేషం. టిడిపి అభ్యర్థి విజయానికి పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజు, బిజెపి అభ్యర్థి రాఘవేంద్రకు చెందిన 2వ ప్రాధాన్యత ఓట్లు లెక్కించడం ద్వారానే టిడిపికి అనూహ్య విజయవం లభించింది. బిజెపి, పిడిఎఫ్ అభ్యర్థుల రెండో విడత ఓట్ల లెక్కింపు జరిగే వరకు అంటే.. 44 మందిని ఎలిమినేషన్ చేసే వరకు వైసిపి అభ్యర్థి మెజార్టీలో ఉన్నారు. చివరిలోనే అనూహ్యంగా వైసీపీ వైపు ఉన్న విజయం టిడిపి వైపు మారిపోయింది. ఓట్ల లెక్కింపులో చివరకు టిడిపి అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డికి 1,09,781 ఓట్లు రాగా, వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డికి 1,02,238 ఓట్లు లభించాయి. దీంతో 7543 ఓట్లతో రాంగోపాల్‌రెడ్డి గెలిచినట్లు రిటర్నింగ్ అధికారి అయిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ప్రకటించారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి స్థానానికి 49 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. ఎక్కువ మంది అభ్యర్థులు ఉండటంతో బ్యాలెట్ పేపర్లు కూడాచాలా పెద్దగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఓట్ల లెక్కింపు జాప్య మవుతూ వచ్చింది. గురువారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. శనివారం రాత్రి 8గటలకు ఓట్ల లెక్కింపు కార్యక్రమం పూర్తి అయింది. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన పోటీల్లో పిడిఎఫ్ అభ్యర్థి నాగరాజు 3వ స్థానంలో నిలవగా, బిజెపి మద్దతుతో పోటీ చేసిన రాఘవేంద్ర నాల్గవ స్తానంలో నిలిచారు.

ఈ ఎన్నికల్లో తొలి విడత ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు శనివారం తెల్లవారు జామున పూర్తి అయింది. తొలివిడతలో 11 రౌండ్లు ఎంచిన తర్వాత కూడా వైసీపీ అభ్యర్థికి దాదాపు 2వేలు మెజార్టీ వచ్చింది. మొదటి నుంచి వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మెజార్టీ వచ్చింది. రెండో విడతలో 46వ అభ్యర్థి ఎలిమినేన్ వరకు వైసీపీ అభ్యర్తికే మెజార్టీ ఓట్లు ఉన్నాయి. 47వ ఎలిమినేషన్ కింద బిజెపి అభ్యర్థి రాఘవేంద్ర ఓట్లు లెక్కించినప్పుడు వైసిపి అభ్యర్థికి 98,886 ఓట్లు రాగా, టిడిపి అభ్యర్థికి 99,895 ఓట్లు లభించాయి. ఆ విధంగా బిజపి అభ్యర్థి రాఘవేంద్రకు సంబంధించి రెండో విడత ఓట్ల లెక్కించడం ద్వారా 1009 ఓట్లు టిడిపికి వచ్చాయి. దీంతో అప్పటికే వైసీపీకి ఉన్న మెజార్టీని దాటివేసి దాదాపు 400 ఓట్ల దాకా టిడిపి అభ్యర్థికి మెజార్టీ వచ్చింది. ఆ తర్వాత పిడిఎప్ అభ్యర్థి పోతుల నాగరాజు ఓట్లు లెక్కించినప్పుడు అనూహ్యంగా తెలుగుదేశం పార్టీకి దాదాపు 7వేల ఓట్లు వచ్చాయి. దీంతో చివరకు 7543 ఓట్లతో టిడిపి అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డి, వైసిపి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిపై గెలిచినట్లు అయింది. రాష్ట్రంలో మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు టిడిపి పోటీ చేసి మూడింటినీ విజయం సాధించడం విశేషం. టీచర్స్ ఎమ్మెల్సీలో రెండు స్థానాల్లోనూ వైసీపీ విజయ గెలిచి కొద్ది ఓట్ల తేడాతో బయటపడినట్లు అయింది. ఇదిలా ఉండగా ఓట్ల లెక్కింపులో అక్రమాలు జరిగాయని మళ్లీ లెక్కించాలని వైసీపీ ఫిర్యాదు చేసినప్పటికీ, ఓట్ల లెక్కింపు కేంద్రం బయట నిరసన వ్యక్తం చేసినప్పటికీ అధికారులు ఫలితాన్ని ప్రకటించారు. కాగా ఓట్ల లెక్కింపు ప్రారంభం నుంచి కడప జిల్లా టిడిపి అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె.పార్థసారధి, శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు నరసనాయుడు తదితర నాయకులు ఓట్ల లెక్కింపు కేంద్రంలో టీడీపీ తరుపున పర్యవేక్షించారు.

# ఫలించని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంత్రాంగం



**అనంతపురం, మార్చి 18 ప్రభాతవార్త బ్యూరో:** వైసిపి నేత జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనంతపురం జిల్లాకు రెండు మూడు సార్లు వచ్చి ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఇటు టీచర్స్ ఎమ్మెల్సీలోనూ, అటు పట్టభద్రుల ఎమ్మెల్సీలోనూ వైసీపీ గెలవాల్సిందేనని దిశ నిర్దేశం చేశారు. ఎమ్మెల్యేలకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. స్వయంగా మ ంత్రి పర్యవేక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సన్నిహితునిగా పేరున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేరుగా రంగంలోకి దిగడంతో అనంతపురం, సత్యసాయి జిల్లాలో ఎమ్మెల్యేలు, ఇతర నియోజకవర్గ మండల నాయకులు వైసీపీ అభ్యర్థులకు మద్దతుగా జోరుగా ప్రచారం చేశారు. పశ్చిమ రాయలసీమ నియోజకవర్గంలోని అనంతపురంతోపాటు కడప, కర్నూలులో కూడా వైసీపీ నాయకులే కీలకంగా పని చేశారు. పని చేసినప్పటికీ పట్టభద్రుల స్థానంలో టిడిపి అభ్యర్థి విజయం సాధించడం చర్చనీయాంశంగా మారింది. పట్టభద్రులు, టీచర్లు, ఉద్యోగుల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ఉండటం వల్లే ఈ ఫలితాలు వచ్చాయని పరిశీలకులు భావిస్తున్నారు. ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను గమనించి అయినా రాబోయే ఎన్నికలకు వైసీపీ దిద్దుబాటు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వైసీపీ సీనియర్ నాయకులే అభిప్రాయ పడుతున్నారు.

**ఐక్య కూటమి ఏర్పాటు టిడిపికి లాభం చేకూర్చిందా? :** రాష్ట్రంలో మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు రెండు టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఒంటరిగా పోటీ చేయగా టీడీపీ ఇతర వామపక్ష పార్టీలను టీచర్స్ సంఘాలను కలుపుకుని ఐక్య కూటమిగా ఎన్నికల బరిలో దిగాయి. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుతో పిడిఎఫ్ నాయకులు, సిపిఐ నాయకులు నేరుగా చర్చలు జరిపారు. చర్చల అనంతరం టీడీపీ వారు టిడిపి అభ్యర్థికి తొలి ప్రాధాన్యత ఓటు వేసి రెండో ప్రాధాన్యత ఓటు పిడిఎఫ్‌కు వేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా పిడిఎఫ్ వారు మొదటి ప్రాధాన్యత ఓటును పిడిఎఫ్‌కు అభ్యర్థులకు వేసుకుని రెండో ప్రాధాన్యత ఓటును టిడిపికి వేయాలని టీడీపీ, పిడిఎఫ్ సంయుక్తంగా పిలుపునిచ్చారు. ఈ ఐక్య కూటమితో ఒప్పందం పిడిఎఫ్ అభ్యర్థులకు పెద్దగా ప్రయోజనం లేక పోయినా పిడిఎప్ మద్దతు దారులు వేసిన రెండోప్రాధాన్యత ఓట్ల వల్ల టిడిపికి మేలు జరిగిందన్న అభిప్రాయం ఉంది. అదే సమయంలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు ప్రభావం కూడా టిడిపికి ప్లస్ అయిందని పరిశీలకులు భావిస్తున్నారు. జనసేన కూడా ఈ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులకు మద్దతు ఇచ్చిన విషయం తెలిసిందే. ఏది ఏమైనా రాష్ట్రంలో మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలను టీడీపీ గెలుచుకోవడంతో ఆ పార్టీలో సంబరాలు జరుపుకుటున్నారు. వైసీపీలో కొంత నిరుస్తాహం కనిపిస్తోంది. మా పార్టీ నేతలు దిద్దుబాటు చర్యలు ఇప్పటికైనా చేపట్టాలని వైసీపీ నాయకులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి స్థానాల్లో టిడిపి అభ్యర్థి గెలవడంతో అనంతపురంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి నాయకులు బాణా సంచాలు పేల్చి సంబరాలు చేసుకున్నారు.

# ఎపిలో అరాచక పాలనపై ప్రజల తిరుగుబాటు

## ఎంఎల్‌సి ఎన్నికల ఫలితాలే ప్రభుత్వానికి చెంపపెట్టు

## రాబోయే శాసనసభ ఎన్నికలలో టిడిపిదే అధికారం: గొట్టిపాటి



**అద్దంకి , మార్చి, 18 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అభివృద్ధి చేయడం చేతకాని, జగన్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు గట్టి గుణపాఠం చెప్పారని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శనివారం ఆయన విడదల చేసిన ప్రకటనలో పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వానికి దిమ్మతిరిగే తీర్పు ఇచ్చారని, ఈ తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని ఆయన అన్నారు. తూర్పు, పశ్చిమ రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రజలు, జగన్‌రెడ్డి మా కొద్దని స్పష్టమైన తీర్పు ఇచ్చారని అన్నారు. విశాఖ రాజధాని అనే ప్రేలాపనలను జగన్‌రెడ్డి మానుకోవాలని గొట్టిపాటి హితవు పలికారు. ప్రజా క్షేత్రంలోకి రావాలంటేనే జగన్‌రెడ్డికి వెన్నులో వనుకు పుట్టేలా ఎంఎల్‌సి ఎన్నికలలో విద్యావంతులు, తమ తీర్పుని ఇచ్చారని అన్నారు. మూడు రాజధానుల పేరుతో అభివృద్ధి ఊసే లేకుండా రాష్ట్రాన్ని వైసిపి నేతలు దోచేశారని అన్నారు. రాష్ట్రంలో యువత భవిత బాగువుండాలంటే తెలుగుదేశం పార్టీతోనే అది సాధ్యమని గొట్టిపాటి అన్నారు. ఈ ఫలితాలను పరిశీలిస్తే రానున్న రోజులలో వైసిపి పార్టీకి పతనం తప్పదని ప్రజా క్షేత్రంలో ఓటు అనే అయుధంతో ఈ ప్రభుత్వానికి ప్రజలు బుద్దిచెప్పేందుకు సిద్దంగా వున్నారని అన్నారు. యువత భవితకు నారా చం ద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి కావడమే ఏకైక మార్గ మని అందుకు యువత చంద్ర బాబు చూస్తున్నట్లు ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టంచేసాయని అన్నారు. ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన పట్టభద్రులు వెరవక నిర్భయంగా తమ తీర్పును స్పష్టంగా ఇచ్చారని అన్నారు. దొంగ ఓట్లు నమోదు చేసి దాడులు చేయించి, టిడిపి కార్యకర్తలను పోలీసులను అడ్డుపెట్టుకొని భయభ్రాంతులకు గురిచేసినా ప్రాణాలు వడ్డి శ్రమించి, టిడిపి విజయానికి కృషి చేసిన కార్యకర్తలు అందరికీ గొట్టిపాటి కృతజ్ఞులు తెలిపారు. అధికనాయకులు స్ఫూర్తితో కార్యకర్తల కష్టంతో ఉపాధ్యాయుల తొడ్పాడుతో పట్టభద్రుల స్పష్టంగా ఇచ్చిన తీర్పు ఘనమైన విజయంగాగొట్టిపాటి అభివర్ణించారు. ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో రాష్ట్ర భవిష్యత్తును మార్చేందుకు ఇదే జోరుతో 2024లో రాష్ట్రానికి చంద్రకాంతిని ప్రకాశింపచేసేలా ఆఎన్నికలలో నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసేందుకు కార్యకర్తలు అందరూ సమరుత్సవంతో పనిచేయాలని పార్టీలోని అన్నీ శ్రేణుల వారికి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు.



# గుజరాత్ జెయింట్స్‌పై ఆర్సీబీ విక్టరీ

## ప్రీమియర్‌లీగ్‌లో రెండో విజయం సాధించిన బెంగళూరు జట్టు

## ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా సోఫి డివైన్

**ముంబయి:** ప్రతిష్టాత్మకంగా సాగుతున్న మహిళాక్రికెట్‌ప్రీమియర్‌లీగ్‌లో రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుజట్టు రెండో విజయాన్ని సాధించింది. వరుస వైఫల్యాలతో పాయింట్లపట్టికలో అట్టడుగున్న ఉన్న ఆర్సీబీ జట్టు జూలు విదిల్చింది. గుజరాత్ జైయింట్స్ జట్టుపై ఎనిమిది వికెట్ల తేడాతో 27 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని సాధించింది. అంతకుముందు నాలుగు వికెట్ల నష్టానికి 188 పరుగులసాధించిన గుజరాత్ జట్టుపై రెండు వికెట్లనష్టానికి 189 పరుగులుసాధించి విక్టరీ నమోదు చేసింది. నిర్దేశిత లక్ష్యాన్ని ఆర్సీబీ 15.3 ఓవర్లలోనే ఛేదించింది. ముందు బ్యాటింగ్‌చేసిన గుజరాత్ జట్టులో ఓపెనర్ లూరా వోల్వార్డ్ 68 పరుగులుచేసింది. 42 బంతుల్లో తొమ్మిదిఫోర్లు, రెండు సిక్స్‌లతో మెరుపు అర్ధసెంచరీ నమోదుచేసింది.గార్డనర్ 26 బంతుల్లో ఆరు ఫోర్లు, ఒక సిక్స్‌తో 41పరుగులుచేసింది. దాంతో నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి గుజరాత్ టీమ్ 188 పరుగులుచేసింది. ఆర్సీబీ బౌలర్లలో సోఫియా డివైన్, ప్రీతిబోస్ చెరోవికెట్ తీస్తే శ్రేయాంక పాటిల్‌కి రెండు వికెట్లు దక్కాయి. మ్యాచ్‌లో టాస్ గెలిచిన గుజరాత్ జెయింట్స్ కెప్టెన్ స్నేహ్‌రాణా బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే ఓపెనర్ సోఫియా డంక్లీ 16 పరుగులుచేసింది. పదిబంతుల్లో మూడు ఫోర్లతో ఎక్కువసేపు క్రీజులో నిలవలేదు. ఇక మూడోస్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన సబ్భినేని మేఘన 31 పరుగులుచేసింది. 32 బంతుల్లో నాలుగు ఫోర్లతోకలిసి మరో ఓపెనర్ లూరా దూకుడుగా ఆడింది. ఆ తర్వాత వచ్చిన గార్డ్‌నర్ చివరిలో హేమలత 16 పరుగులకు నాటౌట్‌గా నిలిచింది. హర్లీన్ డియోల్ 12పరుగులతో చివరివరకూ సాగింది. గుజరాత్‌మెరుగైన స్కోరును అందుకున్నా రాయల్ ఛాలెంజర్స్ జట్టు 15.3 ఓవర్లలోనే నిర్ణీత లక్ష్యం 189 పరుగులను సాధించి రెండో విజయాన్ని తమ ఖాతాలో వేసుకుంది. కాగా ఈమ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా సోఫి డివైన్ నిలిచింది.

# ఎస్‌ఎస్‌సి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

● 4,94,616 మంది విద్యార్థులు దరఖాస్తు ● 2,652 పరీక్షా కేంద్రాల ఏర్పాటు ● పరీక్షల నిర్వహణపై తెలంగాణ మంత్రి సబితారెడ్డి సమీక్ష



**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏప్రిల్ 3 నుంచి ప్రారంభం కానున్న 10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఎస్‌సీ పరీక్షల నిర్వహణపై మంత్రి సబిత శనివారం తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. సమీక్ష సమావేశంలో విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన, ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ కృష్ణారావు హాజరయ్యారు. ఈ నెల 24 నుంచి విద్యార్థులకు హాల్ టికెట్లను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనున్నట్టు అధికారులు మంత్రికి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,94,616 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని.. వారి కోసం రాష్ట్రంలో 2652 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు మంత్రి పేర్కొన్నారు. త్వరలోనే జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పరీక్షల ఏర్పాట్లపై సమీక్ష చేయనున్నట్టు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఏప్రిల్ 3 నుంచి 13వ తేది వరకు ఎస్ఎస్‌సీ పరీక్షలు జరగనున్నాయి.

పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.



స్మగర్లను,స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలను మీడియాకు చూపుతున్న టాస్క్ ఫోర్స్ అధికారులు

# 75 లక్షల విలువైన ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మార్చి 18 ప్రభాతవార్త:** సుమారు 75 లక్షల రూ॥ల విలువ గల 28 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని,ముగ్గురు స్మగ్లర్లను అరెస్ట్ చేసినట్లు టాస్క్ ఫోర్స్ డీఎస్పీ మురళీధర్ తెలిపారు.శనివారం స్థానిక కపిలతీర్థంలోని టాస్క్ ఫోర్స్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి వివరాలను ఆయన వెల్లడించారు.టాస్క్ ఫోర్స్ ఎస్పీ కె.చక్రవర్తి ఆదేశాల మేరకు ఆర్ఐ కృపానంద టీమ్ లోని ఆర్ఎస్ఐ ఆలీ బాషా బృదం రాపూరు నుంచి తనిఖీలు చేపట్టారు.నెల్లూరు జిల్లా కావలిలోని అన్నపూర్ణ రైస్ మిల్లు సమీపంలో కొందరు వ్యక్తులు అనుమానాస్పదంగా తచ్చాడుతూ కనిపించారన్నారు.వారిని సమీపించడంతో ముగ్గురు వ్యక్తులు పారిపోగా, ముగ్గురు స్మగ్లర్లను పట్టుకోగలిగామన్నారు.వారికి సమీపంలో డంప్ కనిపించింది. అక్కడ చూడగా 28 ఎర్రచందనం దుంగలు లభించాయన్నారు. పట్టుబడిన వారిలో నెల్లూరు టౌన్‌కు చెందిన గల్లా ఉదయ్‌భాస్కర్ (57), బద్వేలుకు చెందిన అబ్బు భాస్కర్(39),బాలపల్లికి చెందిన రియాజ్(29)లు ఉన్నారని, పరారీలో ఉన్న ఏర్పేడకు చెందిన మణి,సుధాకర్,రైల్వే కోడూరుకు చెందిన దశరథనాయుడు కోసం గాలిస్తున్నామని ఆయన వివరించారు. పట్టుబడిన ఎర్రచందనం దుంగల బరువు 816 కిలోలు అని,వీటి విలువ 75 లక్షలు ఉంటుందన్నారు.ఈ కేసును సిఐ చంద్రశేఖర్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.ఆపరేషన్‌లో పాల్గొన్న అధికారులను డిఐజి సెంథిల్‌కుమార్ అభినందించి రివార్డులు ప్రకటించారు.

# వాల్మీకులను ఎస్టీలలోచేర్చి నూతనశకానికి నాందిపలకాలి

## వాల్మీకిసంఘ రాష్ట్రప్రతినిధి సుకుమార్‌బాబు

**పుంగనూరు, మార్చి 18 ప్రభాతవార్త:** భారతీయకావ్యమైన శ్రీమద్రామాయణకాలం నుంచే ఉనికి చాటుతూ కొండకోనల జీవనానికి అలవాటు పడి నేటికీ అదే వృత్తే జీవనాధారంగా బతుకుతున్న వాల్మీకులను ఎస్టీల జాబితాలో చేర్చి నవశకానికి సిఎం జగన్మోహన్‌రెడ్డి నాందిపలకాలని రాష్ట్రవాల్మీకి సంఘ ప్రతినిధి,జిల్లా సంఘ నాయకుడు,విశ్రాంత డిఎస్పీ కనుమకుంట సుకుమార్‌బాబు డిమాండ్‌చేశారు. శుక్రవారం పట్టణంలో పర్యటించిన సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. వాల్మీకుల స్థితిగతులపై అధ్యయనం చేయడానికి నియమించిన శామ్యూల్‌ఆనంద్ కమిటీ సిఫార్సులమేరకు వాల్మీకులుగా పిలువబడే బోయలను షెడ్యూలుట్రైబ్స్ జాబితాలో చేర్చాల్సిన అవసరం ఉందన్నారు. గత ఎన్నికలలో తమ కులస్తులకు నేటి ముఖ్యమంత్రి తాను సిఎం అయిన వెంటనే ఎస్టీజాబితాలో చేర్చుతానని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. బోయలు అత్యధికంగా నివస్తున్న ప్రాంతాలలో బోయనాయకులతో అనుబంధం ఉన్న రాష్ట్ర మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈవిషయమై ప్రభుత్వానికి సిఫార్సుచేయాలని కోరారు. ఈ ప్రభుత్వంలో ఎస్టీలలో చేర్చక పోతే తాము మరో దశాబ్దకాలంపాటూ ఉద్యమాలు సాగించాల్సిఉంటుందని ఆవేదనచెందారు. ఉద్యమాలు తీవ్రమౌతున్నతరుణంలో ప్రభుత్వం ఇంకా మీనమేషాలు లెక్కిస్తూ కూర్చుని తమని నిర్లక్ష్యంచేస్తే రాష్ట్ర వ్యాప్తంగా మరింతగా ఉద్యమిస్తామన్నారు.

# ఆస్పత్రిలో రోగిని చేర్చి వ్యక్తి పరార్

**నగరి, మార్చి 18 ప్రభాతవార్త:** నగరి ఏరియా ఆస్పత్రికి శుక్రవారం రాత్రి అనారోగ్యంతో ఉన్న ఒక వ్యక్తిని మరో వ్యక్తి వెంటబెటుకుని వచ్చాడు. ఆయాసంతో ఉన్నాడని చికిత్స అందించాలని చెప్పి ఇన్‌పేషంగా చేర్పించాడు. ఆస్పత్రి సిబ్బంది వివరాలు అడిగితే చికిత్సకు వచ్చిన వ్యక్తి పేరు సురేష్(28) అని అతని తండ్రి పేరు రామూర్తి అని తెలిపాడు. తాము తమిళనాడు సోలింగర్ నుంచి వచ్చామని వివరాలు నమోదు చేయించాడు. 9490186238 ఫోన్‌నెంబరు వివరాల కింద నమోదు చేశాడు. సురేష్‌కు వైద్యులు వైద్యం అందిస్తుండగా ఎవరికి చెప్పకుండా పరారయ్యాడు. అప్పటికే పూర్తి స్థాయి అనారోగ్యంతో ఉన్న సురేష్ శనివారం ఉదయం మృతి చెందాడు. అతనితో పాటు వచ్చిన వ్యక్తి లేకపోవడంతో ఆస్పత్రి సిబ్బంది పేషెంట్ వివరాల్లో ఉన్న ఫోన్ నెంబరుకు ఫోన్ చేశారు. అయితే ఆ నెంబరుకు సర్వీసులు నిలిపివేయబడ్డాయన్న సమాచారం మాత్రమే వస్తోంది. దీంతో ఆస్పత్రి సిబ్బందిపోలీసులకు సమాచారం అందించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురికి తరలించారు. ఆస్పత్రికి విచ్చేసిన ఎస్ఐ శివశంకర్ వివరాలను ఆరా తీవారు. మృత దేహాన్ని పరిశీలించగా మృతుని చేతిపై తమిళ అక్షరాల్లో పళణి అని ఉందన్నారు. దీంతో ఆస్పత్రిలో ఇచ్చిన వివరాలు సరైనవా లేవా అన్న సందేహాన్ని పోలీసులు వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడు, సోలింగర్‌కు వివ రాలు పంపి మృతుని తరపు వారి కోసం గాలిస్తున్నామన్నారు.

# అకాల వర్షం తెచ్చిన తంటా నేలవాలిన వరి పంట

## గాలివానతో నేల రాలిన మామిడి

**శ్రీకాళహస్తిరూరల్, మార్చి 18 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా తూర్పు నియోజకవర్గాలైన శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లో అకాల వర్షంతో అన్నదాతలు కుదేలయ్యారు.రెండు రోజుల పాటు అకాలవర్షం అన్నదాతలకు తీవ్ర విషాదం మిగిల్చింది. ఓ వైపు రైతులు గిట్టుబాటుధరలు లేకుండా తల్లడిల్లుతుండగా మరో ప్రకృతి వైపరీత్యాలు శాపంగా మారుతున్నాయి. ఆరుగాలం కష్టించి పండించిన పంటలు చేతికొచ్చే సమయంలో ఏదో ఒక విపత్తు కుంగదీస్తుంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మూడు నుంచి నాలుగు నెలలు వివిధ తెగుళ్ళకు మందులు కొట్టి పండించిన పంట కోత దశలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు పంటను నేలరాల్చేస్తుంది.



చేతికొచ్చిన వరి పంట నేల వాలిన దృశ్యం

**తూర్పు ప్రాంతాల్లో విస్తారంగా వరి:** శ్రీకాళహస్తి వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలో శుక్రవారం రాత్రి నుంచి వర్షాలు కురుస్తున్నాయి. సాధారణంగా మార్చి మాసంలో వర్షాలు కురవటం అరుదు.ఈ సీజన్‌లో వరి పంట కోత దశ. శుక్రవారం ఉదయం నుంచి మేఘావృతంగా ఉన్న ఆకాశం మధ్యాహ్నం నుంచి ఒక్క సారిగా ఉరుములు, మెరుపులతో కూడిన వాన చోటు చేసుకుంది. ముఖ్యంగా శ్రీకాళహస్తి పడమటి పల్లెలు అయిన పల్లం ఫిర్కాలో వర్షం బీభత్సం సృష్టించింది. గాలి వానతో చెట్లు రోడ్డుకడ్డంగా ఒకూలాయి. రాకపోకలకు అంతరాయం కల్గించింది. ఇక చేతికొచ్చి కోత దశలో ఉన్న వరి పంట నేలవాలి రైతులకు ఆవేదన మిగిల్చింది.అంతేకాక వడగండ్ల వానతో వరి గింజలు రాలిపోయాయి. దాంతో అప్పుల సేద్యం చేసిన అన్నదాతలు అయ్యో రామచంద్రా!అంటూ రోదిస్తున్నారు.

**అసలే గిట్టుబాటు ధరల్లేక...** సుమారునాలుగు నెలలు రేయింబవళ్లు కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధరల్లేకుండా తల్లిడిల్లుతున్నారు. పెట్టుబడులు కూడా వస్తాయా? లేదా? అనే మీమాంశంలో ఉండగా ఆకాల వర్షం నిట్టనిలువునా ముంచిందని వాపోతున్నారు. ప్రభుత్వం ధాన్యం కొనదు. దళారులు నిట్టనిలువునా దోచుకుంటుండగా ప్రకృతి ఒకూడా సహాకరించలేదని వాపోతున్నారు. ప్రతి ఏడాది ఏదో ఒక ప్రకృతి వైపరీత్యంతో నష్టపోతున్నామని అప్పుల పాలౌతున్నామని తల్లడిల్లుతున్నారు.

**మామిడి రైతుల ఆందోళన:** శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లో వాణిజ్యపంటగా ఇటీవల కాలంలో మామిడి చెట్లను రైతులు పెంచుకున్నారు. ఈ ఏడాది మొన్నటి వరకు చెట్టుకు బాగా పూత పట్టడంతో సంబర పడ్డ మామిడి రైతులు శనివారం ఒక్కసారిగా తమ ఆశలు అడియాసలయ్యాయని తల్లడి ల్లుతున్నారు. పూత రాలిపోగా మామిడి పిందెలు నేలరాలాయి. దాంతో ఈ ఏడాది కూడా నష్టాలు తప్పవని వాపోతున్నారు. ఉరుములు మెరుపుల వానతో జనంభయభ్రాంతులయ్యారు.



# కెకెఆర్‌కు అయ్యర్ షాక్

## వెన్నునొప్పితో టోర్నీకి దూరం

**ముంబయి:** ఐపిఎల్ 2023 ప్రారంభానికి ముందే కోల్‌కత్తానైట్‌రైడర్స్‌కు మరో ప్లేయర్ దూరం అవుతున్నాడు. స్టార్‌ప్లేయర్ శ్రేయస్ అయ్యర్ వెన్ను నొప్పితో బాధపడుతుండటంతో ఐపిఎల్‌కు రాకపోవచ్చన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఆస్ట్రేలియాతో ముగిసిన టెస్టుసిరీస్‌లో చివరి టెస్టులో కనీసం బ్యాటింగ్‌కూడా ఈ నొప్పివల్లనే చేయలేకపోయాడు. సుదీర్ఘ కాలంగా శ్రేయస్‌ను వెన్నుగాయం వేధిస్తోంది. స్కానింగ్‌చేసిన వైద్యులు సర్జరీ సూచించారు సర్జరీకి తొలుత నిరాకరించిన అయ్యర్‌నొప్పిని అధిగమిస్తూ మళ్లీ ఫిట్‌నెస్ సాధించేందుకు ప్రయత్నించాడు. ఈక్రమంలోఐపిఎల్ 2023 ఫస్ట్ హాఫ్ మ్యాచ్‌లకి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాడు. అయితే సమస్య తీవ్రత పెరగడంతో ఐపిఎల్ 2023కి మొత్తానికి ఈస్టార్ ప్లేయర్లు దూరంగా ఉండబోతున్నట్లు సమాచారం. కెకెఆర్‌జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న అయ్యర్ జట్టుకు దూరం కావడం ఆజట్టుకు పెద్దలోటు. ఇప్పటికే ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషబ్‌పంత్ యాక్సిడెంట్ కారణంగా టోర్నీకి దూరం కాగా ముంబయి ఇండియన్స్ ఫాస్ట్‌బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా వెన్నుగాయానికి సర్జరీచేయించుకుని ఐపిఎల్‌కు దూరం అయ్యాడు.

## ఐపిఎల్ జోనల్ మేనేజర్‌గా రిటైర్డ్ ఐపిఎస్ దామోదర్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ మ్యాచ్‌ల నిర్వహణకోసం బిసిసిఐ ఎంపికచేసిన జోనల్ ఆపరేషన్‌మేనేజర్లలో రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఇ దామోదర్ ఎంపికయ్యారు. ఐపిఎస్ అధికారిగా దామోదర్ ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో పలు కీలకపదవులు నిర్వహించారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో సేవలందించారు. ఇపుడు ఐపిఎల్ నిర్వహణలో పాలుపంచుకునే అవకాశం పొందడం ఆయన సమర్థతకు నిదర్శనమనే చెప్పాలి. 2023 ఐపిఎల్ సీజన్ కోసం బిసిసిఐ ముగ్గురు జోనల్ ఆపరేషన్ మేనేజర్లను ఎంపికచేయగా అందులో దామోదర్ కూడా ఒకరు.

# ముంబయి ఇండియన్స్‌కు యుపివారియర్స్ బ్రేకులు

## ఐదు వికెట్ల తేడాతో గెలిచిన మహిళల జట్టు



**ముంబయి:** మహిళాప్రీమియర్‌లీగ్ 2023లో ముంబయి ఇండియన్స్ జైత్రయాత్రకు యూపి వారియర్స్‌జట్టు బ్రేక్వేసింది. సీజన్ ఆరంభంనుంచి వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో విజయాలుసాధించి పాయింట్ల పట్టికలో టాప్‌లో ఉన్న ముంబయి ఇండియన్స్‌జట్టును శనివారం ఐదు వికెట్ల తేడాతో యూపి వారియర్స్ ఓడించింది. ఆరోమ్యాచ్ ఆడిన యూపి టీమ్‌కి ఇది మూడో గెలుపుకాగా ముంబయి ఇండియన్స్‌కి తొలి ఓటమి కావడం గమనార్హం. అలాగే మహిళా ప్రీమియర్ లీగ్‌లో ముంబయి జట్టుకు ఓటమి రుచిచూపించిన తొలి జట్టుగా యూపివారియర్స్ నిలిచింది. మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన ముంబయి జట్టు 20 ఓవర్లలో 127 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం ఛేదనలో యూపివారియర్స్ టీమ్ విజయానికి చివరి ఆరుబంతుల్లో ఐదు పరుగులు అవసరం కాగా ఈదశలో వాంగ్‌చేతికి ముంబయి కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ బంతినిచ్చింది. అయితే చివరిఓవర్‌లో తొలిరెండు బంతుల్ని ఆఫ్‌స్టంప్‌కి వెలుపలగా వాంగ్ విసిరింది.

యూపివారియర్స్‌టీమ్ బ్యాటర్ ఎక్లెస్టోన్ కనీసంటచ్‌కూడా చేయలేకపోయింది. దాంతోయూపి టీమ్‌లో ఉత్కంఠ బయలుదేరింది. కానీ మూడోబంతిని పుల్‌టాస్‌రూపంలో విసరగా ఎక్లెస్టోన్ దిరికొందే ఛాన్స్ అన్నట్లు సిక్స్ బాదింది. దాంతో అప్పటివరకూ ముంబయి బౌలర్లుచేసిన పోరాటం మొత్తం వృథా అయింది. అంతకుముందు ముంబయి జట్టులో వాంగ్ టాప్ స్కోరరుగా నిలిచింది. ఆమె 19 బంతుల్లో నాలుగు ఫోర్లు ఒక సిక్స్‌సాయంతో 32పరుగులు చేసింది. సీజన్లో సూపర్‌ఫామ్‌ని కొనసాగిస్తున్న కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ 22 బంతుల్లో 25పరుగులుచేసి ఔట్ అయింది.

అనంతరం ఛేదనలో యుపి మిడిలార్డర్ బ్యాటర్లు మెక్‌గ్రాత్ 25 బంతుల్లో 38 పరుగులు, గ్రేస్ హారిస్ 28 బంతుల్లో 39 పరుగులుచేయడంతో జట్టు సులువుగా గెలుస్తుందనిభావించారు. కానీ ఈ ఇద్దరు ఔట్ తర్వాత మ్యాచ్‌లో అసలు ఉత్కంఠ మొదలయింది. చివరిలో దీప్తిశర్మ 14 బంతుల్లో 13పరుగులు చేసింది. వేగంగా పరుగులు రాబట్టలేకపోయినా ఎక్లెస్టోన్ సిక్స్ కొట్టడంతో యూపి జట్టు విజయం సాధించింది.

## క్రిస్‌గేల్, డివిలియర్స్‌కు ఆర్సీబీ అపురూప గౌరవం



**ముంబయి:** ఐపిఎల్‌లో రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ గొప్పనిర్ణం ప్రకటించింది సుదీర్ఘకాలం ఆర్సీబీకి ఆడిన ఎబి డివిలియర్స్, క్రిస్‌గేల్‌లను గౌరవిస్తూ ఈ ఇద్దరి జెర్సీ నెంబర్లకు రిటైర్మెంట్ ప్రకటించింది. ఐపిఎల్‌లో ఎబిడివిలియర్స్ జెర్సీనెంబర్ 17ని ధరించగా క్రిస్‌గేల్ జెర్సీ నెంబరు 333. వాస్తవానికి ఈ ఇద్దరూ ఆర్సీబీతోపాటు వేరువేరుజట్లకు కూడా ఆడారు. ఆర్సీబీకి మంచి విజయాలు అందించడంతో వారిని హాల్‌ఆఫ్‌ఫేమ్‌లోనూ ఫ్రాంచైజీ చేర్చింది.

ఇక 17 ఆ తర్వాత 333 జెర్సీ నంబర్లను టీమ్‌లో ఎవ్వరికీ కేటాయించకూడదని నిర్ణయించింది. 2008నుంచి జరిగిన ఐపిఎల్‌లో 2011నుంచి 2021వరకూ ఆర్సీబి తరపున ఎబిడిలియర్స్ ఆడాడు.

ఈ క్రమంలో 156 మ్యా చ్‌లు ఆడి 4491 పరుగులుచేసాడు. వీటిలో 37 అర్థసెంచరీలు రెండు సెంచరీలున్నాయి. అత్యధికస్కోరు 133 పరుగులు. అన్నింటికి మించి విరాట్‌కోహ్లీతో ఎబిడికి మంచి స్నేహబంధం ఉంది. ఇద్దరూ కలిసి ఐదుసార్లు సెంచరీ భాగస్వామ్యం. రెండుసార్లు 200కిపైగా భాగస్వామ్యం తెచ్చారు.

2021లో అన్నిఫార్మాట్లకు డివిలియర్స్ రిటైర్మెట్‌ప్రకటించారు. అలాగే వెస్టిండీస్ విధ్వంసక క్రికెటర్‌క్రిస్‌గేల్ 2011నుంచి 2017వరకూ ఆర్సీబీ టీమ్‌కి ఆడాడు. 2013సీజన్‌లో 16 మ్యాచ్‌లోనే 708 పరుగులుచేసి గేల్ అదే ఏడాది 175 పరుగుల అత్యధికస్కోరుచేసాడు. వాస్తవానికి 2009లో కోల్‌కత్తానైట్‌రైడర్స్‌కు గేల్ ఆడాడు. తర్వాత 2011లో ఆర్సీబీ టీమ్‌లోకి వచ్చాడు. తర్వాత 2018లో పంజాబ్‌కింగ్స్‌కు మారాడు. కానీ 2021 తర్వాత ఐపిఎల్‌కు దూరంగా ఉన్నాడు.

ఆట



## విశాఖ చేరిన భారత్, ఆసీస్ క్రికెటర్లు

**విశాఖపట్టణం:** టీమిండియా ఆస్ట్రేలియా జట్లమధ్య జరిగే రెండో వన్డేకు భారత క్రికెటర్లు ప్రత్యేక విమానంలో విశాఖ చేరుకున్నారు. ఆదివారం విశాఖ వేదికగా రెండో వన్డే జరుగుతోంది. తొలి వన్డేలో విక్టరీసాధించిన టీమిండియా అదేజోష్‌తో రెండో వన్డేలో గెలిచి సిరీస్‌ను గెలవాలనిచూస్తోంది ఇప్పటికే టీమిండియా, ఆసీస్‌క్రికెటర్లు విశాఖకు చేరారు. ఆటగాళ్లందరినీ విశాఖలోని నోవాటెల్ హోటల్‌కు తరలించారు. మ్యాచ్‌కుసంబందించి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మ్యాచ్‌టికెట్లు కూడా జోరుగా విక్రయించారు. అయితే గడచిన మూడురోజులుగా ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు కురుస్తుండటంతో మ్యాచ్ కొనసాగడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఉపరితల ద్రోణి ప్రభావంతో విశాఖ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షం కారణంగా మ్యాచ్‌జరుగుతుందా లేదా అన్నది అనుమానమే. శనివారం నుంచే విశాఖలో భారీ వర్షంకురుస్తోంది. వచ్చే24 గంటలపాటు వర్షం కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ విభాగం తెలిపింది. ఇపుడు విశాఖలోనిక్రికెట్‌స్టేడియాన్ని పూర్తిగా కవర్లతో కప్పి ఉంచారు ఎంత భారీ వర్షం పడినా స్టేడియంలో ఉన్న అధునాతన డ్రైనేజీ వ్యవస్థవల్ల మ్యాచ్‌కు ఇబ్బంది ఉండబోదని విశాఖ క్రికెట్ అసోసియేషన్ తెలిపింది. అయితే రోజంతా వర్షం పడుతుందన్న అంచనాలతో మ్యాచ్ జరిగే అవకాశాలే తక్కువగా ఉన్నాయి.

## ఇంగ్లండ్ ఓపెన్ సెమీస్‌లో ఓడిన గాయత్రి జంట!



**బర్మింగ్‌హామ్:** ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఆల్ ఇంగ్లండ్ ఓపెన్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ ఆటగాళ్ల యువజంట గాయత్రి పుల్లెల, ట్రెసా జోలీల సంచలన ప్రదర్శన సెమీస్‌తోముగిసింది. బర్మింగ్‌హామ్‌లో శనివారం జరిగిన సెమీస్ మ్యాచ్‌లో కొరియాకు చెందిన బేక్‌నా హా, లీసో హీజంట చేతిలో 10:21, 10:21తో ఓటమి చవిచూసారు. 46 నిమిషాలపాటుజరిగినమ్యాచ్‌లో గ్యాత్రిట్రెసాలు పెద్దగా రాణించలేక పోయారు. తొలిగేమ్‌లో 0:4తో వెనుకబడిన గాయత్రి జోడి తర్వాత కాస్తప్రతిఘటనతో 9:13కి తగ్గింది. తర్వాత అదే టెంపో కొనసాగించినా విఫలం అయింది. చివరకు రెండు వరుసగేముల్లో ఓడి సెమీస్‌లోనే తమ పోరాటంముగించుకోవాల్సి వచ్చింది. ఒకవేళ ఫైనల్‌చేరి ఉంటేమాత్రం ఈ ఇద్దరూ రికార్డుసృష్టించేవారు.

# దిగివస్తున్న చమురు ధరలు



**న్యూఢిల్లీ, మార్చి 18:** చమురు ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. యుఎస్ క్రూడ్ ఫ్యూచర్స్ 2.1శాతం తగ్గి బ్యారెల్‌కు 66.90 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బ్రెంట్ కాంట్రాక్ట్ 2.1తగ్గి బ్యారెల్ కు 73.11కి చేరుకుంది. రెండు బెంచ్‌మార్క్‌లు ఈ వారంలో 11శాతానికిపైగా తగ్గాయి. ఈ సంవత్స రంలో ఇదే అతిపెద్ద తగ్గుదలగా నమోదయింది. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతున్నా, దేశీ యంగా మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గడం లేదు. మరోవైపు రష్యా నుంచి భారత చమురు దిగుమతులు భారీగా పెరుగుతున్నాయి. ఫిబ్రవరిలో రికార్డుస్థాయిలో చమురు దిగుమతైంది. ఫిబ్రవరిలో రోజుకు సగటున 1.6మిలియన్ బ్యారెళ్ల చమురును భారత్-రష్యా నుంచి దిగుమతి చేసుకుంది. ఇది సౌదీ అరేబియా, ఇరాక్ నుంచి ఇండియా దిగుమతి చేసుకుంటున్న చమురు కంటే ఎక్కువగా ఉంది. అయితే రష్యా డిస్కౌంట్‌తో చమురు అమ్ముతుండడంతో భారత్ ఎక్కువగా దిగుమతి చేసుకుంటుంది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కారణంగా యూరప్ దేశాలు ఆంక్షలు విధించాయి. దీంతో రష్యా భారీ డిస్కౌంట్‌తో చమురు విక్రయిస్తోంది. కొన్ని నెలలుగా రష్యా నుంచి ఇండియా అధిక స్థాయి లో చమురు దిగుమతి చేసు కుంటున్న విషయం విదితమే. భారత్ చమురు దిగుమతి చేసుకునే దేశాల్లో మూడో స్థానంలో ఉంది. అయితే తగ్గింపుతో భారత్ చమురు దిగుమతి చేసుకున్నా, దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గడం లేదు. రష్యా ధరలు తగ్గించి ఇవ్వడమే కాకుండా అంతర్జాతీయంగా కూడా చమురు ధరలు తగ్గినా మన దేశం లో మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగా కొనసాగుతున్నా యి.

## 60వేల మార్క్‌ని బ్రేక్‌చేసిన పసిడి

**ముంబై, మార్చి 18:** బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. అయితే శనివారం ఆల్‌టైం రికార్డులను బ్రేక్ చేసింది. గత కొంత కాలంగా 60వేలకుపైగా బంగారం ధరలు నమోదు అవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నట్లే జరిగింది. భారతదేశంలో శనివారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.1500 ఆర్న మెంట్ గోల్డ్ మీద, 1630 రూపాయలు స్వచ్ఛమైన బంగారం మీద పెరగడం విశేషం. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.55,300లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.60,320 వద్ద కొనసాగుతోంది. ఇక ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.55,450గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.60,470గా ఉంది. దేశ ఆర్థిక రాజ ధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,300 లుగా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.60,470గా ఉంది. విజయవాడ, విశాఖపట్నం, గుంటూరులలో 10 గ్రాముల 22క్యారెట్ల బంగారం ధర రూ.55, 300లుగా ఉండగా, 24 క్యారెట్లు బంగారంధర రూ.60,320కి చేరింది.

## క్రెడిట్ స్విస్ కొనుగోలుకు యుబిఎస్ సంప్రదింపులు!




**వాషింగ్టన్, మార్చి 18:** దివాలాఅంచున కొట్టుమిట్టాడుతున్న స్విస్ దిగ్గజ బ్యాంకు క్రెడిట్ స్వూయిస్‌ను కొనుగోలు చేసేందుకు యుబిఎస్ గ్రూప్ ఎజి చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. క్రెడిట్ స్వూయిస్ సంస్థ మొత్తాన్ని లేదా, కొన్ని వ్యాపారాలను కొనుగోలు చేసే మార్గాలను ఈ గ్రూప్ అన్వేషిస్తోం ది. స్విస్ అధికారుల ప్రోద్బలంతోనే యుబిఎస్ ఈ దిశగా అడుగులు వేస్తోందని ఈ వ్యవ హారంతో సంబంధం ఉన్న వ్యక్తులు వెల్లడించారు. ఈ వారాంతంలో రెండు బ్యాంకుల బోర్డులు స్విస్ నేషనల్ బ్యాంకు, అక్కడి నియం త్రణ సంస్థ ఫిన్మాతో వేర్వేరుగా భేటీ అయి చర్చలు జరపను న్నాయి. ఆదివారం సాయంత్రం నాటికి ఈ రెండు బ్యాంకుల మధ్య డీల్ ప్రకటించాలనే లక్ష్యంతో ఈ వ్యవహారం ముందుకు నడుస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వారం క్రెడిట్ స్వూయిస్ సంస్థ ఆర్థికంగా బల హీనంగా ఉందనే విషయం బయటకు రావడం ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలను సృష్టించింది. దీంతో స్విస్ ప్రభుత్వం, కేంద్ర బ్యాంకు, ఫిన్మా రంగంలోకి దిగి సంస్థను ఇబ్బందికర పరిస్థితి నుంచి బయటవేయడానికి యత్నాలను మొదలుపెట్టాయి. ఈ క్రమంలో బ్యాంకు స్విస్ విభాగాన్ని వేరుచేయడం, యుబిఎస్‌తో డీల్ కుదర్చడం వంటి అంశాలపై దృష్టి పెట్టాయి. క్రెడిట్ స్వూయిస్‌లో ప్రధాన వాటాదారైన సౌదీ నేషనల్ బ్యాంకు ఛైర్మన్ అమ్మర్ అల్ కుదైరి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లా డుతూ, రెగ్యులేటరీ ఇబ్బందుల కారణంగా క్రెడిట్ స్వూయిస్‌లో పెట్టుబడి పెట్టబోమని పేర్కొన్నారు. దీంతో క్రెడిట్ స్వూయిస్ స్టాక్ ధర పతనమైంది. 2021 ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు ఈ షేరు 85శాతం మేర కుప్పకూలింది. అయితే ఈ పతనం ఒక్క క్రెడిట్ స్వూయిస్‌కే పరిమితం కాలేదు. యూరోపియన్ మార్కెట్లలో ఇతర బ్యాంకులపైనా పడింది.

వాణిజ్యం

**ముంబై, మార్చి 18:** నగదు రహిత లావా దేవీలు అంటేనే గుర్తొచ్చేది ఫోన్ పే. యుపిఐ సహా వివిధ రకాలు బిల్ పేమెంట్స్‌ను కూడా ఈ యాప్ ద్వారా అనుమతిస్తున్నారు. వాల్ మార్ట్ వంటి దిగ్గజ సంస్థలు ఇందులో పెట్టుబడులు పెట్టడం అందరికీ తెలిసిందే. అయితే మరోసారి పెద్దఎత్తున నిధులు సమీకరించింది. డిజిటల్ చెల్లింపులు, ఆర్థిక సేవల యూనికార్న్ ఫోన్‌పే మరో 200మిలియన్ డాలర్ల నిధులను సమీకరించింది. తన అతిపెద్ద వాటాదారు వాల్‌మార్ట్ నుంచి ఈ పెట్టు బడులనుసాధించింది. ముందుగా నిర్ణయించిన బిలియన్‌డాలర్ల

## ఫోన్ పేకు 200 మిలియన్ డాలర్ల నిధులు

నిధుల సమీ కరణలో భాగంగా ఈమొత్తాన్ని రాబట్టింది. తద్వారా 12 బిలియన్ డాలర్ల వాల్యుయేషన్‌కు చేరనుంది. ప్రస్తుత బిలియన్ డాలర్ల సమీకరణలో భాగంగా ఇప్పటికే జనరల్ అట్లాంటిక్ నుంచి 350 మిలియన్ డాలర్లు, టైగర్ గ్లోబల్‌మేనేజ్‌మెంట్, రిబ్బిట్ కేపిటల్ సహా టివిఎస్ కేపిటల్ నుంచి మరో 10 మిలియన్ డాలర్లను రాబట్టింది. భారత్ కేంద్రం గా సేవలు కొనసాగించే ఉద్దేశంతో ఇప్పటికే ప్రధాన కార్యాలయాన్ని ఇండియాకు మార్చింది. కొత్తగా సమీకరిస్తున్న నిధులద్వారా దేశీయంగా తన చెల్లింపుల వ్యవస్థ, బీమా వ్యాపారాలను మరింత మెరుగు పరచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14